RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 20 సంచిక:33 హైదరాబాద్, బుధవారం, 16 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00



## మలక్‌పేటలో కాల్పుల కలకలం.. ఒకరి మృతి

వివరాలు 12లో

## బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్: బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని షకీల్ వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. షకీల్‌పై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని ఆయన తరఫున న్యాయవాది అన్నారు. అయితే, ఈ కేసులో అభియోగపత్రం దాఖలు చేయాల్సి ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. షకీల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రజాభవన్ ఎదురుగా ఉన్న బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో షకీల్ కుమారుడు సాహిల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.





## జీనోమ్ వ్యాలీ తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చింది: సీఎం

వివరాలు 12లో



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ భాజపా చీఫ్ లీగల్ నోటీసులు

వివరాలు 12లో




హైదరాబాద్: నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజినీర్ ఇన్ ఛీఫ్ జూబ్లీహిల్స్‌లోని మురళీధర్‌రావును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆయన్ను విచారించనున్నారు. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్‌తో పాటు మురళీధర్‌రావు బంధువులు, సన్నిహితుల ఇళ్లలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఈఎన్‌సీ జనరల్‌గా కీలకంగా వ్యవహరించిన ఆయన ఉమ్మడి రాష్ట్రంలోనే పదవీవిరమణ పొందారు. ఆ తర్వాత ములీధర్‌రావు పదవీ కాలాన్ని 13 ఏళ్ల పాటు పొడిగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కొన్నాళ్లు పదవిలో ఉన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. గవర్నర్ వద్దకు ఆర్డినెన్స్

హైదరాబాద్: తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

## సీఎంల భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదు: కేంద్రానికి తెలంగాణ లేఖ

హైదరాబాద్: గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే రేపటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.




కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.


గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న (బుధవారం) సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తిభవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది.

వివరాలు 12లో



## ఏదో ఒకటి చేయాల్సిందే.. సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం

సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ( ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే..చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్ఎస్ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.



## సమోసా..జిలేబీలపై బోర్డులు.. కేంద్రం క్లారిటీ

వివరాలు 12లో

## భారత్‌కు బిగ్ బూస్ట్,

భారత్ అంటేనే పుష్కలమైన సహజ వనరులకు కేరాఫ్ అడ్రస్. ఆంగ్లేయులు మన వనరులను కొల్లగొట్టినా.. కోట్లాది మంది భారతీయులకు ఈ పుణ్యభూమి తన సంపదను పంచుతూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలకు, ఖనిజ వనరులకు విపరీతమైన డిమాండ్ నెలకొన్న వేళ.. భారత్‌కు బూస్ట్‌నిచ్చే వార్తను శాస్త్రవేత్తలు అందించారు. ఈశాన్య రాష్ట్రాల్లో అరుదైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని తెలిపారు. వాటిని వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఆ ఖనిజ సంపదను వెలికితీస్తే, దేశ అవసరాలకు సరిపోయేంత ఉంచుకుని, మిగిలినవి విదేశాలకు ఎగుమతి చేసుకోవడం ద్వారా.. ఆదాయం పొందే, అభివృద్ధి చెందే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఆత్మనిర్భర్ భారత్ కింద.. దేశానికి కావాల్సిన వస్తువులు, ఉత్పత్తులను మనమే తయారుచేసుకునే ప్రక్రియకు ఇది మరింత ఊతమిస్తుంది. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్ లాంటి దేశాలకు.. ఏ వస్తువైనా భారీగానే డిమాండ్ ఉంటుంది. మన లాంటి దేశాలు.. ఇతర దేశాల నుంచి ఎన్ని వస్తువులను దిగుమతి చేసుకున్నా.. ఇంకా అవసరం పడుతూనే ఉంటాయి. దేశ జనాభా అవసరాలు తీరాలంటే దిగుమతులూ భారీగా ఉండాల్సిందే. ఇలాంటి తరుణంలో ఈశాన్య ప్రాంతం వ్యూహాత్మక, కీలకమైన ఖనిజ వనరులకు ఒక కొత్త కేంద్రంగా ఉద్భవించిందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) వెల్లడించింది. క్లీన్ ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రక్షణ తయారీ రంగాలకు అత్యవసరమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (భూమిలోని అరుదైన మూలకాలు), గ్రాఫైట్, వెనాడియం, లిథియం, కోబాల్ట్ లాంటి ఖనిజాలు ఈశాన్య ప్రాంతంలో సమృద్ధిగా ఉన్నాయని.. జీఎస్ఐ నిర్వహించిన అధ్యయనాలు, అన్వేషణలు చెబుతున్నాయి.ప్రపంచంలోనే రేర్ ఎర్త్ మాగ్నెట్స్ (భూమిలోని అరుదైన మూలకాల)కు ప్రధాన ఎగుమతిదారుగా ప్రస్తుతం చైనా ఉంది. భూమిలోని అరుదైన మూలకాలు, తయారైన మూలకాల ఎగుమతులపై ఈ ఏడాది ఏప్రిల్‌లో చైనా ఆంక్షలు విధించింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి ఈ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ అత్యంత కీలకం. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ 540 టన్నుల మాగ్నెట్ దిగుమతి చేసుకోగా.. అందులో 80 శాతానికి పైగా చైనా నుంచి దిగుమతి చేసుకుంది. యూరోపియన్ క్లీన్ ఎనర్జీ రంగం కూడా తన రేర్ ఎర్త్ మాగ్నెట్స్ అవసరాల్లో దాదాపు 98 శాతం చైనా నుంచి దిగుమతి చేసుకుంటుంది. చైనా విధించిన ఆంక్షలతో పశ్చిమ దేశాలతో పాటు భారత్‌లోనూ తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. దీనిపై స్పందించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్.. భారత్ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ కోసం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, ఇతర సప్లై చైన్ వెతికేందుకు ఒక మేల్కొలుపు లాంటిదని గత నెలలో కీలక వ్యాఖ్యలు చేశారు.దేశీయంగా పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో.. చైనా ఆంక్షలు.. మన దేశంలోనే వనరులను వెలికితీసే ప్రక్రియ ఆవశ్యకతను మరోసారి గుర్తు చేశాయి. అలాంటి వనరుల కోసం భారత్‌లో డిమాండ్ పెరుగుతున్న సమయంలో ఈశాన్య ప్రాంతంలో ఉన్న అరుదైన ఖనిజ సంపదకు సంబంధించి.. జీఎస్ఐ 57 పేజీల నివేదికలో వెల్లడించడం గమనార్హం. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ నిధులతో ఈశాన్య ప్రాంతంలో ప్రస్తుతం అనేక ప్రాజెక్టులు జరుగుతున్నాయి.భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలపైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాలు.. 2.62 లక్షల చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. ఇది దేశం మొత్తం భౌగోళిక ప్రాంతంలో 8 శాతం. ఈశాన్య ప్రాంతం ప్రత్యేకమైన భూగర్భ నిర్మాణాన్ని కలిగి ఉండి.. ఒఫియోలైట్ బెల్టులు, ఆల్కలైన్-అల్ట్రామాఫిక్ కాంప్లెక్స్‌లు, గ్రాఫైట్-బేరింగ్ స్కిస్టులతో కూడినవని.. అనేక ముఖ్యమైన ఖనిజాలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తున్నాయని జీఎస్ఐ పేర్కొంది. టెక్నాలజీ అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ వైపు భారత్ సిద్ధమవుతున్న తరుణంలో.. ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఖనిజ వనరులు కీలక పాత్ర పోషించనున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.మన దేశంలో సహజ ఫ్లేక్ గ్రాఫైట్‌కు అత్యంత ముఖ్యమైన దేశీయ వనరుగా అరుణాచల్ ప్రదేశ్ అవతరించింది. వెస్ట్ సియాంగ్, పాపుమ్ పారే, లోయర్ సుబన్సిరి జిల్లాల్లో గ్రాఫైట్ ప్రధాన నిక్షేపాలను గుర్తించారు. అక్కడ 17.89 మిలియన్ టన్నులకు పైగా గ్రాఫైట్ వనరులు ఉన్నాయని జీఎస్ఐ అంచనా వేసింది. ఈ ప్రాంతంలోని గ్రాఫైట్ సాధారణంగా 5 శాతం నుంచి 25 శాతం వరకు స్థిర కార్బన్ కంటెంట్‌తో కూడిన సన్నని మధ్యస్థ ఫ్లేక్‌లను కలిగి ఉంటుందని తెలిపింది. ఇది లిథియం-అయాన్ బ్యాటరీ అనోడ్‌ల వంటి వాటికి అనుకూలమైన ముడి పదార్థంగా చేస్తుందని పేర్కొంది. ఇక అరుణాచల్ ప్రదేశ్‌లోనే మరో ప్రధాన ఖనిజం వెనాడియంను గుర్తించారు. స్టీల్ మిశ్రమాలు, ఇతర పారిశ్రామిక అవసరాల్లో ఈ వెనాడియంను ఉపయోగిస్తారు. 13.79 మిలియన్ టన్నుల వెనాడియం ఉంటుందని అంచనా వేస్తున్నారు.అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో జీఎస్ఐ చేసిన పరిశోధనల్లో భూమిలోని అరుదైన మూలకాలు ఉన్నట్లు తెలిసింది. అస్సాంలో వెయ్యి నుంచి 5 వేల పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్) గాఢతతో భూమిలోని అరుదైన మూలకాలు ఉన్నట్లు జీఎస్ఐ కనుగొంది. మేఘాలయలో 3,646 నుంచి 5,100 పీపీఎం మధ్య భూమిలోని అరుదైన మూలకాలు విలువలను చూపించాయని పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, అస్సాం రాష్ట్రాల్లో లిథియం నిక్షేపాల సూచనలు ఉన్నాయని జీఎస్ఐ నివేదిక వెల్లడించింది. అయితే వీటి అన్వేషణ ఇంకా ప్రారంభ దశల్లోనే ఉన్నప్పటికీ.. మన దేశం లిథియం కోసం దిగుమతులపైనే భారీగా ఆధారపడటాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. వీటికి సంబంధించి మరింత అన్వేషణ చేయాల్సిందే. అదే సమయంలో భూరసాయన సర్వేలు, పెట్రోగ్రాఫిక్ అధ్యయనాల ద్వారా లక్ష్యంగా చేసుకుని నాగాలాండ్, మణిపూర్‌లోని ఒఫియోలైట్ కాంప్లెక్స్‌లతో సంబంధం ఉన్న నికెల్, కోబాల్ట్‌ను కనుగొన్నారు. ఈ రెండు రాష్ట్రాల్లోని పురాతన శిలల ఆనవాళ్లుగా నికెల్, కోబాల్ట్ ఉన్నాయని.. వాటిని ఆర్థికంగా తిరిగి పొందడానికి అత్యాధునిక టెక్నాలజీ అవసరమని తెలుస్తోంది.ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న కీలక ఖనిజాల పరిశోధనలను మరింత వేగవంతం చేయడానికి.. 2024-25లో క్రిటికల్ మినరల్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ (సీఎంఏపీ)ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద.. మణిపూర్-నాగాలాండ్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని లాటరైట్, కార్బొనేషియస్ శిలలు, ఆల్కలైన్ కాంప్లెక్స్‌ల సామర్థ్యాన్ని అంచనా వేయడంపై దృష్టి సారించనున్నారు.ఈ ఈశాన్య రాష్ట్రాలు వివిధ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్నాయి.

# కలకలం రేపుతున్న విజయిసాయి ట్వీట్

విజయవాడ, జూలై 15

నేను రాజకీయాలకు దూరంగా ఉన్నానేమో కానీ రాజకీయం మాత్రం నా నుంచి దూరంగా లేదు" అంటూ అప్పట్లో చిరంజీవి చెప్పిన డైలాగ్ ఇప్పుడు విజయసాయిరెడ్డికి కరెక్ట్‌గా సరిపోతుంది. తనకు ఈ రాజకీయాలు వద్దు వ్యవసాయం చేసుకుంటానని చెప్పి వెళ్లిపోయి ఆరు నెలలు దాటింది. అయినా సరే ఆయనను మాత్రం రాజకీయాలు వదలడం లేదు. ఏదో రూపంలో రాజకీయాల్లో ఆయన పేరు వినిపిస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో మరింత ఎక్కువైంది. వీటికి తోడు ఆయన చేసిన ట్వీట్ మరింత ఆసక్తిని రేపుతోంది. విజయసాయిరెడ్డి ట్వీట్ చూస్తే మాత్రం ఆయన రాజకీయ రంగ పునఃప్రవేశానికి రెడీ అయినట్టు స్పష్టమవుతోంది. అయితే ఏ పార్టీలోకి వెళ్తారు ఆయనకి ఉన్న ఆప్షన్స్ ఏంటో ఒక్కసారి పరిశీలిస్తే... విజయసాయిరెడ్డి వైసీపీలోకి రావాలని ఓ వర్గం నేతలు బలంగా కోరుకుంటున్నారు. ఈ మధ్య వైసీపీ సోషల్ మీడియాలో కూడా విజయసాయి రెడ్డి రీ ఎంట్రీపై చర్చ సాగింది. దీన్ని కొందరు స్వాగతిస్తుంటే మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తే ప్రత్యర్థులకు చుక్కలే అంటూ కూడా కొందరు కామెంట్ చేశారు. దీన్ని వ్యతిరేకించిన వాళ్లు కూడా అదే రేంజ్‌లో ఉన్నారు. ఆయన్ని నమ్మే పరిస్థితిలో జగన్ లేడనే వాళ్లు లేకపోలేదు. అయితే వైసీపీ అధినాయకత్వంపై విజయసాయిరెడ్డి ఘాటుగానే విమర్శలు చేశారు. సజ్జల, వైవి సుబ్బారెడ్డిన టార్గెట్ చేస్తూ ఆరోపణలు గుప్పించారు. జగన్‌పై ఎలాంటి విమర్శలు చేయకపోయినప్పటికీ వారి మాటలు విని తనపై ద్వేషం పెంచుకున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన్ని మళ్లీ వైసీపీ అక్కున చేర్చుకుంటుందా అనేది అనుమానమే. అయితే ఇంతకంటే దారుణంగా మాట్లాడిన వాళ్లనే జగన్ అక్కున చేర్చుకొని మంత్రిపదవులు ఇచ్చారని వారితో పోల్చుకుంటే విజయసాయిరెడ్డి చాలా బెటర్ అంటున్నారు. బొత్స, ధర్మాన ప్రసాదరావు, వంశీ లాంటి వాళ్లను గుర్తు చేస్తున్నారు.ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానించినా మిగతా నాయకులతో పొసగడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారిపై విమర్శలు చేసిన వ్యక్తి ఇప్పుడు వారితో కలిసి పని చేసే పరిస్థితి ఉంటుందా అనేది అనుమానే అంటున్నారు. ఆయన స్థాయికి తగ్గట్టు ఉండదని భవిష్యత్‌లో ఎలాంటి పదవుల్లో కూడా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే మాట గట్టిగా వినిపిస్తోంది. అందుకే అలాంటి



ఆలోచన విజయసాయిరెడ్డి చేయకపోవచ్చని మాట బలంగా వినిపిస్తోంది. రెండో ఆప్షన్ బీజేపీ. విజయసాయిరెడ్డికి బీజేపీ అధినాయకత్వం వద్ద మంచి పలుకుబడే ఉంది. వైసీపీతో పోల్చుకుంటే బీజేపీ నేతలతో ఎలాంటి విభేదాలు లేవు. కేవలం రాష్ట్రంలో టీడీపీ, జనసేన నేతలు మాత్రమే అభ్యంతరం చెప్పే అవకాశం ఉంది. ఢిల్లీ నుంచి నెల్లూరు బీజేపీ వరకు అందరూ ఆయన్నిఆహ్వానించే వాళ్లే అంటున్నారు. ఉన్న రెండు ఆప్షన్స్‌లో దీనికే విజయసాయిరెడ్డి మొగ్గు చూపుతారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. భగవద్గీత శ్లోకం చెప్పిన విజయసాయి రెడ్డి బీజేపీలోకి వెళ్తున్నట్టు హింట్ ఇచ్చారనే వారు ఉన్నారు. ప్రతిపక్షంతోపాటు అన్ని రాజకీయా పార్టీలు రాజధర్మాన్ని పాటించాలనే స్టేట్మెంట్‌తో తన ట్వీట్ ప్రారంభించారు. కర్మణ్యే వాధికారస్తే అనే శ్లోకంతో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కర్మలను ఆచరించడంపైనే అధికారము ఉంటుందని వాటి ఫలితాలపై ఉండదని చెప్పుకొచ్చారు. ఆ ఆ ఫలితాలకు కారణం కాకూడదని అలాగనే పనులు చేయకుండా ఉండొద్దని అన్నారు. ఇది కచ్చితంగా తన పొలిటికల్ రీ ఎంట్రీపై ఇచ్చిన హింటే అంటున్నారు అభిమానులు. ఈ ట్వీట్‌పై మరో వాదన కూడా వినిపిస్తోంది. లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డిని మరోసారి సిట్ పిలిచింది. దానిని ఉద్దేశించే పెట్టి ఉంటారని అంటున్నారు. సిట్ విచారణ ఫలితం ఎలా ఉన్నా సరే నీకు తెలిసింది చెప్పి రావడం ధర్మం అనే యాంగిల్‌లో ఈ ట్వీట్‌ను డీ కోడ్ చేస్తున్నారు మరికొందరు. ఏమైనా సరే విజయసాయిరెడ్డి మాత్రం ఒక్క ట్వీట్‌తో అందరి బుర్రలకు పని చెప్పారు. ఆయన సీఏ బుర్రలో ఏముందో తెలియదు కానీ దాన్ని డీ కోడ్ చేసే పని మాత్రం సోషల్ మీడియాకు ఇతరులకు ఇచ్చేశారు. దీనిపై ఎవరు ఎన్ని విశ్లేషణలు చేసినా సిట్ విచారణకు వచ్చినప్పుడు ఆయన చెప్పే విషయాల కోసం మరికొందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# భూసేకరణకు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..?



అమరావతి, జూలై 15

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మౌనంగా ఉంటున్నారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. తెలుగుదేశం పార్టీకి తొత్తుగా మారారంటూ వైసీపీ నేతలు విమర్శించవచ్చు గాక. కానీ ప్రజాసమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తారని మరోసారి రుజువయింది. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సి రావడంతో పాటు వెనక్కు తగ్గినట్లు తెలిసింది. అందుకు కారణం పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలోనే సున్నితంగా తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారంటున్నారు. జనంనాడి పట్టి వెళ్లాలని, అలాగే ప్రత్యర్థుల చేతికి అనవసరంగా ఆరోపణలు చేసేందుకు అవకాశమివ్వకూడదన్న పవన్ అభిప్రాయంతో చంద్రబాబు కూడా ఏకీభవించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమారావతికి మరో ముప్పయి వేల ఎకరాలు అదనంగా రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించారు. తొలి దశలో ఇరవైవేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములను సేకరించాలని నిర్ణయించారు. భూ సమీకరణ జరిపే గ్రామాల్లో గ్రామ సభలను కూడా అధికారులు నిర్వహించారు. అయితే ఇప్పటి వరకూ సేకరించిన భూములకు సంబంధించి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వలేదని, కొత్తగా మళ్లీ భూసమీకరణ ఏందంటూ రైతులు కొంత వ్యతిరేకించారు. తొలిదశలో ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చిన భూములకు ఇంకా రైతులకు కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు ఇవ్వకుండానే మళ్లీ మొదలు పెడితే ఎలా అని గ్రామసభల్లో రైతులు అధికారులను సూటిగా ప్రశ్నించారు. తాము ఇవ్వబోమంటూ కొందరు పవన్ కల్యాణ్ ను కూడా కలిశారు. నిర్మొహమాటంగా చెప్పడంతో... అయితే ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలో నిర్మొహమాటంగా చెప్పినట్లు తెలిసింది. తొలుత తీసుకున్న ముప్పయి ఏడు వేల ఎకరాలకు సంబంధించి భూమిని అభివృద్ధి చేయకుండానే మరోసారి ల్యాండ్ పూలింగ్ అంటూ వెళితే రైతుల్లో కూడా నమ్మకం కలగడం లేదని, తాము ఇప్పటికే తొలిదశలో భూములు ఇచ్చి పదేళ్లు దాటుతున్నా తాము కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని, కనీసం తమకు ప్లాట్లు ఇస్తే వాటిని విక్రయించుకునైనా పిల్లల పెళ్లిళ్లు చేస్తామని ఆవేదన చెందారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అదనంగా సేకరించాల్సిన భూమి విషయంలో పునరాలోచించుకుంటే మంచిదని సూచించారు. గతంలో కూడా హోం శాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో మహిళలను కించపరుస్తూ పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నార... అదనపు భూసమీకరణపై విపక్షాల నుంచి ప్రజల నుంచి కూడా వ్యతిరేకత వస్తుందని, అది వైసీపీకి అడ్వాంటేజీగా మారే అవకాశముందని, ఆ అవకాశం ఇవ్వకూడదని పవన్ మంత్రివర్గ సమావేశంలోనే అభిప్రాయపడినట్లు తెలిసింది. ఇందుకు నాదెండ్ల మనోహర్ కూడా ఈ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని, బలవంతపు భూ సమీకరణ చేయవద్దని కోరినట్లు తెలిసింది. దీనికి తోడు అదనపు భూ సమీకరణపై కనీసం మిత్ర పక్షాలతో మాట మాత్రమైనా చెప్పకుండా, కూటమిలోని మిగిలిన పార్టీల అభిప్రాయం తెలుసుకోకుండా మంత్రులు ప్రకటన చేయడాన్ని కూడా పవన్ తప్పుపట్టినట్లు తెలిసింది. దీంతోనే అదనపు భూ సమీకరణ విషయంలో కొన్నాళ్లు ఆగాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద ఏడాది కాలంలో తొలిసారి ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రివర్గ సమావేశంలో పవన్ తప్పుపట్టినట్లయిందని జనసేన నేతలే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

### బాధ్యతగా నిర్వహిస్తా

గోవా గవర్నర్‌గా నియమించడం ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు అన్నారు. పైడితల్లి అమ్మవారి దీవెనలు అనుకుంటున్నానని తెలిపారు. దేశానికి సేవ చేసే అవకాశం లభించిందని అశోక్ గజపతి రాజు తెలిపారు. తాను గవర్నర్ గా నియమితులవుతానని ఊహించలేదని, కానీ తన పేరు ఖరారు కావడం ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తన పేరును ప్రతిపాదించడం.. కేంద్రం ఆమోదించడం చాలా సంతోషంగా ఉందని అశోక్ గజపతి రాజు అన్నారు. మోదీ ప్రధాని కాకపోతే, చంద్రబాబు సీఎం కాకపోతే.. తనకు ఈ గవర్నర్ పదవి వచ్చేది కాదన్న ఆయన గోవా వేరీ ప్రోగ్రెసివ్ స్టేట్ అని గవర్నర్ పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ధన్యవాదాలు తెలిపారు.

## ఇరిగేషన్ శాఖ మాజీ ఛీఫ్ ఇంజినీర్ ఆస్తులపై ఏసీబీ తనిఖీలు

హైదరాబాద్ జూలై 15

నీటి పారుదల శాఖ మాజీ చీఫ్ ఇంజినీర్ మురళీధర్ రావు ఇంట్లో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. బంజారాహిల్స్ లోని మురళీధర్ రావు ఇంట్లో కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అదుపులో రిటైర్డు ఈఎన్సీ మురళీధర్ రావు వున్నారు. అయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేసింది ఏసీబీ. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ లలో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. ఇంజినీర్ ఇన్ చీఫ్ గా పని చేస్తూ భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఆరోపణ. మొత్తం 10 ప్రాంతాలలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన కోయిల ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల జూలై 15

శ్రీవారి ఆలయం శాస్త్రోక్తంగా కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిచాం. రేపు శ్రీవారి ఆలయంలో అణివార అస్థానం పర్వదినం సందర్భముగా, ఇవాళ శ్రీవారి ఆలయాన్ని శుద్ధి చేశామని టిటిడి ఈఓ శ్యామల రావు అన్ఆరు. సంవత్సరానికి నాలుగు సార్లు కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం అలాగే వైకుంఠ ఏకాదశి ముందు వచ్చే మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించడం అనవాయితి. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్, అదనపు ఈవో అందరూ పాల్గొన్నారు. మూలవిరాట్కు తెల్లని వస్త్రాన్ని కప్పి ఆలయ అంతర్భాగంలో శుద్ది కార్యక్రమం నిర్వహించామని అన్నారు.

వివిధ పరిమళాలతో కలిపిన మిశ్రమంతో ఆలయ గోడలను శుద్ధి చేయడం జరిగింది . శుద్ధి కార్యక్రమం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు.

## పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జూలై 15

సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ లోని వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్ పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేసి 2 నెలల్లో ఈ భవనాలను ప్రారంభించాల ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ భవనాలలో వృద్ధులకు పిల్లలకు అనుకూలంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ పనులను సైతం 2 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం హ కార్యక్రమం కింద సుల్తానాబాద్ మున్సిపాలిటీకు కేటాయించిన లక్ష్యం మేరకు గుంతల తవ్వకం పనులు పూర్తి చేసి నాటికి మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబా ద్ జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఆర్,బీ ఈఈ భావ్ సింగ్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్ బాబు, మున్సిపల్ కమిషనర్ రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం

# కింద బొబ్బిలి వీణ

విజయనగరం, జూలై 15,

చారిత్రక బొబ్బిలి వీణకు అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద బొబ్బిలి వీణ ఎంపిక అయ్యింది. ఈ అవార్డును విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జులై 15న ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు.బొబ్బిలి వీణ సరస్వతి వీణగా ప్రసిద్ధి గాంచింది. ఈ సంగీత వాద్యాన్ని దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ గౌరవంగా చూస్తారు. వీణ నిర్మాణంలో ఉపయోగించే పనస మరియు సంపంగి చెక్కలతో తయారుచేయడం ఈ వీణ యొక్క ప్రత్యేకత. ఇక్కడ తయారయ్యే గిఫ్ట్ వీణలు కూడా విశేషంగా ఆదరణ పొందుతున్నాయి. వీటిని జ్ఞాపికలుగా ప్రసిద్ధ వ్యక్తులకు బహూకరించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. బొబ్బిలి వీణ ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక గౌరవాలను సంపాదించింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ వీణను చూసి అభినందించగా, జి-20 సదస్సు, విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ వంటి ముఖ్యమైన కార్యక్రమాల్లో వీణ ప్రదర్శనలు ప్రపంచానికి పరిచయం అయ్యాయి. బొబ్బిలి వీణ చిత్రంతో పోస్టల్ స్టాంపులు, నాణేలు కూడా ముద్రించబడ్డాయి. వీణలు ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి అవుతుండటంతో ఈ హస్తకళకు మంచి మార్కెట్ ఏర్పడింది.వీణ తయారీ ప్రధానంగా బొబ్బిలి పట్టణానికి సమీపంలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతుంది. ఈ గ్రామంలోని దాదాపు పలు కుటుంబాలు బొబ్బిలి రాజుల కాలం నుంచి వీణ తయారీలో నిమగ్నమై జీవనం కొనసాగిస్తున్నాయి. గతంలో వీణ తయారీకి వినియోగించే పనస కలప కొరత ఏర్పడిన నేపథ్యంలో కలప కొరతను అధిగమించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పనస చెట్ల సాగును పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది ఈ కళను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. ఓడీఓపీ కింద లభించిన ప్రస్తుత గుర్తింపు బొబ్బిలి వీణ ఖ్యాతిని దేశవ్యాప్తంగా మరింతగా పెంచనుంది. సంస్కృతి, సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్న బొబ్బిలి వీణ, భారతీయ కళా సంపదకు గొప్ప ప్రతీకగా నిలుస్తోంది. ఇప్పుడు ఓడీఓపీ అవార్డు రూపంలో వచ్చిన ఈ గౌరవం, ఈ కళను భవిష్యత్ తరాలకి మరింత చేరువ చేయనుంది.

# ఆర్టీసీ టిక్కెట్లపై 100 వరకు తగ్గింపు

అనంతపురం, జూలై 15

ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు బంపరాఫర్ ప్రకటించింది.. బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అనంతపురం నుంచి కొన్ని ప్రధాన నగరాలకు వెళ్లే బస్సులు ఛార్జీలను తగ్గించారు. ఈనెల 31 వరకు తగ్గింపు ఛార్జీలు అమల్లో ఉంటాయని.. వెన్నెల ఏసీ, స్లీపర్ బస్సుల్లో 20 శాతం, ఇంద్ర బస్సులకు 15 శాతం ఛార్జీలు తగ్గించినట్లు




తెలిపారు. అనంతపురం నుంచి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విజయవాడకు ఈ ఛార్జీలు తగ్గించామన్నారు. అనంతపురం నుంచి వెళ్లడంతో పాటుగా తిరుగు ప్రయాణంలో కూడా ఈ ఛార్జీలు వర్తిస్తాయన్నారుతాడిపత్రి నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గతంలో బస్ ఛార్జీ రూ.1105 ఉంటే.. తాజాగా ఆ రేటు రూ.884కు తగ్గించారు. అలాగే అనంతపురం నుంచి విజయవాడ వెళ్లేందుకు గతంలో రూ.961 ఉంటే.. తాజాగా రూ.817కు తగ్గించారు. అనంతపురం నుంచి చెన్నైకు గతంలో రూ.832 ఉంటే.. తాజాగా దానిని రూ.708కు తగ్గించారు. అనంతపురం నుంచి తిరుపతికి గతంలో రూ.579 ఉంటే.. తాజాగా ఆ ధరను రూ.493కు తగ్గిస్తూ ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంటే ఒక్కో రూట్‌లో రూ.100 నుంచి రూ.150 వరకు ఛార్జీలను తగ్గించింది ఆర్టీసీప్రైవేటుకు దీటుగా ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకొనే క్రమంలో వెళ్లేందుకు ఛార్జీలను తగ్గించినట్లు ఆర్ఎం సుమంత్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఆషాఢమాసం కావడంతో పెద్దగా ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో.. ఆర్టీసీకి ఆదాయం పెంచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నామన్నారు. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఊరట లభించింది అని చెప్పాలి. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.అనంతపురం మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని ఆయా డిపోల్లో బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏసీ బస్సుల్లోనే ఎక్కువశాతం ఛార్జీలను తగ్గించారు. ఆ డిపోలో నుంచి హైదరాబాద్ సహా ప్రధాన నగరాలకు వెళ్లే బస్సుల టికెట్ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

# భారత్ జలవ్యూహం..


శ్రీనగర్, జూలై 15, (న్యూస్ పల్స్)

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌లోని 9 ఉగ్రస్థావరాలు ధ్వంసమయ్యాయి. 11 ఎయిర్ బేస్‌లపై భారత్ వైమానిక దాడులు చేసింది. దీంతో పాకిస్తాన్‌లోని విమానాలు కూడా ఎగరలేని పరిస్థితి నెలకొంది. ఈ ఆపరేషన్ తర్వాత భారత్ ఏం చేయగలతో నిరూపితమైంది. అయినా పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. సింధూ జలాల ఇవ్వకపోతే యుద్ధం చేస్తామని ప్రకటిస్తోంది. అయినా మోదీ పాకిస్తాన్ నీటితో గేమ్స్ మొదలు పెట్టారు.సింధూ జల ఒప్పందం (1960) భారత్?పాకిస్తాన్ మధ్య నీటి వనరుల పంపిణీకి కీలకం. ఈ ఒప్పందం ప్రకారం, బియాస్, రావి, సట్లెజ్ నదులు భారత్‌కు, ఇండస్, చినాబ్, ఝీలం నదులు పాకిస్తాన్‌కు కేటాయించబడ్డాయి. అయితే, 2025 ఏప్రిల్‌లో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ ఈ ఒప్పందాన్ని సస్పెండ్ చేసింది. ఈ నిర్ణయం భారత్‌కు నీటి వనరులపై ఎక్కువ నియంత్రణను ఇచ్చింది, ఫలితంగా పాకిస్తాన్‌లో నీటి కొరత, వరదల వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు మరో నదిపైనా భారత్ పవర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్‌లో చినాబ్ నదిపై నిర్మితమవుతున్న క్వార్ హైడ్రో ప్రాజెక్టు ఒక రన్?ఆఫ్?ది?రివర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం. ఈ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది.క్వార్ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం 19% పనులు పూర్తయ్యాయి, రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.4,500 కోట్ల అంచనా వ్యయం ఉంది, ఇందులో రూ.3 వేల కోట్లు రుణాల ద్వారా సేకరించబడుతున్నాయి. చినాబ్ నది పాకిస్తాన్‌కు కేటాయించిన నది కావడంతో, క్వార్ ప్రాజెక్టు నీటి ప్రవాహాన్ని నియంత్రించే సామర్థ్యం కలిగి ఉంది. ఇది పాకిస్తాన్ వ్యవసాయానికి, ముఖ్యంగా ఇండస్ నదీ వ్యవస్థపై ఆధారపడే పంటలకు సవాళ్లను సృష్టించవచ్చు.సింధూ జల ఒప్పందం సస్పెన్షన్, క్వార్ వంటి ప్రాజెక్టుల త్వరితగతిన నిర్మాణం భారత్ నీటి వనరులను రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తోందని సూచిస్తున్నాయి. ఇది భారత్‌కు శక్తి భద్రతను పెంచడమే కాక, పాకిస్తాన్‌పై ఒత్తిడిని కూడా పెంచుతుంది. సిందూ ఒప్పందం పునఃసమీక్షకు భారత్ పట్టుపడుతోంది. అది జరిగేలోగా క్వార్ ప్రాజెక్టు పూర్తి చేయాలని భారత్ భావిస్తోంది. అది పూర్తయితే పాకిస్తాన్ చినాబ్ నదికి నీటిని విడుదల చేయడం అనివార్యం అవుతుంది. మొత్తంగా భారత్ నుంచి పాకిస్తాన్‌కు వెళ్లాల్సిన సిందు జలాలు, పాకిస్తాన్ నుంచి భారత్‌లోకి రావాల్సిన చినాబ్ జలాలతో మోదీ గేమ్స్ మొదలు పెట్టారు.

# పదవికి వన్నె తెచ్చే గజపతిరాజు...

విజయనగరం, జూలై 15,

మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు అనుకున్నట్లే గవర్నర్ పదవి లభించింది. దేశంలో మొత్తం మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నర్ గా ప్రొఫెసర్ ఆషిమ్ కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ గా రకవీందర్ గుప్తా, గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతి రాజును నియమించారు. దీంతో మరో తెలుగు గవర్నర్ బండారు దత్తాత్రేయను మరో రాష్ట్రానికి గవర్నర్ గా నియమిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఇంద్రసేనారెడ్డితో పాటు ఏపీకి చెందిన కంభంపాటి హరిబాబులు గవర్నర్ లుగా ఉన్నారు. అంటే తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు గవర్నర్లకు మాత్రమే అవకాశం ఉందా? అన్న సందేహం కలుగుతుంది.పూసపాటి అశోక్ గజపతి రాజు అందరికీ సుపరిచితులే. గత ఎన్నికల్లో ఆయనకు విజయనగరం ఎంపీ టిక్కెట్ ఇవ్వకుండా ఆయన కుమార్తె ఆదితి గజపతి రాజుకు విజయనగరం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినప్పుడే రాజుగారు గవర్నర్ అవుతారన్న ప్రచారం మొదలయింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం తర్వాత పూసపాటి అశోక్ గజపతి రాజు గవర్నర్ గా నియమితులైయ్యారు. పెద్దాయన అంటే పార్టీలో అందరికీ గౌరవమే. నీతికి నిజాయితీకి పేరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత అశోక్



గజపతి రాజు అనేక సార్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రిగా చేసినా ఎటువంటి ఆరోపణలు ఆయనపై రాలేదు. నిక్కచ్చిగా ఉండే నేతల్లో అశోక్ గజపతి రాజు ఒకరు.ప్రస్తుతమున్న రాజకీయాల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని డిసైడ్ అయి తన వారసురాలిని పాలిటిక్స్ లోకి దించారు. అశోక్ గజపతి రాజు చంద్రబాబు నాయుడుతో సమానమైన రాజకీయ అనుభవం ఉన్న నేత. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు ఎటువంటి పదవి లేకుండా ఏడాది నుంచి కోటలోనే పరిమితమవుతుండటం ఆయనను అభిమానించే వారికి మనస్తాపం కలిగించేదే. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన ట్రస్ట్ విషయంలోనూ ఇబ్బంది పెట్టింది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది.టీడీపీలో సీనియర్ నేతలను పక్కన పెట్టాల్సి రావడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావడంతో ఆయనకు గత ఎన్నికల్లో టిక్కెట్ నాయకత్వం ఇవ్వలేదు. భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుండటంతో సీనియర్ నేత అయిన అశోక్ గజపతి రాజును గవర్నర్ గా నియమిస్తారని ఎప్పటి నుంచో ప్రచారం జరిగింది. పూసపాటి అశోక్ గజపతి రాజు కూడా తనకు రావాల్సిన సమయంలోనే వస్తుందని, అప్పటి వరకూ వెయిట్ చేయడమే తప్ప ఏం చేయలేమని గ్రహించిన రాజుగారు ఏడాది కాలం నుంచి మౌనంగానే ఉంటున్నారు. 1951లో జన్మించిన అశోగ్ గజపతిరాజు గ్వాలియర్ లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుకున్నారు. మంచి భావాలు కలిగిన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. చంద్రబాబు కేబినెట్ లో క్షత్రియ సామాజికవర్గానికి మంత్రి పదవి దక్కనప్పుడు కూడా పూసపాటి అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఖాయమని అనుకున్నారు. ఈలోపు డిప్యూటీ స్పీకర్ గా రఘురామ కృష్ణరాజును నియమించడంతో క్యాబినెట్ ర్యాంక్ కావడంతో ఇక అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గిరీ రాదేమోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కానీ అందరి ఆలోచనలు పటాపంచలు చేస్తూ ఆయన గవర్నర్ గా నియమిస్తూ విజయనగరం జిల్లా?లోనే కాకుండా రాష్ట్రంలోని టీడీపీ అభిమానులందరూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఏపీలో వారందరికి సంక్షేమ పథకాలు కట్..

విశాఖపట్టణం, జూలై 15,

ఏపీలో వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి పథకాలు రావన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేదని, ప్రస్తుతం అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామని ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారందరికి సంక్షేమ పథకాలను నిలిపివేసే ఆలోచనలో ఉందన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత. ఇకనైనా పద్ధతి మార్చుకుంటే బావుంటుందని వార్నింగ్ ఇచ్చారు. అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, ఈగల్ ఐజీ రవికృష్ణ అమరావతి సచివాలయంలో మాట్లాడారు.. కీలక వ్యాఖ్యలు చేవారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఆ దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని.. గంజాయి కేసులో పట్టుబడిన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉంది అన్నారు. గంజాయి సాగును అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.రాష్ట్రంలో గంజాయి సాగును తగ్గించామన్నారు హోంమంత్రి అనిత. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేది.. ఇప్పుడు అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. త్వరలోనే గంజాయి సాగును పూర్తిగా నివారిస్తామని.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఈ ఏడాది 2 కోట్ల పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. 'గత ఏడాది కాలంలో 831 కేసుల్లో 2,114 మందిని అరెస్టు చేశాము. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 23,770 కిలోల గంజాయి, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. 293 వాహనాలను సీజ్ చేశారు. అలాగే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్న ఏడుగురికి చెందిన దాదాపు రూ.7.75 కోట్ల విలువైన ఆస్తులను కూడా సీజ్ చేశాము' అని హోంమంత్రి అనిత వివరించారు.ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. దీనిలో 150 షాపులను మూసివేశారు. ఒడిశా నుంచి వచ్చే రైళ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈగల్ బృందాలు, రైల్వేశాఖ కలిసి తనిఖీలు చేశాయి. ఆరుగురిని అరెస్టు చేసి 37 కిలోల గంజాయి, 152 గంజాయి



చాక్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు ఒకప్పుడు గంజాయికి హబ్‌గా ఉండేవి. కానీ ఇప్పుడు అక్కడ మంచి కాఫీని పండిస్తున్నారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ఏజెన్సీలో 325 హాట్ స్పాట్‌లను గుర్తించాము. గిరిజనుల జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ పంటల సాగుకు సహాయం చేస్తున్నాము. ఎక్సైజ్ ఆదాయంలో 2% ఈగల్ విభాగానికి కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది' అన్నారు.

ఏపీ హోంమంత్రి అనితకు ఊహించని అనుభవగంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు ఈగల్ ఐజీ రవికృష్ణ. 'విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు గతంలో గంజాయి హబ్‌గా పేరు ఉంటే.. ఇప్పుడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్‌గా మారుతున్నాయి. త్వరలో ఆపరేషన్ గరుడ 2 మొదలవుతుంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడినా, అమ్మినా 1972కు సమాచారం ఇస్తే 24గంటలు ఈగల్ సిబ్బంది అందుబాటులో ఉండి చర్యలు తీసుకుంటారు' అని వివరించారు.

# కనిపించని చంద్రబాబు మార్క్..

విజయవాడ, జూలై 15, (

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద పెద్ద భారం ఉంది. చంద్రబాబుపై పెట్టుకున్న నమ్మకానికి ఈ టర్మ్ అసలైన సమయమని విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు. 1995 నుంచి 2004 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆయన అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి పదవిని నిలుపుకోగలిగారు. తనకు తానే ముఖ్యమంత్రిని కానని, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అని ప్రకటించుకున్నారు. ఇక ఆకస్మిక తనిఖీల పేరుతో అధికారులను హడలెత్తించారు. చంద్రబాబుకు గ్లామర్ లేదు. కానీ తన రాజకీయ చాణక్యంతో పలు మార్లు ఒంటిచేత్తో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఎన్టీఆర్ నుంచి పార్టీని తన చేతుల్లోకి తీసుకున్నా కార్యకర్తలను, నందమూరి కుటుంబ సభ్యులను ఒప్పించి మెప్పించగలిగారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత నూతన ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఆయనను ప్రజలు ఎంచుకున్నది కూడా ఆయన నాయకత్వం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారన్న నమ్మకమే. అందుకే ప్రజలు గెలిపించారు. 2014 నుంచి 2019 వరకూ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పటికీ రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు. అందుకు తగిన సమయం లేదని ఆయన చెప్పిన కారణాన్ని జనం నమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే హైదరాబాద్ నుంచి రాజధానిని అమరావతికి తరలించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసినా అనేక కారణాలతో జాప్యం జరగడంతో ప్రజలు కూడా చంద్రబాబు చెప్పిన మాటలను విశ్వసించారు. ఇప్పుడు చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయింది. అయితే చంద్రబాబు మార్క్ పాలన ఇప్పటి వరకూ ప్రారంభం కాలేదన్న అభిప్రాయం ప్రజల్లో కనపడుతుంది. సంక్షేమ కార్యక్రమాలను ఆలస్యంగా అమలు చేయడమే కాకుండా అభివృద్ధి పనులను కూడా వేగంగా చేయకపోవడంతో కొంత భిన్నమైన అభిప్రాయాలు ఏర్పడ్డాయి. కొత్తగా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేరెన్నిక గన్న పరిశ్రమలు ఏపీకి రాలేదు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయినా అవి



పూర్తవుతాయో లేదో తెలియడం లేదు. ఎందుకంటే సరైన వాతావరణ పరిస్థితులు కనిపించడం లేదు. దీనికి తోడు మళ్లీ అదనంగా ఇరవై వేల ఎకరాల భూమిని సేకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా ఎవరూ హర్షించడం లేదు.. ఏడు పదులు దాటిన వయసులోనూ ఆయన ఇప్పటికీ కష్టపడుతున్నారు. కంపెనీలు రాక కోసం అనేక పర్యటనలు చేస్తున్నారు. ఢిల్లీకి వరసబెట్టి తిరుగుతున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి సింగపూర్ పర్యటనకు కూడా వెళుతున్నారు. పరిశ్రమల స్థాపన కోసం ఆయన ఐదు రోజుల పాటు సింగపూర్ లోనే ఉంటారు. రేపు ఢిల్లీకి వెళుతున్నారు. రెండు రోజులు అక్కడే ఉండి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజక్టులు, నిధులు గురించి ప్రయత్నం చేయడానికే ఢిల్లీకి వెళుతున్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకున్నారు. అమరావతి రాజధాని మొదటి దశ పనులు 2028 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. అయితే పక్కా ప్రణాళికతో వెళుతున్నప్పటికీ అనుకోని అవాంతరాలు ఈసారి కూడా ఆయన అనుకున్నది నెరవేరుతుందా? లేదా? అన్న అనుమానం అందరిలోనూ ఉంది. మరి చంద్రబాబు ఈ గండం నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

# అన్యమత ఉద్యోగస్తులకు భానుప్రకాష్ రెడ్డి బంపర్ ఆఫర్


తిరుమల జూలై 15,

అన్యమత ఉద్యోగస్తులను తొలగించి శుద్ధి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. అందరిని తొలగించే ప్రక్రియ టీటీడీ ప్రారంభించిందని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రరెడ్డి అన్నారు. రాజశేఖర్ బాబు ప్రతి ఆదివారం ప్రార్థనలకు వెళ్తారు.. నిన్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐలయ్య కారుపై ప్రైస్ ది లార్డ్ అని స్టికర్ వేసుకుంటాడు. 22 న జరిగే ధర్మకర్తల మండలి సమావేశంలో సుదీర్ఘంగా చర్చిస్తాం. డిప్యూటీ ఇంజనీర్ ఇంట్లో సోదాలు చేస్తే హిందూ దేవుళ్ళ విగ్రహాలు ఒక్కటి కూడా లేదు. అన్ని ఏసు కు సంభందించిన చిహ్నాలు, సాహిత్యాలు మాత్రమే ఉన్నాయి. సస్పెండ్ చేయడం కాదు. సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ పెరుగుతుంది. తిరిగి హిందూ మతం స్వీకరిస్తే, టీటీడీలో విధులు కొనసాగించేలా చర్యలు తీసుకోవచ్చా అనే కోణంలో ఆలోచిస్తామని అయన టీటీడీ అన్యమతస్తులకు ఆఫర్ ఇచ్చారు.

# భారీగా తగ్గిన బియ్యం ధరలు

హైదరాబాద్, జూలై 15

తెలంగాణలో సన్న బియ్యం ధరలు భారీగా తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేట్లు అమాతం దిగి వచ్చాయి. గతంలో క్వింటా రూ. 5-6 వేల మధ్య పలికిన ధరలు, ప్రస్తుతం భారీగా తగ్గాయి. క్వింటా సన్నబియ్యం రూ.4-4,500 వేల మధ్య దొరుకుతున్నాయి. సన్న వడ్లకు సర్కార్ బోనస్ ప్రకటించటం, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, మూడు నెలల రేషన్ కింద సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేయడంతో మార్కెట్‌లో బియ్యం ధరలు గణనీయంగా తగ్గాయి.రాష్ట్ర



ప్రభుత్వం క్వింటాల్ సన్న వడ్లపై రూ.500 బోనస్ ప్రకటించడంతో సన్న వడ్ల సాగు విస్తీర్ణం దాదాపు రెట్టింపు అయింది. దీంతో ధాన్యం దిగుబడి భారీగా పెరిగి, సప్లై కూడా పెరిగింది. ఇది ధరలపై ప్రభావం చూపింది. రాష్ట్రవ్యాప్తంగా 2.60 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులకు 17,349 రేషన్ షాపుల ద్వారా గత నెలలో మూడు నెలలకు సంబంధించి 4.73 లక్షల టన్నుల సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ భారీ పంపిణీ కారణంగా బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం డిమాండ్ గణనీయంగా తగ్గింది.దానికి తోడు తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల నుండి సన్న బియ్యం ఆర్డర్లు తగ్గడం కూడా ధరల పతనానికి మరో కారణమని వ్యాపారులు చెబుతున్నారు.కాగా, జూన్ నుంచి క్రమంగా బియ్యం ధఱలు తగ్గుతున్నాయి. జూలై మొదటి వారంలో మరింత పడిపోయాయి. గత ఏడాది క్వింటాల్ రూ.5,600 ఉన్న హెచ్ఎంటీ రకం బియ్యం ధర ఇప్పుడు రూ.4,600కు తగ్గింది. కర్నూల్ మసూరి రకం రూ.4,000కు చేరుకోగా, జై శ్రీరాం రకం రూ.5,800 నుంచి రూ.4,600కు పడిపోయింది. ఆర్ఎన్ఆర్, సాంబా రకాల ధరలు కూడా క్వింటాల్ రూ.1,000 వరకు తగ్గాయి.తగ్గిన ధరలు మధ్యతరగతి వినియోగదారులకు ఎంతో ఊరట కలిగిస్తున్నాయి. రేషన్ కార్డులు లేని సుమారు 30 లక్షల కుటుంబాలకు, నెలకు 60 వేల టన్నుల బియ్యం అవసరం ఉండగా.. వారికి ఈ ధరల తగ్గుదల లాభదాయకంగా మారింది. అయితే, బహిరంగ మార్కెట్‌లోని బియ్యం వ్యాపారులకు గిరాకీ 20 శాతానికి పైగా పడిపోయింది. హైదరాబాద్ నగరంలోని రైస్ షాపుల్లో రోజువారీ కొనుగోళ్లు భారీగా తగ్గాయని, కొన్ని ప్రాంతాల్లో బోనీ కూడా లేదని వ్యాపారులు వాపోతున్నారు. గతంలో నెలకు 250 క్వింటాళ్ల బియ్యం అమ్మిన షాపులు ఇప్పుడు 100 క్వింటాళ్లు కూడా అమ్మలేని పరిస్థితి నెలకొందని రామంతపూర్‌కు చెందిన ఓ హోల్‌సేల్ వ్యాపారి ఆందోళన వ్యక్తం చేశారు.

## షార్ట్ సర్క్యూట్ తో గృహోపకరణలు దగ్ధం

నందిగామ జూలై 15,

నందిగామ మండలం అనాసాగరం గ్రామానికి చెందిన చాపల మల్లికార్జునరావు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూడ్ కావడంతో బలుపు పగిలి మంటలు సోఫా మీద పడి గృహోపకరణ వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి, సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. మల్లికార్జున రావు తో పాటు భార్య నవదుర్గ కు గాయాలయ్యాయి.

## శానిటేషన్ సంగతి అంతేనా

కరీంనగర్, జూలై 15,

కరీంనగర్ నగరపాలక సంస్థ దిన దినం విస్తరిస్తుండగా పారిశుధ్య సమస్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. శివారు గ్రామాలు విలీనం కావడంతో గతంలో ఉన్న 60 డివిజన్లు 66 గా మారాయి. ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని కీలకమైన పారిశుధ్య వి భాగం ఒక ఔట్ సోర్సింగ్ అధికారి చేతిలో ఉంది. ఒకప్పుడు పారిశుధ్య విభాగంలో అవార్డులు అందుకున్న కరీంనగర్ నగరపాలక సంస్థ నేడు అస్తవ్యస్తంగా మారింది.నగరపాలక సంస్థ పరిధిలో 92 మంది ఉద్యోగులు పారిశుధ్య విభాగంలో పనిచేస్తుండగా 1100 మంది వరకు ఔట్ సో ర్సింగ్ కింద పనిచేస్తున్నారు. ప్రతి డివిజన్ ఒక జవాను, జవాను కింద 11 నుంచి 15 మంది వరకు పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. జవాన్లపైన



సానిటరీ ఇన్స్పెక్టర్లు పని చేస్తున్నారు. అయితే ఒకరిపై ఒకరి నియంత్రణ కొరవడడంతో పారిశుధ్య విభాగం అస్త వ్యస్తంగా మారి నగరంలో పారిశుధ్యం పడకేసింది. మొన్నటి వరకు పాలకవర్గం ఉండగా ఆయా డివిజన్ల పరిధిలో కార్పొరేటర్లు తమ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రయత్నించేవారు. ఇప్పుడు డివిజన్ల వారీగా ని యమించిన అధికారులు ఇతర వి భాగాలకు చెందినవారు కావడం, వారు త మ తమ శాఖల్లో తలమునకలై ఉంటుండడంతో డివిజన్లలో పారిశుధ్య పనులు పర్య వేక్షించేవారు కరువయ్యారు. జవాన్లు ఉదయం 7 గంటల నుంచి కార్మికులు పని దిగే వరకు నాలుగు పర్యాయాలు అటెండెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ అటెండెన్స్ విధానానికి జవాన్లు స్వస్తి పలికి కొన్ని చోట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పారిశు ధ్య ఆటో నిర్వాహకుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫి ర్యాదులు అందుకున్నాయి. కార్మి కులు ఇదేమని అడిగితే ఉద్యోగాల నుండి తీసివేస్తూ భయ భ్రాంతులను సృష్టిస్తున్నారు. నె ల రోజుల క్రితం ముగ్గురు కార్మికులను తొలగించగా బీఆర్టీయూ కార్మిక సం ఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. మీరు ఆందోళన చేస్తున్నా రు కనుక మిమ్ములను తీసుకోమని అధికారులు హెచ్చరిస్తుండడంతో కార్మికులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. గతం లో సానిటేషన్ విభాగం ఆ శాఖ పరిధి అధికారుల చేతిలో ఉండేది. గత కమిషనర్ ఔట్ సోర్సింగ్ విభాగానికి చెందిన ఒక అధికారికి అప్పజెప్పి ఫుల్ పవర్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఆయన కిందే సానిటేషన్ విభాగం ఉంది. డీజిల్ కూపన్ల జారీ నుండి పారిశుధ్య విభాగాన్ని ఆయనే పర్యవేక్షిస్తుంటారు. కొందరు జవాన్లు డబ్బులు వసూలు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆ అధికారిని తప్పుదోవ పట్టిస్తుండడంతో పారిశుధ్యం పడకేసింది.

పారిశుధ్య విభాగంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు ఎన్విరాన్మెంట్ ఏఈ స్వామిదే బాధ్యత. తొలగించిన పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకుని ఈ విభాగాన్ని చక్కదిద్దాలి. పారిశుధ్య విభాగంలో కార్మికుల సమస్యలను పరిష్కరించి తొలగించినవారిని విధుల్లోకి తీసుకోకుంటే సమ్మెబాట పట్టవలసి ఉంటుంది.

# తాట తీస్తున్న ఈగల్ టీమ్...

హైదరాబాద్, జూలై 15,

వ్యసనం అనేది ఏడూళ్ల ప్రయాణం లాంటిదని వెనకటికి పెద్దలు చెప్పేవారు. అది ఎంత నిజమో మరోసారి తేలింది. భాయ్ బచ్చ ఆగయా అని పోలీసులు మెసేజ్ చేయడమే ఆలస్యం.. 14 మంది దాకా వచ్చారు. వారిలో ఐటీ ఉద్యోగులు ఉన్నారు. విద్యార్థులు ఉన్నారు. ప్రాపర్టీ మేనేజర్లు కూడా ఉన్నారు. వీరందరిలో నాలుగు సంవత్సరాల కొడుకు ఉన్న జంట కూడా వచ్చింది.



వీరంతా వచ్చింది వారి కేసుల పరిష్కారానికో.. ఇంకోదానికో కాదు.. సమాజం అత్యంత హేయంగా భావించే ఓ పదార్థం కోసం.. అలా పదార్థం కోసం వచ్చి చిక్కిపోయారు. పోలీసుల చేతిలో అడ్డంగా బుక్కయ్యారు..తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికి ప్రభుత్వం అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటున్నది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో అక్రమాలు.. ఆక్రమణలు.. అతిక్రమణలు జరగకుండా హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చింది. ఆక్రమణలకు గురైన చెరువులకు జీవం పోస్తోంది. ఇదే క్రమంలో మత్తు పదార్థాలకు బానిసలై తెలంగాణ ప్రజలు ఆగం కావద్దు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చారు. ఈగల్ అనేది తెలంగాణ పోలీసింగ్లో ఒక ప్రత్యేకమైన విభాగం. ఈ విభాగం మఫ్టీ లో పనిచేస్తుంది. మామూలుగా అయితే హైదరాబాద్ నగరంలో పబ్ లు, క్లబ్ లు, రెస్టారెంట్లపై పోలీసులు తరచూ దాడులు చేస్తుంటారు. మత్తు పదార్థాలు స్వీకరించే వారిపై నిఘా పెడతారు. వారికి పరీక్షలు నిర్వహించి అదుపులోకి తీసుకుంటారు. ఆ తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి డి అడిక్షన్ సెంటర్ కు పంపిస్తారు. మత్తు పదార్థాలు తీసుకున్నారని సమాచారం అందినప్పుడు మాత్రమే పోలీసులు రంగంలోకి దిగుతారు. అయితే రేవంత్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈగల్ అనే వ్యవస్థ ఇందుకు పూర్తి భిన్నమైనది. మత్తు పదార్థాల మూలాలను దెబ్బ కొట్టడానికి ఈ వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రభుత్వ ఆశయాల మేరకు ఈ విభాగం పని చేస్తోంది. ముఖ్యంగా మత్తు పదార్థాలను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపుతోంది. వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నది. విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం సేకరించి.. మత్తు పదార్థాల మూలాలను పెకిలించే ప్రయత్నం చేస్తున్నది. అందువల్లే హైదరాబాదులో మత్తు పదార్థాలు ఒక పట్లగా ఇప్పుడు లభ్యం కావడం లేదు. మత్తు పదార్థాల రాకను ప్రభుత్వం తొక్కి పెట్టిన నేపథ్యంలో.. వేరే మార్గాల వైపు అక్రమార్కులు చూస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ ప్రయత్నాలను కూడా తొక్కి పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. హైదరాబాద్ నగరంలో భిన్న వర్గాల ప్రజలు ఉంటారు. భిన్న వ్యాపారాలు కూడా సాగుతుంటాయి. అయితే కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం.. విపరీతమైన మత్తు కోసం చట్ట విరుద్ధమైన పదార్థాలను స్వీకరిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఈగల్ అనే వ్యవస్థను తెరపైకి తీసుకురావడం వల్ల వీరికి మత్తు పదార్థాల రాక ఆగిపోయింది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నవారికి పోలీసులు మరోసారి షాక్ ఇచ్చారు. హైదరాబాదులో మత్తు పదార్థాల వినియోగదారులను పక్కా స్కెచ్ తో ఈగల్ సభ్యులు పట్టుకున్నారు. ఇటీవల ఈగల్ సభ్యులు నిర్వహించిన ఓ ఆపరేషన్లో సందీప్ అనే మత్తు పదార్థాల డీలర్ అరెస్ట్ అయ్యాడు. అతని ఫోన్లో ఉన్న 100 మందికి పోలీసులు భాయ్ బచ్చ ఆగయా అనే పేరుతో మెసేజ్ చేశారు. దీంతో రెండు గంటల్లో 14 మంది పోలీసులు చెప్పిన లొకేషన్ కు వచ్చారు. ఇందులో భిన్న వర్గాల ప్రజలు ఉన్నారు. ఓ జంట తమ నాలుగు సంవత్సరాల కుమారుడితో పోలీసులు చెప్పిన లొకేషన్ కు రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. పోలీసులు నిర్వహించిన పరీక్షలలో వారందరూ మత్తు పదార్థాలు తీసుకున్నట్టు తేలింది. దీంతో వారందరినీ డి అడిక్షన్ సెంటర్ కు తరలించారు. ఇటీవల ఈగల్ ప్రత్యేకమైన ఆపరేషన్ చేపట్టింది. ఇందులో సందీప్ అనే డీలర్ దొరికిపోయాడు. అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించడం మొదలుపెట్టారు. తద్వారా అతడు చెప్పిన వివరాల ఆధారంగా మత్తు పదార్థాలు విక్రయించే వ్యక్తులపైన ఉక్కు పాదం మోపుతున్నారు. అంతేకాదు మత్తు పదార్థాలు కొనుగోలు చేసే వారిపై కూడా కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. దీంతో ఈగల్ అంటే హడల్ ఏర్పడింది. ముఖ్యమంత్రి రేవంత్ తీసుకువచ్చిన ఈ వ్యవస్థ పట్ల ప్రజలకు సదాభిప్రాయం కలుగుతోంది

# కుయ్యో..మొర్రో అంటున్న కెనడా, బ్రెజిల్



న్యూఢిల్లీ, జూలై 15,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున?న విధానాలు ఇటు అమెరికన్లతోపాటు అటు ప్రపంచ దేశాలకు నచ్చడం లేదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తీసుకుంటన్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. వాణిజ్యం విషయంలో విధిస్తున్న టారిఫ్లతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపుతోంది. తమకు అనుకూలంగా లేని, తమ మాట వినని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తున్నారు. తాజాగా బ్రెజిల్, కెనడాపై టారిఫ్ మోత మోగించాడు. కెనడాపై 35 శాతం సుంకం, ఇతర వాణిజ్య భాగస్వాములపై 15-20 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం కెనడాతో వాణిజ్య ఒత్తిడిని పెంచింది. ఇక బ్రిక్స్ సమావేశం, ప్రత్యేక కూటమి నేపథ్యంలో బ్రెజిల్పైనా 50 శాతం సుంకాలు విధించారు. దీంతో బ్రెజిల్లో అమెరికాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 35 శాతం సుంకం విధించనున్నట్లు ట్రూత్ సోషల్ ప్లాట్ఫామ్లో ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ సుంకం గతంలో విధించిన 25 శాతం సుంకం కంటే అధికం. కెనడా ప్రతీకార సుంకాలు విధిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఫెంటనిల్ డ్రగ్ దిగుమతులను నియంత్రించడంలో కెనడా విఫలమైందని, అమెరికా వాణిజ్య లోటును పెంచే వాణిజ్య విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఈ సుంకం కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. కెనడా ఎగుమతులలో 75 శాతం అమెరికాకు వెళ్తుంది. ట్రంప్ ఈ చర్య వాణిజ్య ఒప్పందాలను ఒత్తిడి చేయడానికి, ఫెంటనిల్ వంటి సమస్యలపై కెనడా నుంచి సహకారం రాబట్టడానికి ఒక వ్యూహంగా కనిపిస్తుంది. ఇక బ్రెజిల్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. దీంతో సావో పాలోలోని పాలిస్టా అవెన్యూలో వేలాది మంది నిరసనకారులు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, నినాదాలతో ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ విధానాలను ప్రజల శత్రుత్వంగా అభివర్ణించిన నిరసనకారులు, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో విచారణకు సంబంధించి ట్రంప్ టారిఫ్లను రాజకీయ ఒత్తిడిగా భావిస్తున్నారు. 50 శాతం సుంకం బ్రెజిల్ ఎగుమతులను, ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ నిరసనలు ట్రంప్ వాణిజ్య విధానాలు కేవలం ఆర్థిక చర్యలు మాత్రమే కాక, రాజకీయ ఒత్తిడి సాధనంగా కూడా పనిచేస్తున్నాయని భావిస్తున్నారు. కెనడా ఇప్పటికే అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించింది. ట్రంప్ హెచ్చరికల ప్రకారం, కెనడా మరిన్ని సుంకాలు విధిస్తే, అమెరికా టారిఫ్లు మరింత పెరుగుతాయి. బ్రెజిల్ కూడా ప్రతీకార సుంకాలను పరిశీలిస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో అస్థిరతను పెంచనుంది. ఈ టారిఫ్లతో అమెరికా వినియోగదారులకు వస్తువుల ధరలు పెరగడం, ఆటోమొబైల్, ఉక్కు, అల్యూమినియం వంటి పరిశ్రమలపై ప్రభావం పడనుంది. ఇది వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది.

## కొండా సుస్మిత ఎంట్రీపై ఉత్కంఠ

వరంగల్, జూలై 15

కొండా దంపతుల ఎపిసోడ్తో వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు హాట్ హాట్గా మారాయి. సురేఖ, మురళి



దంపతుల కుమార్తె కొండా సుష్మితా పటేల్ పొలిటికల్ ఎంట్రీ కూడా చర్చకు దారి తీసింది. గత కొంతకాలంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న సుష్మితా ఇటీవల తన సోషల్ మీడియాలో 'పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి' అని పేర్కొనడం చర్చకు దారితీసింది. ఇది వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలు సృష్టిస్తోంది. కొండా దంపతుల రాజకీయ వారసురాలిగా సుష్మితను రంగంలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా ఆమె పేరు వినిపించింది, పరకాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే చివరి నిమిషంలో ఆ సీటును రేవూరికి కేటాయించడంతో ఆమె వెనక్కి తగ్గింది. వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు చెలరేగుతున్న సమయంలో కొండా సుష్మితా పటేల్ తన ఇన్స్టాగ్రామ్ బయోను 'పరకాల ఆస్పిరెంట్' (పరకాల టికెట్ ఆశిస్తున్నాను) అని అప్డేట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మె?దలైంది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొండా దంపతులపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇది వరకే వివరణ ఇచ్చిన కొండా మురళీ తాజాగా.. ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్తో భేటీ లిఖితపూర్వకంగా వివరణ అందజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ కూతురి రాజకీయ ఎంట్రీపై కొండా దంపతులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తమ కూతురు ఆలోచనను తాము కాదనలేమని అన్నారు. తనలో ప్రవహించేది తమ రక్తం కాబట్టి.. వారసత్వం కొనసాగుతుందని అన్నారు. తన రాజకీయ భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. అయితే, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో దానికి కట్టుబడి ఉంటామని ఆమె తెలిపారు. మరోవైపు కొండా మురళి మాత్రం కొంత భిన్నంగా స్పందించారు. తన కూతురు ఎక్కడి నుంచి పోటీ చేయడం లేదని చెప్పారు. ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోలా ఉంటుందని.. తన కూతురు తొందరపడి అన్నదో.. ఆలోచించి అన్నదో తనకైతే తెలియదని అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం వరంగల్ పొలిటిక్స్లో హాట్ టాఫిక్గా మారాయి. ఆమె పొలిటికల్ ఎంట్రీపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## రామకృష్ణాపూర్: పాత కక్ష్యలతో ఒకరిపై హత్యాయత్నం

రామకృష్ణాపూర్: జూలై 15

పాత కక్ష్యలతో ఒకరిపై హత్యాయత్నంరామకృష్ణాపూర్




కొత్త తిమ్మాపూర్ కు చెందిన కొమ్ము సంతోష్ పై అదే గ్రామానికి చెందిన దుర్గం వెంకటేష్ అతని తండ్రి, తల్లి హత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్సై జి రాజశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం సంతోష్ కు దుర్గం వెంకటేష్ కు గతంలో ట్రాక్టర్ల విషయంలో చాలా సార్లు గొడవలు జరిగాయి. ఈ క్రమంలో వెంకటేష్ తండ్రి రాయపోషం, తల్లి శారదలు కత్తితో దాడి చేశారు

## వాహనాల సోదాల్లో దొరికిపోయిన ఆరుగురు దొంగలు

మహబూబాబాద్ జూలై 15

వాహనాల తనిఖీలో ఆరుగురు దొంగలు పోలీసులకు పట్టుబడ్డారు. బయ్యారం మెయిన్ రోడ్డు పై వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిని విచారించగా వివిధ ప్రాంతాలలో దొంగతనాలు చేసినట్టు నేరాన్ని అంగీకరించారు.

# ఆ ఎనిమిది సంగతి అంతేనా.......45కు చేరిన మృతులు

మెదక్ జూలై 15,

సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో మృతుల సంఖ్య నలభై ఐదుకు చేరింది. చికిత్స పొందుతున్న వారు ఇంకా మరణిస్తూనే ఉన్నారు. గత నెల 30వ తేదీన సిగాచీ రసాయన పరిశ్రమలో ప్రమాదం జరిగింది. సహాయక చర్యలు పూర్తిగా నిలిపివేశారు. కర్మాగారాన్ని కూడా మూడు నెలల పాటు మూసివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. అయితే ఎనిమిది మంది కార్మికుల జాడ మాత్రం ఇంత వరకూ దొరకలేదు. ప్రమాదం జరిగి దాదాపు పదిహేను రోజులు దాటుతున్నప్పటికీ ప్రమాదం సమయంలో కంపెనీలో పనిచేస్తున్న ఎనిమిది మంది దొరకకపోవడంతో వారు కుటుంబ సభ్యులు కూడా ఆశలు వదులుకుని వారి సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. జాడ తెలియని ఆ ఎనిమిది మంది కాలి బూడిదయిపోయి ఉంటారని, అందుకే కనీసం శరీరభాగాలు కూడా దొరకడం లేదని అధికారులు చెబుతున్నారు. తప్పిపోయిన వారిని రాహుల్, రవి, వెంకటేవ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీలుగా గుర్తించారు. కానీ చివరి చూపు కూడా దక్కకుండా, కనీసం వారి అస్థికలను కూడా నిమజ్జనం చేయడానికి లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. పది హేను రోజులు దాటుతుండటంతో సహాయక కార్యక్రమాలను నిలిపేస్తున్నట్లు ప్రకటించారు. ఏదైనా సమాచారం అందితే తాము మళ్లీ పిలుస్తామని ఎనిమిది మంది కి సంబంధించిన కుటుంబ సభ్యులను వారి స్వస్థలాలకు పంపించి వేశారు. మళ్లీ లక్షకు చేరువలో బంగారం మరొకరు మరణించడంతో... కాగా పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరొక కార్మికుడు మరణించాడు. పశ్చిమబెంగాల్ కు చెందిన తరపాడుతుడు అనే కార్మికుడు మదీనాగూడలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో మరణించిన వారి సంఖ్య నలభై ఐదుకు చేరింది. అక్కడ లభించిన మానవ శరీర భాగాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం పంపినా అందులో కూడా తేలలేదు. దాదాపు 70 వరకూ నమూనాలను సేకరించి పంపారు. ఈ మొత్తం వ్యవహారంపై ఆచూకీ దొరకని మృతుల కుటుంబ సభ్యుల వాదన మరోలా ఉంది. మృతదేహాల వెలికితీతలో మొదటి నుంచి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. సాధ్యమైనంత వేగంగా శిథిలాల తొలగింపు చేయాల్సి ఉండగా, నెమ్మదిగా తొలగింపు ప్రక్రియ జరగడంతో మృతదేహాల గుర్తింపు కష్టమవ్వడంతోపాటు, మాంసపు ముద్దలుగా విడిపోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పది రోజులైనా ఆచూకీ లభించకపోవడంతో ఇప్పుడు మావల్ల కాదంటూ చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంలో మృతుల ఆచూకీ లభించలేదని సర్టిఫికేట్ ఇవ్వమని వారి కుటుంబ సభ్యులు అడిగినా పట్టించుకోవడంలేదు. మేము నిర్ధారించము, మూడు నెలల తరువాత రండి అప్పుడు చూద్దామంటూ తేల్చిచెప్పడం దిక్కుతోచని స్దితిలో ఆచూకీ దొరకని 8 మందికి చెందిన కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా వెనుదిరిగి తమ సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. సిగాచీ యాజమాన్యం ఘటనా స్ధలానికి చేరుకోలేదు. డబ్బుతో ఏదైనా సాధ్యమే అన్నట్లుగా యాజమాన్యం తీరు కనిపిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిహారం ప్రకటించాం. మృతదేహాల కోసం ఆలోచించాల్సిన పనేలేదు అన్నట్లుగా వ్యవహరించిందనే ఆరోపణలు వెల్లుతెత్తున్నాయి. ఐదు నెలల క్రితమే పెళ్లైన ఉప్పల్ కు చెందిన అఖిల్ ఫ్యాకర్టీలోకి వచ్చినట్లు భార్యకు మెసేజ్ పెట్టిన పదినిమిషాల్లోనే బ్లాస్ట్ జరిగింది. తండ్రికి ఏకైక ఆధారంగా ఉన్న జస్టిన్ ఇక తిరిగి రాడని తెలిసిన తండ్రి దిక్కుతోచని స్దితిలో బోరున విలపిస్తున్నాడు. శ్రీకాకుళం నుంచి ఉపాధి కోసం వచ్చిన వెంకటేష్ పరిస్దితి మరింత దయనీయం. తండ్రిని కంటికి రెప్పలా కాపాడుకునే వెంకటేష్ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడనే వార్త టివిలో చూసి నిర్ఘాంతపోయారు. సిగాచీ వద్దకు వచ్చిన తండ్రి, కాళ్లరిగేలా తిరిగి , బిడ్డకోసం చూసిన ఎదురు చూపులు ఇంకా సిగాచీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తునే ఉన్నాయి. నా బిడ్డ ఎముకలైనా ఇవ్వండయ్యా అని వేడుకున్నా ఆలకించేవారు లేరు. కాగా నలుగురు సభ్యులతో పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక సమర్పించడానికి ఇంకా పదిహేను రోజులు మాత్రమే సయం ఉంది. మరి కమిటీ నివేదికలో ప్రమాదానికి గల కారణం తెలుస్తుందా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

# సొంత జిల్లాకు మంత్రి దూరం..పాపం ..వివేక్

అదిలాబాద్, జూలై 15,

రాష్ట్ర మంత్రి అంటే రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లిరావచ్చు.. కానీ, ఓ మంత్రి మాత్రం తన సొంత పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో మాత్రం కాలు పెట్టలేకపోతున్నారు. కాదు.. కాదు.. కాలు పెట్టనివ్వడం లేదు. మంత్రి మా నియోజకవర్గంలోకి రావొద్దంటూ సొంత పార్టీ నేతలే హెచ్చరించడంతో మంత్రి అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇటీవలే కొత్తగా మంత్రి వర్గంలోకి వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్‌స్వామికి సొంత పార్టీ కాంగ్రెస్‌లో, పైగా సొంత జిల్లాలోనే తలనొప్పులు తప్పడం లేదు. ఎన్నికల వరకు వేరే పార్టీలో ఉన్న వివేక్ వెంకట్ స్వామి ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆయన వచ్చీ రావడంతోనే తనకు, తన అన్న వినోద్ కు టిక్కెట్టు సాధించుకున్నారు. అంతేకాకుండా, తన కొడుకు వంశీకి సైతం పెద్దపల్లి ఎంపీ టిక్కెట్టు సాధించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీలుగా తండ్రీకొడుకు గెలుపొందారు. ఇదంతా ఒక్కెత్తు కాగా, మరో బంపర్ ఆఫర్ కొట్టేశారు. కొద్ది రోజుల కిందట జరిగిన మంత్రి వర్గ విస్తరణలో మంత్రి కూడా అయ్యారు. అయితే, ఇన్ని రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఆశపెట్టుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావ్ అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తాను ఎన్నో ఏండ్లుగా పార్టీని పట్టుకుని ఉంటున్నానని, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సైతం ఆయన పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నానని, తనపై ఎన్నో కేసులు కూడా నమోదు అయినా, వాటన్నింటిని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేశానని ప్రేంసాగర్ రావ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ లో నిర్వహించిన భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను సైతం విజయవంతం చేయడంలో ప్రేమ్ సాగర్ రావ్ కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ అధిష్టానం ఏం ఆలోచించిదో ఏమో కానీ... ప్రేమ్ సాగర్ రావ్ ను కాదని వివేక్ కు మంత్రి పదవి కట్టబెట్టింది. దీంతో అటు ప్రేం సాగర్ రావ్, ఆయన అనుచరవర్గం ఇప్పుడు వివేక్ అంటే మండి పడుతున్నారు. తాము ఎన్నో ఏండ్లుగా కష్టపడి పార్టీని కాపాడుకుంటూ వస్తే కేసులకు భయపడకుండా, ఒత్తిళ్లకు తలొగ్గకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే.. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వివేక్ ను మంత్రి చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లో ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి మంత్రి పదవి గురించి నిలదీశారు. పార్టీ కోసం కష్టపడ్డది తామైతే ఫలితం దక్కింది మరొకరికి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు చీఫ్ విప్ పదవి ఇవ్వాలని అధిష్టానం భావించింది కానీ ఆ ఆఫర్ ను ప్రేమ్ సాగర్ రావ్ తిరస్కరించారు. తనకు మంత్రి పదవి తప్ప వేరే ఏం వద్దంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు. దీంతో తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆయనను కలిసి బుజ్జగించి.. మరో మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ తమ నేతకు అన్యాయం చేసిందని ఆగ్రహంతో ఉన్న ప్రేమ్ సాగర్ రావ్ అనుచరులు తమ నేతకు దక్కాల్సిన మంత్రి పదవి గద్దలా తన్నుకుపోయిన గడ్డం వివేక్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో తన కొడుకు వంశీకృష్ణను గెలిపిస్తే ప్రేంసాగర్ రావ్ మంత్రి పదవికి తాను అడ్డురానని చెప్పిన వివేక్.. తీరా మంత్రి కావడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రేంసాగర్ రావ్ ఆయన అనుచరవర్గం తమ నియోజకవర్గంలో అడ్డుపెట్టొద్దని ఏకంగా మంత్రి వివేక్ కే అల్టిమేటం జారీ చేశారు. ఒకవేళ మంత్రి మంచిర్యాల వస్తే గొడవలు తప్పవని, ఆయనను మంచిర్యాల అడుగుపెట్టనీయమని ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ సైతం నా నియోజకవర్గంలో నేనే రాజు.. నేనే మంత్రి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారికి న్యాయం చేసేలా తాను ముందుంటానన్నారు. దీంతో మంత్రి వివేక్ సైతం ఆయన నియోజకవర్గంలో ఎందుకైనా మంచిదని, ఆ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాలలో అడుగుపెట్టకుండా మంత్రి వివేక్ సైతం జాగ్రత్త పడుతున్నారు. మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు సైతం ఇందారం మీదుగా చెన్నూరు నుంచి అటు వైపుగా మందమర్రి వెళ్లిన మంత్రి మంచిర్యాలలో తన నివాసానికి వెళ్ళి హైదరాబాద్ కు వెళ్ళిపోయారు. ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరుల హెచ్చరికల వల్ల.. పార్టీ పెద్దలను సైతం నొప్పించడం ఇష్టంలేక మంత్రి వివేక్ వెంకటస్వామి మంచిర్యాల నియోజకవర్గానికి రావడం లేదు. తన నియోజకవర్గ అభివృద్ధి ఆగకుండా చూసుకుంటున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరులు మంత్రిని మాత్రం నియోజకవర్గంలో అడుగుపెట్టనిచ్చేది లేదని భీష్మించుకున్నారు.



ఆదివారం మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహా ముగ్గురు మంత్రులు జిల్లా ఇన్చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించి.. మంచిర్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి సహా, ముగ్గురు మంత్రులు తన సొంత జిల్లాకు వచ్చినప్పటికీ ఈ కార్యక్రమానికి సైతం మంత్రి వివేక్ హాజరుకాలేదు. ఇదే సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అటూ మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి సహా ముగ్గురు మంత్రుల పర్యటన ఉంటే వివేక్ వెంకటస్వామి మాత్రం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించడం అంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే మరో మంత్రి వర్గ విస్తరణలో ప్రేమ్ సాగర్ రావ్ కు అధిష్టానం అవకాశం కల్పిస్తుందా...? మరి రానున్న రోజుల్లో మంత్రిగా వివేక్ ఎప్పుడైనా మంచిర్యాల నియోజకవర్గంలో అడుగు పెడతారా.. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారా..? అంటే మరికొద్ది రోజులు వేచి చూడాలి. ఈ విషయం ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## జేఎన్టీయూలో 60 లక్షల ప్యాకేజీ

అనంతపురం, జూలై 15

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ)లో బీటెక్ చివరి ఏడాది చదువుతోన్న విద్యార్థి జాక్ పాట్ కొట్టాడు. అతడికి రూ.60 లక్షల ప్యాకేజీతో అద్భుతమైన ఆఫర్ వచ్చింది. ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ అతడికి నెలకు రూ.2 లక్షల ఉపకార వేతనంతో పాటు, అదనంగా రూ.60 లక్షల వేతన ప్యాకేజీని ఆఫర్ చేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువకుడు తన ప్రతిభతో ఈ ఘనత సాధించాడు. వివరాల్లోకి వెళ్తే.. ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ అండ్ ఫైనాన్షియల్ ట్రేడింగ్ కంపెనీ 'డీఈ షా' క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించింది. ఒక్క ఉద్యోగం కోసం కంప్యూటర్ సైన్స్, ఏఐఎంఎల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాల నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. అనేక పరీక్షల తరువాత, ఖమ్మంకి చెందిన విద్యార్థి షేక్ సోహెల్ ఫైనల్ ఇంటర్వ్యూలో విజేతగా నిలిచాడు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఐఐటీ)ల్లో చదివే విద్యార్థులకే కంపెనీలు అధిక ప్యాకేజీలు ఆఫర్లు చేస్తున్న సంగతి తెలిసిందేతనకు ఎంత పరిజ్ఞానం ఉందనే దానికంటే, సమస్యను పరిష్కరించిన విధానం డీఈ షా కంపెనీ ప్రతినిధులను ఆకట్టుకుందని సోహెల్ తెలిపాడు. 'ఇచ్చిన 30 నిమిషాల్లోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, అందరికన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకున్నాను' అని సోహెల్ చెప్పాడు. ఉన్నత చదువులతో మంచి ఉద్యోగం సాధించాలనే తన కలకు రెక్కలు ఇచ్చి.. ఎగిరేలా స్ఫూర్తినిచ్చింది హైదరాబాదే అని సోహెల్ ఆనందం వ్యక్తం చేశాడు. ఖమ్మం జిల్లాకు చెందిన సోహెల్.. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న కుటుంబం నుంచి వచ్చాడు. ఆరేళ్ల క్రితం తన తండ్రి బడేమియా అనారోగ్యంతో చనిపోయాడని.. అప్పటి నుంచి తల్లి చాన్‌బాను అన్నీ తానై చూసుకుందని చెప్పాడు. తన విజయానికి ఆమె మద్దతు ఎంతో ఉందని సోహెల్ తెలిపాడు. సోహెల్ ప్రస్తుతం బీటెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) చివరి ఏడాది చదువుతున్నాడు. భారీ ప్యాకేజీతో ఉద్యోగం పొందిన సోహెల్‌కు జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఐఐటీ బాంబే విద్యార్థులకు భారీ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తుంటాయి.కాగా, గతేడాది కూడా జేఎన్‌టీయూకు చెందిన విద్యార్థినికి డీఈ షా రూ.52 లక్షల ప్యాకేజీ ఆఫర్ చేసింది. గత ఫిబ్రవరిలో ఒక్క ఉద్యోగం కోసం డీఈ షా క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించగా.. వంద మందికిపైగా హాజరయ్యారు. వీరిలో చల్లా సాయికృతి అనే అమ్మాయిని గోల్డెన్ ఆఫర్ వరించింది. మూడు రౌండ్ల అనంతరం సాయికృతిని ఎంపిక చేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఆమె.. అక్క స్ఫూర్తితో సాఫ్ట్‌వేర్ రంగంలోకి వెళ్లాలని నిర్ణయించుకుంది.

## కంటోన్మెంట్ లో 35 వేల వోట్ల తొలగింపు బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

సికింద్రాబాద్ జూలై 15

కంటోన్మెంట్ లో 35వేల మంది ఓటు హక్కును తొలగించడం జరిగిందని దీనిని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పట్టించుకోవడం లేదని బీ ఆర్ ఎస్ అధికార ప్రతినిధి క్రిశాంక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేత హసీన్ చేపట్టిన నిరసన దీక్షలో ముఖ్య అతిథిగా క్రిశాంక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని గెలిచిన శ్రీ గణేష్, ఈటల రాజేందర్ లు బోర్డు ఎన్నికల్లో 35వేల మంది ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఆ విషయం ఆ ఓటర్లకు కూడా కంటోన్మెంట్ అదికారులు తెలియచేయలేదని ఆరోపించారు. కేంద్రం నుండి 750కోట్ల నిధులు తీసుకు వస్తానని అప్పటి బీజేపీ రాష్ట్రధ్యక్షుడు ఇప్పటి కేంద్ర మంత్రి బండి సంజాయ్ ప్రజలకు ప్రమాణం చేసారని తెలిపారు. వాటిని తీసుకురాకపోగా కంటోన్మెంట్ భూములను తీసుకొని బదులుగా ఇచ్చిన 300కోట్లు మేము తెచ్చామంటే మేము తెచ్చామని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు జబ్బలు చరుచుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటి కోసం పదేళ్లలో ఉన్న కేంద్ర మంత్రులను అప్పటి మంత్రి కేటీఆర్ కలసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.

## భార్య భర్తల పంచాయతీలో ఇద్దరి దారుణ హత్య

పెద్దపల్లి జూలై 15

భార్యాభర్తల పంచాయతీలో ఇద్దరి దారుణ హత్య చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్ళితే పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లిలో పెద్దమనుషుల పంచాయతీలో దారుణం చోటుచేసుకుంది. భార్య తరఫున బంధువులు భర్త తరఫున బంధువులపై మారణాయుధాలు కత్తులతో దాడులకు దిగారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు దారుణ హత్య కు గురికాగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ కత్తిపోట్లలో ఓదెలకు చెందిన మోటం మల్లేష్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా పెద్దపల్లి మండలం రాఘవాపూర్ కు చెందిన గాండ్ల గణేష్ అనే యువకుడు సైతంలో మృతి చెందాడు. మధునయ్య, మారయ్య అనే వ్యక్తుల పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి రాజాసింగ్

అదిలాబాద్, జూలై 15

బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. హిందుత్వ ఎజెండాతో ఆయన చేసే వ్యాఖ్యలు జాతీయ మీడియాలోనూ మారుమోగుతుంటాయి. ఇక అంతర్జాతీయ టెర్రరిస్టుల నుండి కూడా బెదిరింపులు వస్తున్నాయని రాజాసింగ్ పలుమార్లు చెప్పడం ఆయన ఇమేజ్‌కు నిదర్శనం. అలాంటి రాజాసింగ్ రాజకీయ భవిష్యత్తుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఇటీవలే రాజాసింగ్ పార్టీకి చేసిన రాజీనామాను ఆమోదించారు. ఈ క్రమంలో రాజాసింగ్ రాజకీయ అడుగులు ఎటువైపు అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నెలకొంది. అయితే రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే ఏదో పార్టీలో చేరకతప్పదు. రాజాసింగ్ గోషామహల్ నియోజకవర్గంలో పట్టున్న నేత. బీజేపీ నుంచి ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఇది పార్టీ గుర్తింపుతో కాకుండా, నియోజకవర్గంలో ఆయనకున్న సొంత బలంగానే చూడాలి. రాజాసింగ్ 2009లో టీడీపీ నుండి జీహెచ్ఎంసీలోని మంగళ్‌హాట్‌లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 వరకు అదే పదవిలో ఉన్నారు. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. ఇలా పార్టీ ఏది మారినా తన హిందుత్వ సిద్ధాంతాలను మాత్రం వదులుకోలేదు. ఇదే రాజాసింగ్ బలంగా చెప్పవచ్చు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో చేరేది లేదని ఇప్పటికే రాజాసింగ్ తేల్చి చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఇక బీజేపీలో ఉన్న అంతర్గత గొడవల కారణంగానే బయటకు వచ్చారు. ఇక మిగిలిన చిన్న పార్టీలు వామపక్షాలు, ఎం.ఐ.ఎంలు మాత్రమే. ఈ రెండు పార్టీలు తన హిందుత్వ సిద్ధాంతాలకు ప్రధాన శత్రువులు, కాబట్టి ఆ పార్టీలలో చేరే అవకాశమే లేదు. ఈ క్రమంలో రాజాసింగ్‌కు పార్టీల గుర్తింపు కాకుండా హిందుత్వవాదిగా మంచి గుర్తింపు ఉంది. తన సొంత బలంతో వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కూడా గెలిచే అవకాశాలు లేకపోలేదు. ఇది రాజాసింగ్‌కు ఉన్న మొదటి ఆప్షన్.ఏ పార్టీలో చేరకుండా సొంత పార్టీ పెట్టడం. అయితే ఇది చాలా కష్టమైన పని. ఒక రాజకీయ పార్టీని పెట్టి దాన్ని నడపడం అనేది చాలా కష్టమైన విషయం. పార్టీ పెట్టాలంటే బలమైన సిద్ధాంతం, రాజకీయ వ్యూహం, రాష్ట్ర రాజకీయాల్లో నాయకత్వ శూన్యత, భారీగా నిధులు సేకరించడం, పటిష్టమైన క్యాడర్‌ను తయారు చేసుకోవడం – ఇవి ప్రస్తుత రాజకీయాల్లో సాధ్యమైన పనులు కావు. హిందుత్వ ఎజెండాతో పార్టీ పెట్టాలనుకున్నా, రాష్ట్రంలో ఇప్పటికే బీజేపీ ఆ స్థానంలో ఉండనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో చిన్న పార్టీలు మనుగడ సాధించే పరిస్థితుల్లో లేవు. ఇది రెండో ఆప్షన్‌గా తీసుకోవాలనుకున్నా రాజాసింగ్ వంటి నేతకు చాలా కష్టమైన లక్ష్యంగా చెప్పుకోవచ్చు.బీజేపీలాగా హిందుత్వ సిద్ధాంతంతో నడుస్తున్న శివసేన వంటి జాతీయ పార్టీలో చేరడం మూడో ఆప్షన్. మహారాష్ట్ర పార్టీ అయినప్పటికీ హిందుత్వ వాదంతో ఉండి, బీజేపీకి దూరంగా ఉన్న పార్టీ కావడం వల్ల రాజాసింగ్ ఈ ఆప్షన్‌ను ఎంచుకునే అవకాశం లేకపోలేదు. తెలంగాణలో ఈ పార్టీ లేనప్పటికీ హిందుత్వ వాదంతో హైదరాబాద్ వంటి నగరంలో శివసేనను బలోపేతం చేసే అవకాశం లేకపోలేదు. మహారాష్ట్రలో కూడా ముంబైలోనే శివసేన పార్టీ బలంగా ఉన్న చరిత్ర ఉంది. ఆ తర్వాత క్రమక్రమంగా మహారాష్ట్ర అంతటా వ్యాపించి బలమైన పార్టీగా శివసేన రూపొందింది. ఈ పార్టీలో చేరడం ద్వారా రాజాసింగ్ తన హిందుత్వ భావజాలాన్ని దేశవ్యాప్తంగా వినిపించే అవకాశం లేకపోలేదు. రాజాసింగ్ వంటి నేతలు వస్తే శివసేన పార్టీ తెలంగాణ అధ్యక్షుడు అయ్యే అవకాశం లేకపోలేదు.అసంతృప్తితో రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేయడం, దాన్ని పార్టీ ఆమోదించడం చకాచకా జరిగిపోయాయి. అయితే



గతంలోనూ రాజాసింగ్ పార్టీ లైన్ దాటి చేసిన పరుష వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ ఆయన్ను సస్పెండ్ చేసింది. గత శాసనసభ ఎన్నికల ముందే తిరిగి పార్టీలోకి తీసుకుని గోషామహల్ టికెట్‌ను బీజేపీ రాజాసింగ్‌కు ఇచ్చింది. ఆ ఎన్నికల్లో రాజాసింగ్ గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. తిరిగి ఇదే కథ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతం కావచ్చు. తిరిగి బీజేపీలోనే ఎన్నికల ముందు చేరి గోషామహల్ నుండి పోటీ చేసే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే గోషామహల్‌లో రాజాసింగ్‌ను మించి బలమైన అభ్యర్థి బీజేపీకి దొరికే అవకాశం లేదనే చెప్పాలి. రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదన్న రాజకీయ నానుడి రాజాసింగ్ విషయంలో జరిగవచ్చు.రాజాసింగ్‌కు ఉన్న ఈ నాలుగు ఆప్షన్లలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను బట్టి ఆయన గోషామహల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. తన సైద్ధాంతిక బలం, ఎమ్మెల్యేగా తనకున్న ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుని గోషామహల్‌లో బలమైన నేతగా ఉండటాన్నే రాజాసింగ్ తన ఆప్షన్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. లేదనుకుంటే సైద్ధాంతిక సామీప్యత ఉన్న శివసేన పార్టీలో చేరి గోషామహల్‌లో ఆ పార్టీ గుర్తు మీద పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. అంతేకాకుండా బీజేపీకి పోటీగా హిందుత్వ ఎజెండాను తీసుకెళ్లే శివసేనకు తెలంగాణలో రాజాసింగే నాయకత్వం వహించే అవకాశం ఉంటుంది. ఇక మిగిలిన రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ అమలు చేసే అవకాశాలు చాలా తక్కువ. పార్టీ పెట్టి నడిపించడం అంత తేలిక కాదు. అదే రీతిలో బీజేపీ నుండి విభేదించి మళ్లీ ఆ పార్టీలో చేరే అవకాశాలు తక్కువ. అయితే ఇంతకు ముందు చెప్పినట్లు రాజకీయాల్లో చివరి రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ తీసుకోరని మాత్రం చెప్పలేం. కానీ ఆ అవకాశాలు ప్రస్తుత పరిస్థితిని బట్టి తక్కువనే చెప్పాలి.

## ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

జమ్మలమడుగు జూలై 15

రాష్ట్రంలో మరో దారుణం జరిగింది. కడప జిల్లా జమ్మలమడుగులో ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందింది. ప్రొద్దుటూరులోని ఓ కాలేజీలో ఇంటర్ చదువుతున్న వైష్ణవి.. సోమవారం తన ప్రియుడి లోకేశ్తో కలిసి గండికోటకు వెళ్లింది. తిరిగి యువకుడు ఒక్కడే రావడం సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. గండికోటలో వైష్ణవి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. వైష్ణవి హత్యకు గురైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా గ్రామాల్లో ' వెలుగు' నింపుతాం

### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి.

కమాన్ పూర్ జూలై 15

కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో లైన్స్ క్లబ్ ద్వారా వీధి దీపాలు అందించి గ్రామాల్లో వెలుగు నింపుతున్నామని లయన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బచ్చల ప్రసాద్ కారోబార్ రాచకొండ భీమరాజులకు 50 విద్యుత్ దీపాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్ క్లబ్ ద్వారా ఇప్పటికే జూలపల్లిలో 100 కమాన్ పూర్ గ్రామపంచాయతీకి 100 గుండారంలో 50 విద్యుత్ దీపాలు అందజేయడం జరిగిందని అన్నారు. లయన్ ల ద్వారా మరిన్ని సేవలు చేసేందుకు ముందు వస్తున్నామని అన్నారు. ఆగస్టు 4న రొంపికుంట గ్రామంలో రేకుర్తి కంటి ఆస్పత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లయన్ 320జి కో ఆర్డినేటర్ డాక్టర్ అశోక్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ గిరి రాము, బండ సాయి శంకర్, గాదెబాలు, జబ్బార్ ఖాన్, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజలకు ఆధార్ కార్డులివ్వండి

## గ్రామాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలి

## సామాజిక కార్యకర్త, న్యాయవా ది కర్నె రవి

భద్రాద్రి కొత్తగూడెం జూలై 15

మణుగూరు, అందరికీ ఆధార్ ఓ వరమని, ఆధార్ కార్డ్ తో అన్ని ప్రభుత్వ అందుకోవచ్చని, కానీ మండలంలోని మారుమూ ల గిరిజనులకు మాత్రం అది ఇంకా ఓ శాపంగా మారిందని,సామాజిక కార్యకర్త, న్యాయ వాది కర్నె రవి అన్నారు.ఆధార్ కార్డులు లేని గిరిజనులకు ఆధా ర్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ మంగళవారం ఆయన తహసిల్దార్ అద్దంకి నరేష్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా రవి మాట్లాడుతూ.. మండలం లో మారుమూల ఆది వాసి గ్రా మాలైన ఖమ్మం తోగు, బుగ్గ, బు డుగుల, పెద్దిపల్లి, ఇప్ప ల గుంపు గ్రామాలకు చెందిన గుత్తి కోయ ప్రజల పిల్లలకు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు, లేకపోవడంతో చదువుకు, ఇతర ప్రభుత్వ పథకాలకు ఇప్పటి వరకు దూరంగా ఉన్నారని తెలి పారు. ఓవైపు ఆయా గ్రామాల్లో అధికంగా నిరక్షరాస్యులు ఉన్నా రని, దీంతో వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక నేటి వరకు ఆధార్ కార్డులనుప్రజలుపొందలేదన్నారు.ప్రభుత్వ సంక్షే మపథకాలు పొందాలంటే తప్ప నిసరిగా ఆధార్ కార్డు అవసర మని, మొదటిగా జనన ధ్రువీ కరణ పత్రం అవసరమని, ధ్రువీ కరణ పత్రం లేకపోవడం తో వారికీ ఇప్పటివరకు ఆధార్ కా ర్డులు మంజూరు కాలేదన్నా రు.విద్యార్థులను స్కూల్‌లో వేయాలంటే ఆధార్ తప్పనిసరి, రేషన్ కార్డ్ కావాలంటే ఆధార్ ఉండాలి, అనుకోని ప్రమాదం జరిగితే ఆరోగ్యశ్రీ కింద చికిత్సకి కూడా ఆధారే కీలకం. కానీ ఆధా ర్ గురించి, పథకాల గురించి సరైన అవగాహన లేక గిరిజ నులు వీటన్నిటికీ దూరమైపోయారని పేర్కొన్నారు.

## బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుంటే భూకంపం సృష్టిస్తాం

### హెచ్చరించిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్

ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్ లో నిర్వహించిన ధర్నా లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. తలసాని మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రకటించింది. తప్పుల తడకగా కులగణన లెక్కలు



వున్నాయి. హడావుడిగా అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపారు. 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కోసం కేంద్రంపై ప్రభుత్వం ఒత్తిడి తీసుకురాలేదు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బిసి లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు డిక్లరేషన్ అంటుంది... బిల్లు ఎందుకు ప్రవేశ పెట్టారని ప్రశ్నించారు. 9 వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంటు లో ఆమోదిస్తేనే చట్టబద్ధత వస్తుంది. 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాకే ఎన్నికలు జరపాలి. మేము యాచకులం కాదు... మా హక్కు రిజర్వేషన్ అమలు చేయకుంటే మీ అధికారాన్ని లాక్కుంటామని హెచ్చరించారు.

## తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండిస్తూ నల్ల రిబ్బెనలతో నిరసన

మంచిర్యాల జూలై 15

పట్టణంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద మొన్న తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఖండిస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ నాయకులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అనుచిత వాక్యాలు చేశాడు అని చెప్పి తెలంగాణ



జాగృతి కార్యకర్తలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడాన్ని బీసీ సమాజం పై దాడిగా భావిస్తున్నాం ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం మన సంస్కృతి కాదు మల్లన్న పై దాడికి ఉసిగొలిపిన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత బేషర్టుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం తీన్మార్ మల్లన్న పార్టీ పెడితే మా పప్పులు ఉడకవని అన్న ఉద్దేశంతో దాడికి పాల్పడిందని భావిస్తున్నాం ఇలాంటి ఘటన పునరావృత్తం అయితే కలవకుంట్ల కవిత బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరిస్తున్నాం. తీన్మార్ మల్లన్నకు బీసీ సమాజం అండగా నిరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర బీసీ నాయకుడు గజెల్లి వెంకటయ్య , తుల మధుసూదన్ రావు, శాఖ పురం భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, ఆరెంధుల రాజేశం, వేముల అశోక్, శాఖ పురం కోటేశ్వరరావు, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, నగునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## మంథని బస్టాండ్ లో ప్రయాణికుడి నుండి రూ.50వేల నగదు కొట్టేసిన దొంగ అరెస్ట్

మంథని జూలై 15

మంథని బస్టాండ్ లో సోమవారం విజ్జగిరి బానయ్య అనే ప్రయాణికుడి నుంచి రూ. 50 వేలు నగదును ఒక దొంగ ఎత్తుకెళ్లగా ఆ దొంగను మంథని పోలీసులు చాకచక్యంగా పట్టుకుని మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మంథని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంథని ఎస్సై డాగల రమేష్ మాట్లాడుతూ సోమవారం ఉదయం మల్లె పెల్లి గ్రామానికి చెందిన విజ్జగిరి బానయ్య అనే వ్యక్తి కేడీసీస్ బ్యాంకులో 50వేల రూపాయలను డ్రా చేసుకొని పని నిమిత్తం కరీంనగర్ కు వెళ్లడానికి మంథని బస్టాండ్ కు వచ్చి బస్సు ఎక్కి కూర్చున్నాడని ఆ తర్వాత కండక్టర్ టికెట్ డబ్బులు అడగగానే తన ప్యాంటు జేబులో ఉన్న డబ్బులు తీసి ఇద్దామని చూసేసరికి తన జేబులో ఉన్న డబ్బులు 50 వేల రూపాయలు కనిపించలేదని తను బస్సు ఎక్కే సమయంలో చాలామంది గుంపులుగా ఉన్నారని అట్టి సమయంలో ఎవరో తన డబ్బులను దొంగిలించారని గ్రహించి మంథని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారని తెలిపారు. దానిపై అన్ని విధాలుగా విచారణ చేసిన తాము దొంగతనానికి పాల్పడింది రామగుండం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన కోట రాజయ్య అనే వ్యక్తి అని గుర్తించామన్నారు. ప్రస్తుతం కోట రాజయ్య మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీ ఉంటున్నాడని తెలిపారు.

# 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం

## అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుంది



**బీసీ జాబితా నుండి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తాం**

**తెలంగాణలో కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు వివరిస్తాం**

**12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా?**

**51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటి?**

**బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే**

**అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్**

**బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సూచన**

**రాజకీయాలకు అతీతంగా బనకచర్ల విషయంలో సీఎంకు అండగా ఉంటామని వెల్లడి**

కరీంనగర్ జూలై 15

బీసీల రిజర్వేషన్ల అమలుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణమే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే దక్కేలా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 12 శాతమున్న ముస్లింలకు మాత్రం వందకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమవడం దుర్మార్గమన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం రెండు రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరారు. ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తున్నాం. 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నం.

బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేంద్ర ప్రభుత్వం రేపు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం కాబోతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరుతున్నా. కేంద్రానికి అన్ని రాష్ట్రాలూ సమానమే. ఏ రాష్ట్రానికి అన్యాయం చేయదు. ఇప్పటికే కేంద్రం ఈ విషయాన్ని స్పష్టంగా ప్రకటించాలి. బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా సమిష్టిగా క్రుషి చేద్దాం. ఈ విషయంలో రాష్ట్ర వాదనను సీఎంల మీటింగ్ లో రేవంత్ రెడ్డి గట్టిగా విన్పించాలి.

బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. ప్రభుత్వం వాస్తవాలను కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోంది. అవాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేస్తోంది. కొన్ని బీసీ సంఘాలు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. వైఎస్ హయాంలో ముస్లింలను బీసీల్లో చేర్చి 4 శాతం రిజర్వేషన్లను అమలు చేసింది. ఆ టైంలోనే బీసీ సంఘాలు అడ్డుకుని ఉంటే బీసీలకు అన్యాయం జరిగేది కాదు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇస్తేనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. ఇప్పుడు 10 శాతం ఇస్తామంటున్నారు. ఇది దారుణం.

వాస్తవానికి బీసీ జనాభా రాష్ట్రంలో 51 శాతం ఉంది. సమగ్ర కుటుంబ సర్వేలోనే ఈ విషయాన్ని తేల్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరుతో బీసీల జనాభాను 46 శాతానికి తగ్గించారు. అంటే బీసీల సంఖ్యను 5 శాతం తగ్గించేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు అమలు చేస్తున్నారు. తద్వారా బీసీలకు దక్కే రిజర్వేషన్లు 32 శాతమే. మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అదనంగా ఇస్తున్న రిజర్వేషన్లు 5 శాతమే. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. అట్లాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అందులో ముస్లింలు లబ్ది పొందుతున్నారు. రాష్ట్రంలో 12 శాతం మంది ముస్లింలు ఉంటే... కాంగ్రెస్ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ముస్లింలకు ఇకపై వందకు వంద శాతం రిజర్వేషన్లు పొందబోతున్నారు. బీసీలకు మాత్రం తీవ్రమైన అన్యాయం జరగబోతోంది. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం. అయినా ఆర్డినెన్స్ తీసుకువస్తామని చెప్పడం దుర్మార్గం. ముస్లింలకు వందకు వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పుడు బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీ వర్గాలకు ఎందుకు రిజర్వేషన్లు ఎందుకు కల్పించరు? తక్షణమే బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. 42కు 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి ఆమోదం తెలిపే బాధ్యతను మేం తీసుకుంటాం. లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదు.

బీసీ సంఘాల నాయకులారా... మీ దురాలోచనను, మీ రాజకీయాలను పక్కనపెట్టి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడాలని కోరుతున్నా. గుండెపై చేయి వేసుకుని వాస్తవాలు మాట్లాడాలని కోరుతున్నా. కాంగ్రెస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## ఉరి తీయాల్సింది రేవంత్ రెడ్డిని

### ఆరు ఫీట్లు ఉన్నాడని మూడు ఫీట్లు గురించి మాట్లాడుతున్నాడా

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

హైదరాబాద్ జూలై 15



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాడిందే పాట అన్నట్లు నిన్న మాట్లాడారు. నల్గొండ జిల్లాకు సీఎం వచ్చారు. కాబట్టి జగదీష్ రెడ్డిని తిట్టారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. నిన్న సీఎం పర్యటనను అడ్డుకుంటామని మేము ఎక్కడా చెప్పలేదు. రేవంత్ రెడ్డి మొనగాడు అయితే మమ్మల్ని ఎందుకు హౌస్ అరెస్టులు చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వంత ఊర్లో రైతురుణమాఫీ అయిందో లేదో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఏమైనా ఆరు ఫీట్లు ఉన్నాడని మూడు ఫీట్లు గురించి మాట్లాడుతున్నాడా. జగదీష్ రెడ్డి 30 ఫీట్లు దించుతున్నాడని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. ఉరి తీయాల్సింది రేవంత్ రెడ్డిని. సోడా కలిపినంత ఈజీ కాదు గోదావరి నీళ్లు ఇచ్చుడు అని సీఎం అంటున్నారు. కానీ బిఆర్ఎస్ హయాంలో మేము తుంగతుర్తికి గోదావరి నీళ్లు ఇచ్చాము. తుంగతుర్తి నియోజకవర్గంలో మూడు కొత్త మండలాలు అయితే రెండు మండలాలకు బిల్డింగులు ఎట్లామంజూరు చేశావు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి గోడల మీద రాతలు రాసి గోడలు దూకి రాలేదా...? జగదీశ్ రెడ్డికి గంజి ఉందో బెంజ్ ఉందో నాగారం వచ్చి చూడు రేవంత్ రెడ్డి. నిన్న తుంగతుర్తిలో వైన్స్ షాప్ దొంగను పక్కన కూర్చో పెట్టి ఓటుకు నోటు దొంగ మాట్లాడారు. రేవంత్ రెడ్డి జీవితం క్లబ్బులతో,పబ్బులతో స్టార్ట్ అయింది. జూబ్లీహిల్స్ క్లబ్ లో మెంబర్ గా జాయిన్ అయ్యి రేవంత్ రెడ్డి అందరిని బ్లాక్ మెయిల్ చేశారు. సాగర్ నీళ్లు మాకు రాకుండా ఖమ్మం తీసుకువెళ్తుంటే నీళ్ల మంత్రి ఉత్తమ్ మాట్లాడటంలేదు. దేవాదుల ఎక్కడ ఉందో తెలియనివాడు దేవాదుల నుంచి తుంగతుర్తికి నీళ్లు తెస్తానని అంటున్నారని అన్నారు. పింఛన్లు కట్ చేస్తాము, ఇందిరమ్మ ఇళ్ళు, డ్వాక్రా రుణాలు ఇవ్వమని భయపెట్టి తుంగతుర్తి మీటింగ్ కు ప్రజలను తీసుకువచ్చారు. ప్రభుత్వం మీటింగ్ లో జై కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటివరకు జై తెలంగాణ అని రేవంత్ రెడ్డి అనలేదు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లిఖార్జున ఖర్గే జై తెలంగాణ అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి. కేసీఆర్ తిట్టకపోతే ప్రజలు నన్ను మర్చిపోతారని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. రేవంత్ రెడ్డికి దేవుడు మంచిబుద్ధి ప్రసాదించాలని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్య గౌడ్ ,కంచర్ల భూపాల్ రెడ్డి ,బొల్లం మల్లయ్య యాదవ్ ,బీ ఆర్ ఎస్ నేతలు కృష్ణా రెడ్డి ,ధర్మేందర్ రెడ్డి ,కృష్ణ పాల్గొన్నారు.

## భూముల కబ్జాలకు అనధికార భూముల విక్రయాలకు అక్రమాలకు నాకు ఎటువంటి సంబంధం లేదు: జ్యోతి పెద్దిరెడ్డి

బద్వేలు జూలై 15

ఇటీవల కొంతమంది వ్యక్తులు నా పేరును ఉపయోగించి భూకబ్జా, అనధికార భూముల విక్రయాలు, పలు ఇళ్ల స్థలాల్లో అక్రమాలు చేస్తున్నట్టు తెలిసింది. ఆక్రమిత భూముల్లో పంచాయతీల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది నా కనుసన్నల్లో జరుగుతున్నట్టు ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని పోలీస్, రెవెన్యూ అధికారులు ద్వారా ఆలస్యంగా నా దృష్టికి వచ్చినట్లు బద్వేల్ మండలం గొడుగునూరు గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి జ్యోతి తెలిపారు నేను ఎక్కువగా హైదరాబాద్‌లో ఉండటంతో ఇలాంటివి గుర్తించలేకపోయాను. ఇటీవల అబ్బుసాహెబ్పేట గ్రామం, చింతల చెరువు గ్రామానికి చెందిన కొందరు కొండ భూమిని సాగు చేస్తూ నా పేరు చెబుతున్నారని తెలిసింది. ఇలాంటి కార్యకలాపాలకు నాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తున్నాను. వేరొకరిని నా తమ్ముడిగా చూపిస్తూ, వారి చర్యలకు నన్ను బాధ్యురాలిగా చేస్తూ, కొంతమంది చిన్న చిన్న యూట్యూబ్ ఛానళ్లలో వ్యూస్ కోసం నా మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రకటనల వల్ల నా పరువు, ప్రతిష్ఠలకు భంగం కలుగుతోంది.



ఇకపై నా పేరు మీద కానీ, నాకు సంబంధం ఉన్నట్టు వేరొకరిని నా తమ్ముడిగా చూపిస్తూ పత్రికల్లో లేదా యూట్యూబ్ ఛానళ్లలో 'లాండ్ గ్రాబింగ్' అంటూ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే, తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. నా నిజమైన తమ్ముడు గోడి రవి కుమార్ రెడ్డి ఆయన చాలా కాలంగా పనుల నిమిత్తం బయట జిల్లాలో ఉన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాల వల్ల నా కుటుంబము చాలా బాధ చెందుతుంది.

## 303 కోట్లతో కంటోన్మెంట్ సివరేజి, నాలల అభివృద్ధి ఎంపి ఈటల

సికింద్రాబాద్ జూలై 15

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం జరిగిన కంటోన్మెంట్ బోర్డు మీటింగ్ లో పాల్గొన్నారు. తరువాత ఈటల మాట్లాడుతూ రాజీవ్ రహదారి, నాగపూర్ హైవే ఫ్లైఓవర్ కింద పోయిన భూములకు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. హుస్సేన్ సాగర్ పక్కన ఉండటం వలన కంటోన్మెంట్లో వర్షం వస్తే ఇళ్లల్లో పది అడుగులు నీరు చేరుతుంది, 303 కోట్లతో కంటోన్మెంట్లో ఎక్కడ నీరు నిలవకుండా సివరేజ్, నాలాలతో బయటికి పంపించే విధంగా ఈ డబ్బులు ఖర్చు పెడుతున్నామని అన్నారు. సీతారామపురం ఏరియాలో అనేక కాలనీలు ఉన్నాయి. ఎప్పుడు వరదలు వచ్చినా మొట్టమొదట ముంపుకు గురయ్యే ప్రాంతం. దానికి కూడా శాశ్వత పరిష్కారం చేయబోతున్నాము. మురికి నీళ్లతో దుర్గంధపు వాసనతో రామన్నకుంట ఉంది. దాన్ని వాకింగ్ ట్రాక్ తో పచ్చని చెట్లతో ప్రజలు సెదదిరే విధంగా దాన్ని తీర్చిదిద్దబోతున్నాం. గవర్నమెంట్ దగ్గర కొనుక్కున్న ఫ్లాట్ లను ఇబ్బంది పెట్టొద్దని వాళ్లకు పర్మిషన్లు ఇవ్వాలని డెసిషన్ తీసుకోవడం జరిగిందని అన్నారు. కంటోన్మెంట్ పార్కులు, ఓపెన్ జిమ్ములు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో మంచి ప్రణాళికతో సుందరమైన కంటోన్మెంట్ గా తయారు చేయబోతున్నామని అన్నారు.

## దుర్గమ్మకు సారె సమర్పించిన ఎంపి చిన్ని సతీమణి జానకి లక్ష్మి

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు ఆషాఢమాసోత్సవాలలో భాగంగా టిడిపి పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం సభ్యులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మి సారె సమర్పించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయం నుంచి బయలు దేరి పంజా సెంటర్ నుంచి బ్రాహ్మణ వీధి మీదుగా అమ్మ వారి ఆలయానికి చేరుకొన్న కేశినేని జానకి లక్ష్మికి ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మ వారి దర్శనం కల్పించి, వేద పండితుల ఆశీర్వాదం అనంతరం అమ్మ వారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందజేసారు. కేశినేని జానకిలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా తెలుగు మహిళ సభ్యులతో కలిసి అమ్మవారికి సారె సమర్పించటం ఆనందదగా వుంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషం గా ఉన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ మాధవి, స్టేట్ అంగన్ వాడీ కో–ఆర్డినేటర్ మాధవి, టిడిపి మహిళ నాయకురాలు బంకా నాగమణి, టిడిపి 35వ డివిజన్ అధ్యక్షురాలు బుదాల నందకుమారి, 50వ డివిజన్ అధ్యక్షురాలు కొప్పుల అరుణ పాల్గొన్నారు.

## పేదరికాన్ని రూపుమాపేందుకే పి4: జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్

కడప, జూలై 15(భారత శక్తి) : రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పి4 విధానాన్ని రూపొందించిందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జిల్లాలో పి4 సర్వే నిర్వహణపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆధ్వర్యంలో పి24 నిర్వహణపై రాష్ట్ర సమగ్ర టీమ్ ప్రతినిధి సాయి సాత్విక్ పవర్ పాయింట్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తుది జాబితాను తయారు చేసేందుకు గ్రామ వార్డు సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామసభల నిర్వహణకు 17వ తేదీ లోపు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి.. ఈ నెల 18 నుండి ఆగస్టు 5వ తేదీ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.



అందుకు సంబంధించి మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఈనెల 17, 18వ తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు మేరకు జిల్లాలో ఇప్పటికే జిల్లాలో 78 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ – పి 4 (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్‌నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో జులై 17 నుండి ఆగస్టు 5 లోపల గ్రామసభలను నిర్వహించి తుది జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు.

ఈ సర్వేలో ప్రతి రోజు కీ పర్ఫార్మెన్స్ ఇండికెటర్ నివేదికను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను కూడా ఉన్నత స్థానానికి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు.

కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి రూట్స్, యాప్ ద్వారా వివరాలను సేకరించి దిగ్విజయం చేయాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సీపీవో హాజరతయ్య, డిఆర్డీఏ, డ్వామా పీడీలు రాజ్యలక్ష్మి, ఆది శేషారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, డిపిఓ ఏవో ఖాదర్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం అందించండి: జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



వైయస్సార్ కడప జిల్లా, జులై 15(భారత శక్తి) : పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు..

1)కడప ఇందిరా నగర్ కు చెందిన గౌతమి మా ఇద్దరు పిల్లలు కేంద్రీయ విద్యాలయంలో చదువుకుంటున్నారని, తల్లికి వందనం నగదు జమకాలేదని, మా అర్జీని పరిశీలించి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ వారికి అర్జీ సమర్పించారు.

2)కొండాపురం మండలం ఏటూరు గ్రామానికి చెందిన దీపిక ఇప్పట్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదివేందుకు సీట్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లో అర్జీ సమర్పించారు.

3)ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందిన జయరాజు తమ ఇంటి ముందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు తొలగించకపోవడంతో వృద్ధులు పేరుకుపోయాయని, అధికారులు తగు చర్యలు తీసుకొని మురుగు కాలువ వ్యర్థాలను తొలగించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులను అణిచివేసేందుకే చట్టాలు

ములుగు జిల్లా ప్రతినిధి, జులై 15 (భారత శక్తి) : ఆదివాసీలను అణిచివేసే కుట్రలో భాగంగా అడవులను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే ప్రభుత్వ విధానాలను ఖండించాలని ఏఐకెఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ప్రసాదన్న అన్నారు. 2023 అటవీ సంరక్షణ సవరణ చట్టం రద్దుకై పోరాడాలన్నారు. దేశవ్యాప్తంగా ఆదివాసీ తెగ లను



అణచివేసి అక్కడి ఖనిజ సంపదను లూటీ చేయడానికి ప్రకృతి వనరులను నాశనం చేసి దేశ పర్యావరణాన్ని దెబ్బ తీసేందుకు కుట్రలో భాగంగా చట్టాలకు సవరణ చేశారని ఆరోపించారు. సోమ వారం ములుగులో జరిగిన తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా మహాసభలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ సభలో 2023లో ఆమోదించిన అటవీ సంరక్షణ సవరణ, జీవవైవిధ్య సవరణ చట్టాలు కుట్రలో భాగమేనన్నారు. దళారుల లాభాల కోసం మన ప్రకృతిని, వనరులను, పర్యావరణాన్ని నాశనం చేయడానికి పూను కున్నారని తెలిపారు. ఆదివాసీలను అడవుల నుంచి గెంటివేసేందుకు సాగుతున్న అన్ని రకాల కుట్రలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఆదివాసీ తెగలు, కార్మిక రైతాంగ, ప్రజాతంత్ర శక్తులు ఉద్యమించాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. అనంతరం తెలంగాణ రైతు కూలీ సంఘం ములుగు జిల్లా నూతన కమిటీని మహా సభల సందర్భంగా ఎన్ను కున్నారు. జిల్లా అధ్యక్షు డిగా బానోతు నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా పల్లె బోయిన స్వామితో పాటు మరో పదిహేను మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య, నాయకులు పల్లె బోయిన స్వామి, ఈర్ల పైడి, బోర్రా ఆనంద్, బామండ్ల రవిందర్, నాంపల్లి స్వామి, సందీప్ తదిత రులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు కలెక్టర్లకు కీలక ఆదేశాలు

హైదరాబాద్‌తెలంగాణ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చింది. పోలింగ్ సిబ్బంది డేటాను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని సూచించింది. ఫ్రిబ్రవరిలో నవెూదైన రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను పునఃపరిశీలించాలని తెలిపింది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలం, పంచాయతీలు,వార్డుల సంఖ్య ఆధారంగా వివరాలు ఉండాలంది దీంతో త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

## వామపక్ష హింసను ధైర్యంగా ప్రతిఘటించి, జాతీయవాదంతో కన్నూర్ ముఖ చిత్రాన్ని మార్చిన "మాస్టారు"

భారత శక్తి ప్రతినిధి, న్యూఢిల్లీ, జూలై 15:

ధైర్యానికి నిలువెత్తు రూపం, సైద్ధాంతిక నిబద్ధతకు ప్రతిరూపం, అట్టడుగు స్థాయి నుంచి ఎదిగి, శక్తిమంతులనిగా నిరూపించం చేసుకున్న వ్యక్తి, కేరళలోని కన్నూర్ కి చెందిన ప్రముఖ విద్యావేత్త, ఆరెస్సెస్ కార్యకర్త సదానందన్ మాస్టర్ ను రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేశారు.

సామాజిక సేవలో నిత్యం ముందుండే సదానందన్ మాస్టర్ ను బీజేపీలో అందరూ "మృత్యుంజయుడు" గా పిలుచుకుంటారు. 1994 లో సీపీఎం కార్యకర్తలు ఆయనపై ఘోరంగా దాడికి దిగారు.



ఈ దాడిలో సదానందన్ మాస్టర్ రెండు కాళ్లూ పోగొట్టుకున్నారు. సీపీఎం నేతల గూండాగిరీకి ఏమాత్రం వెరవలేదు. సిద్ధాంతం పట్ల, అంతే స్థిరచిత్తంతో సామాజిక సేవలో పాల్గొన్నారు. మేరు పర్వతం లాంటి ధైర్యాన్ని ప్రదర్శిస్తూ.. ముందుకే సాగారు. నిత్యం చిరునవ్వు, నిండైన ధైర్యం, సంకల్ప బలంతో పుట్టిగా వున్న వ్యక్తి మాస్టారు.తన రెండు కాళ్లు పోగొట్టుకున్నా... మున్ముందుకే సాగారు. గ్రామీణ విద్యకే తన జీవితాన్ని అంకితం చేశారు. నిత్యం రాజకీయ హింస చెలరేగే కన్నూర్ లోనే మార్పుకు శ్రీకారం చుట్టారు. కన్నూర్ రాజకీయ బాధితుల పక్షాన నిలబడి వాదించారు కూడా. అమానవీయ కమ్యూనిస్టు భావజాలం, దాని హింసకు వ్యతిరేకంగా నిలబడుతూ, జాతీయవాదానికి చిహ్నంగా నిలబడ్డారు.

అయితే.. విచిత్రం తెలుసా.

. చిన్నతనంలో సదానందన్ మాస్టారు సీపీఎం సభ్యుడు. యూనిట్ కార్యదర్శి కూడా. అయితే ఎదుగుతున్నా కొద్దీ ఆ భావజాలంలో వున్న శూన్యతను, డొల్లతనాన్ని, హింసావాదాన్ని వ్యతిరేకించాడు. ఆ తర్వాత సీపీఎంను విడిచిపెట్టి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వైపు ఆకర్షితులై, కార్యకర్తగా ఎదిగారు. కన్నూర్ ప్రాంతంలో ఆరెస్సెస్ విస్తరణకు విశేషంగా కృషి చేశారు. జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ కూడా అప్పట్లో బాధ్యతలు నిర్వర్తించారు.

ఇదే అక్కడి కమ్యూనిస్టు నేతలకు ఆకలింపు కాలేదు. సీపీఎంను వదిలి ఆరెస్సెస్ వైపు వెళ్లడాన్ని అదో పెద్ద నేరంగా భావించారు. జాతీయవాద భావజాలాన్ని, జాతీయవాదుల్ని అణచడానికి సీపీఎం వారు హింసాత్మక మార్గాన్ని ఎంచుకున్నారు. అవకాశం కోసం కాచుకూర్చున్నారు.సదానందన్ మాస్టార్ తన సోదరి వివాహానికి సంబంధించిన సన్నాహాల్లో మునిగారు. ఆహ్వాన పత్రాలు పంచే పనిలో వున్నారు. సరిగ్గా అదే సమయంలో అంటే (1994, జనవరి 25) న కమ్యూనిస్టు కార్యకర్తలు సదానందన మాస్టార్ వాహనాన్ని అడ్డగించారు. ఆయన్ను బయటికి లాగి, దారుణంగా కొట్టారు. అత్యంత పాశవికంగా, గూండా మాదిరి ప్రవర్తిస్తూ అతని రెండు కాళ్లనూ నరికేశారు. దీంతో రోడ్డు మీదే విపరీతమైన నొప్పితో మాస్టారు విలవిలలాడారు. రక్తపు మడుగులో పడిపోయారు. దీంతో అతడు చనిపోయాడని కమ్యూనిస్టు కార్యకర్తలు భావించి, రోడ్డుమీదే వదిలేసి వెళ్లిపోయారు. ఇంత క్రూరాతి క్రూరంగా కమ్యూనిస్టు నేతలు ప్రవర్తించారు.కానీ... సదానందన్ మాస్టారు బతికే వున్నారు. వెంటనే అతని స్నేహితులు, సంఘ స్వయంసేవకులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. తెగిపడ్డ రెండు కాళ్లను కూడా ఆస్పత్రికే తీసుకెళ్లారు. ఆ తర్వాత మాస్టారు ప్రాణాలతో బయటపడ్డారు. కానీ కాళ్లను కోల్పోయారు. అప్పటి నుంచి కృత్రిమ కాళ్లను అమర్చుకొని, నడుస్తున్నారు. నేటికీ సిద్ధాంతాన్నే ఆసిధార వ్రతంగా ఉపాసిస్తూ, అచంచలమైన నిబద్ధతతో ముందుకు సాగుతున్నారు. కేరళలో జాతీయవాద ఉద్యమానికి దృఢమైన సంకల్పానికి ప్రతీకగా నిలిచారు. తరువాత బీజేపీలో చేరి, ఎన్నికల్లో కూడా పోటీ చేశారు.

మరో కీలకమైన విషయం కూడా మాస్టారి జీవితంలో వుంది. ఇంత దారుణమైన దాడి జరిగి, కాళ్లు పోగొట్టుకున్న సమయంలోనే ఆయన వివాహం కూడా నిశ్చయమైంది. ఆయన్ను బెడ్ మీద చూసిన కాబోయే భార్య చలించిపోయింది.కొంత కాలం డిప్రెషన్ లోకి కూడా వెళ్లిపోయారు. అయినా.. తాను సదానందన మాస్టార్ నే పెళ్లి చేసుకుంటానని తెగేసి చెప్పారు. ఆయన్నే వివాహం కూడా చేసుకున్నారు. కోలుకున్న తర్వాత ఆయన పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేశారు. విద్యార్థులు సదానందన్ మాస్టార్ ను ఓ హీరోగా ఉపాసించారు. మాస్టారు తన కృత్రిమ అవయవాలతోనే పుస్తకాలు, లంచ్ బ్యాగును తీసుకొని, నిత్యం చిరునవ్వుతోనే పాఠశాలకు వెళ్లి, ఉపాధ్యాయత్వాన్ని నెరవేర్చారు. విద్యార్థులందరూ అతన్ని ప్రేమతో "మాష్" అని పిలుచుకుంటారు.

కమ్యూనిస్టు పార్టీ గ్రామం "కన్నూర్".. కన్నూర్ అనేది కమ్యూనిస్టులకు బలమైన కోట. దాదాపు 40 గ్రామాలు సీపీఎం పార్టీకి గట్టి పట్టున్న ప్రాంతాలే. ఇతర పార్టీలు పనిచేయడానికి గానీ, విస్తరణకు గానీ అనుమతించరు కూడా. పత్యం, మోకేరి, కిజక్కే, కాతిరూర్, కయ్యూర్, చోక్లి, పంథక్కల్, మడపీడిక, పూక్కోమ్, పరాడ్, మనంతేరి ప్రాంతాలు అందులో ముఖ్యమైనవి. ప్రజాస్వామ్యాన్ని తుంగులో తొక్కి, కమ్యూనిస్టులు.. అక్కడ రాజకీయాలు చేస్తుంటారు. కొన్ని గ్రామాల్లో అయితే ఏకంగా "కమ్యూనిస్టు పార్టీ గ్రామానికి స్వాగతం" అని బోర్డులే వుంటాయి. నిజమైన ఫాసిజం ఈ ప్రాంతాల్లో కనిపిస్తుంది. అంతేకాకుండా కమ్యూనిస్టు పార్టీ జెండాలు, గోడ పోస్టర్లు, బ్యానర్లు మాత్రమే వుంటాయి. ఇతర పార్టీల జెండాలు గానీ, గోడ పోస్టర్లు గానీ, బ్యానర్లను కానీ అనుమతించరు.ఇంత ఘోరంగా రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కమ్యూనిస్టు నేతలు తుంగలో తొక్కేస్తారు. ఇంకో ప్రమాదకర విషయం ఏమిటంటే ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కూడా లేవు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఈ గ్రామాలుంటాయి. నిరుద్యోగం కూడా అంతే స్థాయిలో వుంటుంది.అయితే.. ప్రస్తుతం అక్కడి పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి. సదానందన మాస్టార్ చేసిన కృషి, జాతీయవాదులు, స్వయంసేవకుల కృషి, ఆదర్శవాదంతో కమ్యూనిస్టు గ్రామాల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నాయి. కమ్యూనిస్టు నేతల కబంధ హస్తాల నుంచి ప్రజలు బయటికి వస్తున్నారు. ఇంతటి మార్పు రావడానికి చాలా మంది స్వయంసేవకులు తమ ప్రాణాలను మాత్రం కోల్పోయారు.

## పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి డిఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు

కడప, జూలై 15(భారత శక్తి) : జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఏపిపిఎస్సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి యం. విశ్వేశ్వర నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ లో డిఆర్వో గారి ఛాంబర్లో.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్



సర్వీస్ కమిషన్(ఏపిపిఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే క్రింద తెలిపిన నోటిఫికేషన్ సంబంధించిన పరీక్షల నిర్వహణపై డిఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు ఏపీపీఎస్సీ పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు శ్రీమతి యస్. అంజమ్మ(సెక్షన్ ఆఫీసర్) మరియు పి. పద్మ ప్రియ(సెక్షన్ ఆఫీసర్)లతో కలిసి పరీక్షల విధులు కేటాయించిన 07 మంది లైజన్ ఆఫీసర్లు, 07 మంది చీఫ్ సూపరింటెండెంట్లతో మరియు పోలీస్, మెడికల్, విద్యుత్ శాఖధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.

నోటిఫికేషన్ సంఖ్య, విడుదల తేదీ, పోస్టుల వివరాలు క్రింద తెలిపిన ప్రకారం..

1. 13/2013, %తే. 21.12.2023 : Lecture in Government Polytechnic Colleges (Engineering & Non-Engineering) in A.P Technical Education Service

2. 16/2023, తే. 28.12.2023 : Junior Lecture in Government Junior Colleges in A.P Intermediate Education Service

3. 17/2023, తే. 30.12.2023 : Lectures in Government Degree Colleges in A.P Collegiate Education Service

%ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో పై నోటిఫికేషన్ సంబంధించిన పోస్టుల భర్తీ కోసం.. ఈ నెల 15 మరియు 23వ తేది వరకు ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02.30 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు.

పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు.

పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.

# చదువుకునే ప్రతి ఒక్క బిడ్డకి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది : తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్.





తిరుపతి జిల్లా ప్రతి నిధి /విజయవాడ, జూలై 15 (భారతశక్తి) : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని, వారికి అమలైన పథకాలు గురించి రాజేంద్రప్రసాద్ వివరించారు.

ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమ్మ ఒడి అని చెప్పి ఎంతమంది పిల్లలు బడికి వెళ్తే అంతమందికి డబ్బులు వేస్తామని చెప్పి ఇంటికి ఒకరికి మాత్రమే, అది కూడా కొంతమందికే ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, కానీ మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతమంది పిల్లలు బడికి వెళ్తే అంతమందికి కూడా డబ్బులు వేస్తామని గతంలో ఏదైతే హామీ ఇచ్చారో ఆ హామీని నిలబెట్టుకుంటూ ఇంట్లో ఇద్దరు ఉన్న, ముగ్గురు ఉన్నా, నలుగురు ఉన్నా కూడా అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని రాజేంద్రప్రసాద్ అన్నారు.

ఈ సందర్భంగా 13వ వార్డు తెలుగుదేశం నాయకులు రాజేంద్రప్రసాద్ శాలువా కప్పి సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కూనపరెడ్డి శ్రీనివాసు,మాజీ ఛైర్మన్లు జంపాన పూల, కుద్దుస్, 13వ వార్డు కౌన్సిలర్ పైలా శ్రీనివాస్, పదవ వార్డు కౌన్సిలర్ పల్యాల శ్రీను,14 వార్డ్ కౌన్సిలర్ కోరాడ వెంకటలక్ష్మి,3 వార్డు కౌన్సిలర్ తెనాలి పద్మావతి, 13 వార్డు అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు,లంక అప్పల నాయుడు ,పైడియ్య, అనిల్, నగర సాధికార కన్వీనర్ జంపన శ్రీనివాస్,మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, చేదుర్తి పాటి ప్రవీణ్,4 వార్డ్ అధ్యక్షులు సాంబశివరావు, శివాలయం ఛైర్మన్ కుటుంబరావు,వైద్యశాల ఛైర్మన్ మండవ జయదేవ్,పార్టీ నాయకులు వంగవీటి శ్రీనివాన్ ప్రసాద్,రత్నం బుజ్జి, వీరంకి చింతయ్య,నజీర్,పుట్టి చంటి,సీనియర్ నాయకులు , మీసాల అప్పల నాయుడు,యూనిట్ ఇంచార్జ్ చలపాటి శ్రీను, జంపన నరసింహారావు ,పైడియ్య,వెంట్రప్రగడ వీరాంజనేయులు,కోడె హరీష్ ,చిట్టిమోతల సుబ్బారావు,చిట్టి,గఫూర్, సాంబశివరావు,అనిల్ సజిత్ ,జన సేన నాయకులు గిరిడి వెంకటేష్,అమరావు సాంబశివరావు,సిగటాపు దుర్గా ప్రసాద్, శివ సాయి,వెంకటేష్ ,ఇంకా వార్డులోని పలువురు నాయకులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పారిశ్రామిక వివాదాల చట్టం-1947, ఫ్యాక్టరీల చట్టం-1948,

### -కనీస వేతనాల చట్టం-1948 పకడ్బందీగా అమలు చేయాలి

### -టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 15:

రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో భద్రత ప్రమాణాలపై ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ నిరంతరం తనిఖీలు చేపట్టాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. హుజూర్ నగర్ పట్టణంలో వివిధ రంగాల కార్మికులతో రోషపతి మాట్లాడుతూ సంగారెడ్డిలో సిగాచి పరిశ్రమ వాడలో 45 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయినాయని ఎనిమిది మంది ఆచూకీ లభించలేదని వివిధ ఆస్పత్రిలో 33 మంది చికిత్స పొందుతున్నారని అన్నారు. వీరికి ప్రకటించిన ఆర్థిక సహాయం మృతి చెందిన వారికి కోటి రూపాయలు, ప్రమాదంలో గాయపడ్డ వారికి 50 లక్షలు ఇవ్వాలని



పారిశ్రామిక విధానాల చట్టం 1947 ఫ్యాక్టరీల చట్టం 1948 కనీస వేతనాల చట్టం 1948 సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిమెంటు పరిశ్రమలలో మరియు వివిధ రకాల పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చూడాలని ప్రతి పరిశ్రమలను తప్పనిసరి గా తనిఖీ లు చేయాలని కోరినారు. తెలంగాణ రాష్ట్రంలో రాజధాని అయిన హైదరాబాదులో కల్తీ కల్లు వల్ల పదిమంది మృతి 34 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి కల్తీ కల్లు విక్రయించకుండా నివారించాలని,వివిధ కూలీ పనులు చేసుకొని అలసిపోయిన కార్మికులు కల్లు సేవించిన వారు ప్రాణాల మీదికి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్, రామయ్య, ప్రకాష్, ఆజాద్, ప్రభాకర్, ప్రసాదు, సతీష్, వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు ఛిద్రం.. రవాణాకు కష్టం..

వెంకటాపురం, ప్రగతికి చిహ్నాలైన రహదారులు అడ్డు అదపులేని ఇసుక రవాణాతో ధ్వంసమవుతున్నాయి. తక్కువ సామర్థ్యం కలిగిన రోడ్లపై ఇసుక లారీలు, ఎక్కువ బరువు వాహనాల ప్రయాణంతో ముప్పు తప్పడం లేదు. రూ.కోట్లు ఖర్చు చేసినా పది కాలాల పాటు మన్నికగా ఉండాల్సిన రహదారులు తారుమారవుతుండంతో.. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

రాత్రి, పగలు తేడా లేకుండా..

గోదావరి పరివాహకంగా ఉన్న మండలాల్లో ప్రభుత్వం ఇసుక క్వారీలకు అనుమతి ఇచ్చింది. పగలు, రాత్రి తేడాలేకుండా లారీల రవాణాతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. భారీ వాహనాల కారణంగా సమీప ఇళ్లలోకి దుమ్ము వ్యాపిస్తుండటంతో.. ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. జన సంచారం ఉన్న ప్రాంతాల్లోనూ.. మితిమీరిన వేగంతో లారీలు దూసుకొస్తుండటంతో.. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. లారీల వేగానికి మూగజీవాలు, ప్రజలు మృత్యుఒడిలోకి చేరుతున్న ఘటనలు లేకపోలేదు.

ప్రభుత్వానికి అదనపు భారం

ఇసుక విక్రయాలతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతున్నా.. ఇష్టారీతిన రవాణాతో అదనపు భారం పడుతుందనే అభిప్రాయాలు నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. తక్కువ సామర్థ్యం, పరిమితమైన బరువుతో వాహనాలు వెళ్లేలా నిర్మించిన వంతెనలు సైతం దెబ్బతింటున్నాయి. రూ.40 కోట్ల వ్యయంతో వాజేడు మండలం జగన్నాథపురం వై.జంక్షన్ నుంచి వెంకటాపురం మండలం రామచంద్రాపురం వరకు తారుదారిని పునరుద్ధరిస్తే బరువైన ఇసుక లారీలతో మళ్లీ ఆనవాళ్లు కోల్పోతోంది. అనతికాలంలోనే దారులు దెబ్బతింటుండటంతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం మోపాల్సిన వస్తోంది.

వాజేడు మండలం జగన్నాథ%రి%పురం-అరుణాచలపురం మధ్య ఏర్పడిన గుంతలతో ఎదురుగా వస్తున్న ఇసుక లారీలను తప్పుకొనేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

చెరుకూరు-ధర్మవరం గ్రామాల మధ్య జిల్లాపరిషత్ రహదారి అధ్వాన్నంగా మారింది. ధర్మవరం ఇసుక క్వారీ నుంచి ప్రతిరోజూ తిరుగుతున్న వందలాది లారీలతో 5 కి.మీ. పొడవునా.. భారీగా గుంతలు ఏర్పడ్డాయి.

## దళితులభూముల కబ్జా, వివక్షత, హక్కుల హరణ పై పోరాడాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

కడప, భారత శక్తి ప్రతినిధి, జూలై 15: మంగళవారం ఉదయం 10 గంటలకు, 'దళిత ఐక్య వేదిక" జిల్లా అధ్యక్షులు ఎన్.నారాయణ జిల్లాలోని దళితుల భూముల భూకబ్జాలకు వ్యతిరేకంగా చేస్తున్న "రిలే నిరాహారదీక్షల"కు భారత కమ్యూనిస్టు



పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంపూర్ణ మద్దతు తెలియజేశారు. నేడు కడప జిల్లాలోని 36 మండలాలలో దళితుల భూముల కబ్జా, వివక్షత, గ్రామ బహిష్కరణలు, దాడులు, హక్కుల హరణ, ప్రభుత్వాలు మారినా, పాలకులు మారిన జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత బహుజన వర్గాల బాధితులు ఒంటరి పోరాటాలు చేస్తున్నారని వారికి మనోధైర్యాన్ని కల్పించే సంఘీభావ పోరాటాలు సమాజంలో రావాల్సిన అవసరం ఉందన్నారు. దళిత జనుల బాధాతత్పరిత జీవితాలు వింటే దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయన్నారు. గ్రామీణ ధనిక పెత్తందారీ వర్గాల అణిచివేతతో గ్రామాల్లో మానవత్వం నిర్వీర్యం అవుతోందని ఆరోపించారు. కులతత్వం గుమ్మాల ముందు గజ్జ కట్టి ఆడుతూ పెను ప్రమాదంగా విస్తరిస్తోందన్నారు. దళిత చైతన్యానికి వర్గ దృక్పథం కలిగిస్తేనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సామాజిక న్యాయ పోరాటాలు ''కులవక్షత వ్యతిరేక పోరాట సంఘం'' ఆధ్వర్యంలో ప్రారంభిస్తామన్నారు. పేదలపై కపట ప్రేమ కురిపిస్తున్న పాలక ప్రభుత్వాల గుట్టు రట్టు చేయాలని పిలుపునిచ్చారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు ఏవైనా, పరోక్షంగా ప్రభుత్వాలే గ్రామాల్లో దోపిడి పీడనను, దౌర్జన్యాన్ని ప్రోత్సహించి అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. గ్రామీణ ఆధిపత్య వర్గాలతో ప్రభుత్వాలు రాజీపడి పాలిస్తున్నాయని ఆరోపించారు.

కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య మాట్లాడుతూ.. కలెక్టర్ ఆఫీసుకు కూత వేటు దూరంలో కడప మండలంలోని పాత కడప దళితులకు 5 దశాబ్దాల క్రిందట నాటి ప్రభుత్వం సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇస్తే, స్థానిక గ్రామీణ ధనిక పెత్తందారి వర్గాలు అన్యాక్రాంతం చేసుకుని, నకిలీ రికార్డులు సృష్టించి, వేంచర్లు వేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ కోట్ల రూపాయల అర్జిస్తున్నారని, దళితుల భూములు కాపాడడంలో పాలక ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు వైఫల్యం చెందారని వారు ఆరోపించారు. దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎన్.నారాయణ మాట్లాడుతూ.. కాశీనాయన మండలం మూలపల్లె గ్రామంలో దళితుల భూములు ఆక్రమించుకొని అనుభవించుకుంటున్నారని ప్రశ్నిస్తే, పై అధికారులకు ఫిర్యాదు చేస్తే, చంపుతామని బెదిరిస్తున్నారని, అధికారులు కూడా చూసి చూడనట్టుగా వెళుతూ బాధితులపైనే బల ప్రయోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రౌడీయిజం తో అన్యాక్రాంతం చేసుకున్న దళితుల భూములు దళితులకే తిరిగి ఇప్పించి, రక్షణ కల్పించాలని వారు జిల్లా కలెక్టర్ వారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ.రాము., కె.వి.పి.ఎస్. జిల్లా నాయకులు జితేంద్ర., దళిత నాయకులు జార్జి., ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మునెయ్య, బీ.సీ.సంఘం జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు.



## ములుగు పిఎసిఎస్ కు ఉత్తమ అవార్డు

### - అవార్డు అందుకున్న చైర్మన్ బొక్క సత్తిరెడ్డి

ములుగు జిల్లా ప్రతినిధి, జులై 15 (భారత శక్తి) : హైదరాబాద్ లో జరిగిన నాబార్డ్ సంస్థ సదస్సులో ములుగు పిఎసిఎస్ సొసైటీకి ఉత్తమ అవార్డుకు ఎంపిక కాగా మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్, టెస్కా చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేతుల మీదుగా ములుగు పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి ఉత్తమ అవార్డును అందుకున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో హనంకొండ,ములుగు పిఎసిఎస్ సొసైటీలు ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యాయి. అందులో ములుగు పిఎసిఎస్ సొసైటీకి ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, మంత్రి సీతక్క ఆశీస్సులు ఉండడం వల్లనే ఈ అవార్డు అందుకోవడం జరిగిందని, మాతోటి పిఎసిఎస్ పాలకవర్గానికి, వైస్ చైర్మన్,డైరెక్టర్లకు, తమకు సహకరించిన ములుగు మండల పరిధిలోని రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేసారు.

## ఇందిరా పార్క్ బిసీ సభ కు భారీగా తరలిన వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

### -సభలో పాల్గొన్న మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్

మంథనిహైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బ్యాక్వర్డ్ క్లాసెస్ పబ్లిక్ రిప్రజెంటిటివ్ ఫోరం, వెనుకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బీసీ సభ కు మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గం లోని బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బీసీపీఎఫ్ ( బ్యాక్వర్డ్ క్లాసెస్ పబ్లిక్ రిప్రజెంటిటివ్ ఫోరం), వెనుకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీసీ ల మహా ధర్నా లో,బీసీ సభ కార్యక్రమంలో మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని తన మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్.ప్రధాన కార్యదర్శి లచ్చన్న, సింగిల్ విండో డైరెక్టర్ మచిడి రాజు గౌడ్. రచ్చపల్లి మజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ యాదవ్. మాజీ ఎంపీటిసి పెగడ శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కొండా రవీందర్, నాయకులు పుప్పాల తిరుపతి. బడికెలా సధి లతో పాటు మంథని నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులో నిర్లక్ష్యం

స్వచ్ఛ ర్యాంకుల్లో వరంగల్ నగరం వెనుకబడింది. 'స్వచ్ఛ సర్వేక్షణ్-2024' పోటీల్లో భాగంగా లక్ష పైబడి జనాభా ఉన్న నగరాల్లో రాష్ట్రం నుంచి హైదరాబాద్ జీహెచ్ఎంసీకి 26వ స్థానం, సిద్దిపేట మున్సిపాలిటీకి 30, గ్రేటర్ వరంగల్ 84వ ర్యాంకు దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం 04, విజయవాడ 05, తిరుపతి 07, కర్నూలు 75, నెల్లూరు 81వ స్థానాల్లో ఉన్నాయి. ఈ నెల 17న దిల్లీలో అధికారికంగా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులు ప్రకటించనున్నారు. గతేడాది ర్యాంకు 101తో పోల్చితే ఈసారి కొంత మెరుగుపడినా.. ఆశించిన స్థాయి ఫలితం మాత్రం రాలేదు.

గతంలో మాదిరిగానే గ్రేటర్ వరంగల్ స్వచ్ఛత విధానాల అమలులో వెనుకబడింది. ఘన వ్యర్థాల నిర్వహణ(సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), చెత్త ప్రాసెసింగ్, మురుగునీటి శుద్ధీకరణ, అండర్ డ్రైనేజీ సిస్టమ్ లేకపోవడం తదితర కారణాలతో మెరుగైన స్థానం దక్కలేదని బల్దియా ప్రజారోగ్య విభాగం అధికారులు అంటున్నారు. ఈ విషయంపై సోమవారం కమిషనర్ చాహత్ బాజ్పాయ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులతో మాట్లాడారు. చెత్త శుద్ధీకరణ కోసం నగరంలోని 66 డివిజన్లలో కంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మార్కులు ఇలా..

స్వచ్ఛ సర్వేక్షణ్-2024 పోటీలో భాగంగా ఓవరాల్ మార్కులు 7500 గాను గ్రేటర్ వరంగల్కు 4672 వచ్చాయి.

పార్ట్-01 సర్వీస్ లెవల్ ప్రొగ్రెస్(ఎస్ఎల్పీ)లో 3000 గాను 2145 వచ్చాయి. పారిశుద్ధ్య పనులు, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాల్లో కొంత పర్వాలేదు.

# టాటా నుంచి నెక్సాన్ ఐసీఎన్‌జీ..

## ధర రూ.8 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ తన నెక్సాన్ లైనప్‌లో సీఎన్‌జీ వేరియంట్‌తో కొత్త ఎస్‌యూవీని తీసుకొచ్చింది. ఈ నెక్సాన్ ఐసీఎన్‌జీ ధర రూ.8.99 (ఎక్స్- షోరూమ్) లక్షల నుంచి ప్రారంభం అవుతుందని కంపెనీ తెలిపింది. ఇప్పటికే నెక్సాన్‌లో పెట్రోల్, డీజిల్, ఈవీ వేరియంట్లు ఉన్నాయి. తాజాగా అత్యాధునిక ఫీచర్లతో సీఎన్‌జీ వేరియంట్‌ను జోడించినట్లు టాటా మోటార్స్ తెలిపింది.

1.2 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో నెక్సాన్ ఐసీఎన్‌జీ తీసుకొచ్చింది. ఇది 98, 170 చీఎ% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత శక్తిమంతమైన వాహనాల్లో ఇదీ ఒకటి. ద్యూయల్ సిలిండర్ సదుపాయంతో ఈ ఐసీఎన్‌జీని లాంచ్ చేశారు. రెండు స్లిమ్ సిలిండర్లు ఉండడంతో కార్గో ఏరియా విశాలంగా ఉంటుందని కంపెనీ తెలిపింది. 6 ఎయిర్ బ్యాగ్‌లు భద్రతా ఫీచర్లను జోడించినట్లు కంపెనీ చెబుతోంది. హారియర్, సఫారితో ఎంతో ఆదరణ పొందిన రెడ్ డార్క్ ఎడిషన్‌ను దీంట్లోనూ తీసుకొచ్చారు.

ఓపెన్ ఏఐ ఎక్స్ ఖాతా హ్యాక్..!

పనోరమిక్ సన్‌రూఫ్, 10.25 అంగుళాల డిజిటల్ డ్రైవర్




డిస్‌ప్లే, 360 డిగ్రీల కెమెరా, లెథర్ సీట్లు, నావిగేషన్ డిస్‌ప్లే ఇందులో ఉంటుంది. స్మార్ట్ స్మార్ట్ ం, స్మార్ట్ ం ఎస్, ప్యూర్, ప్యూర్ ఎస్, క్రియేటివ్, క్రియేటివ్ ం, ఫియర్‌లెస్ ం పీఎస్.. ఇలా ఎనిమిది వేరియంట్లతో సౌకర్యవంతమైన ఫీచర్లతో టాటా నెక్సాన్ ఐసీఎన్‌జీ వచ్చింది. వీటిలో టాప్ వేరియంట్ అయిన ఫియర్‌లెస్ ం పీఎస్ ధర రూ.14.50 (ఎక్స్- షోరూమ్) లక్షలు. అన్ని వేరియంట్లు 6 ఎయిర్‌బ్యాగులతో వస్తున్నాయి.

# ఓపెన్ ఏఐ ఎక్స్ ఖాతా హ్యాక్..

'చాట్ జీపీటీ' సృష్టికర్త ఓపెన్ ఏఐ సంస్థ ఇప్పుడు హ్యాకర్లతో ఇబ్బంది పడుతోంది. దానికి సంబంధించిన ఒక ఎక్స్ ఖాతా నుంచి గుర్తుతెలియని వ్యక్తి క్రిప్టో కరెన్సీ ప్రకటన పోస్టు చేశారు. అంతేకాదు.. ఆ క్రిప్టో టోకెన్లు ఓపెన్ ఏఐకి చెందినవి పేర్కొన్నాడు. ఈ విషయాన్ని తమ సంస్థ గమనించిందని ఓపెన్ ఏఐ సంస్థ ప్రకటించింది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించింది. ఆ సంస్థకు చెందిన ఏ%బాజూవఅూ×చీవ్షంతీశీఎ% అనే ఖాతా నుంచి సాయంత్రం 7 గంటల సమయంలో ఈ పోస్టులు వచ్చినట్లు వెల్లడించింది. ఇవి న్యూయార్క్ సహా కొన్నిచోట్ల కనిపిస్తున్నట్లు పేర్కొంది.

సోమవారం ఉదయం ఈ అంశం మీడియాలో రావడానికి ముందు కంపెనీ భద్రతా విభాగం సిబ్బంది ఓ అంతర్గత మెమో పంపారు. దీనిలో ఓపెన్ ఏఐ ఉద్యోగుల ఖాతాల హ్యాకింగ్ గురించి ప్రస్తావించి.. జాగ్రత్తలు సూచించారు. ఓపెన్ ఏఐ సామాజిక మాధ్యమ ఖాతాల నుంచి తప్పుడు క్రిప్టో కరెన్సీల పోస్టులు వెలువడటం ఇదే తొలిసారి కాదు. ఆదివారం సంస్థ కీలక ఉద్యోగి జేసన్ వీ ఖాతా నుంచి కూడా ఇటువంటి క్రిప్టో పోస్టు వెలువడింది. ఈ ఏడాది జూన్‌లో ఓపెన్ ఏఐ చీఫ్ సైంటిస్ట్ జాకబ్ పచోకీ ఖాతాను కూడా హ్యాక్ చేశారు. గతేడాది జూన్‌లో కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మారియా మురాటీస్ ఖాతాను తాత్కాలికంగా గుర్తుతెలియని వ్యక్తులు వాడారు.




ఏఐ ఆధారిత చాట్‌బాట్ సేవలను అందిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐ కొన్నాళ్లక్రితమే కొత్త విభాగంలోకి అడుగుపెట్టింది. గూగుల్ గుత్తాధిపత్యానికి చెక్ పెట్టేలా 'సెర్చ్‌జీపీటీ' పేరుతో కొత్త సెర్చింజిన్‌ను ప్రకటించి సంచలనం సృష్టించింది. ఇంటర్నెట్‌లోని రియల్‌టైమ్ డేటాను ఈ ఏఐ ఆధారిత సెర్చింజిన్ యూజర్లకు అందిస్తుంది.

# ఏఐతో జాబ్ మార్కెట్లో పెనుమార్పులు, కానీ..



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ . అధునాతన సాంకేతికత వినియోగం సంచలనంగా మారింది. పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలే కాకుండా రోజువారీ జీవితంలో చాలామంది ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇన్ని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఏఐ వినియోగంపై ఓపెన్‌ఏఐ ఈఓ శామ్ ఆల్ట్‌మన్ స్పందించారు. జాబ్ మార్కెట్లో ఏఐ అనేక మార్పులను తీసుకొస్తుందన్నారు. జాబ్ మార్కెట్‌లలో ఏఐ రాకతో మొదలయ్యే అనుకూల, ప్రతికూల అంశాలపై ఆల్ట్‌మన్ తాజాగా తన బ్లాగ్ పోస్ట్‌లో వెల్లడించారు.

" చాలా ఉద్యోగాల్లో నెమ్మదిగా మార్పులు వస్తాయి. అయితే మనకు పని ఉండదేమో.. అనే ఆలోచనపై నాకు భయం లేదు. ఎందుకంటే.. ఏఐ కొన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తుంది. దీంతోపాటు మానవులు మరింత సృజనాత్మకతక, అర్థవంతమైన పనిపై దృష్టి కేంద్రీకరించేలా చేస్తుంది. మన సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది. ఈ రోజు చేసే అనేక ఉద్యోగాలు కొన్ని వందల సంవత్సరాల క్రితం వారికి సమయం వృథా చేసేవిలా అనిపించవచ్చు. అలానే.. భవిష్యత్ తరాలు మన ప్రస్తుత పనిని పాతవి లేదా అనవసరంగా భావించొచ్చు. అయితే గతంలో వచ్చిన సాంకేతికను ప్రజలు ఏవిధంగా అందిపుచ్చుకున్నారో.. ఏఐ తీసుకొచ్చే మార్పులకు అలానే మారతారు" అని ఆయన అన్నారు. కేవలం ఉద్యోగాల పరంగానే కాకుండా సమాజంపై కూడా ఏఐ ఎటువంటి ప్రభావం చూపనుందో వివరించారు.

అసాధ్యమని భావించిన వాటిని సాధించడానికి కృత్రిమ మేధ మానవాళికి సాయం చేస్తుందని శామ్‌ఆల్ట్‌మన్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఆరోగ్య సంరక్షణ నుంచి విద్య వరకు ప్రతీ విభాగంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఏ విషయాన్నైనా, ఏ భాషలోనైనా వేగంగా సూచనలు అందిస్తుందన్నారు. వాతావరణ మార్పు, ఆవిష్కరణలు వంటి సవాళ్లను పరిష్కరించేందుకు ఏఐ సాయం చేస్తుందన్నారు. ఏఐ రాకతో ప్రతి ఒక్కరి జీవితాలు ప్రస్తుతం ఉన్నదానికంటే మెరుగ్గా మారనున్నాయని తెలిపారు. అదే సమయంలో ఏఐ రాకతో మొదలయ్యే ప్రతికూలాంశాలను ఆయన ప్రస్తావించారు. ఏఐతో కలిగే ప్రయోజనాలకు పొందాలంటే సాంకేతికతను జాగ్రత్తగా వినియోగించాలని ఆల్ట్‌మన్ హెచ్చరించారు. ఏఐ.. దానికి సాయం చేసే కంప్యూటర్ పవర్‌ని సంపన్నులకే కాకుండా అందరికీ అందుబాటులోకి తీసుకురావడం అనేది అసలు సమస్య అని ఆయన అన్నారు.

# బుల్ జోరు.. తొలిసారిగా

## 85వేల మార్క్ దాటిన సెన్సెక్స్

దలాల్ స్ట్రీట్ లో బుల్ జోరు కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. దేశీయంగా మదుపర్ల నుంచి అందుతున్న కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రికార్డు లాభాల్లో పరుగులు పెడుతున్నాయి. సరికొత్త శిఖరాలను తాకుతున్నాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ) తొలిసారిగా 85వేల పాయింట్ల మైలురాయిని దాటగా.. నిఫ్టీ 26వేల మార్క్‌కు మరింత చేరువైంది.




మంగళవారం నాటి ట్రేడింగ్‌ను ఫ్లాట్‌గా ప్రారంభించిన సూచీలు.. కాసేపటికే లాభాల బాట పట్టాయి. ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 101.27 పాయింట్ల లాభంతో 85,030 వద్ద, నిఫ్టీ 33 పాయింట్లు పెరిగి 25,972 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠాల్లో ట్రేడ్ అవుతున్నాయి. లోహ, విద్యుత్, చమురు, గ్యాస్ రంగ షేర్లలో కొనుగోళ్లు సూచీలను బలపరుస్తున్నాయి. టాటా స్టీల్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు రాణిస్తున్నాయి. అయితే, ఐటీ షేర్లు మాత్రం 0.5శాతం మేర నష్టాల్లో ఉన్నాయి.

# చిన్న మదుపరికి 'ఎఫ్ అండ్ ఓ'లో

## సగటు నష్టం రూ.1.20 లక్షలు

దిల్లీ: గత ఆర్థిక సంవత్సరం(2023-24)లో ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్‌అండ్‌ఓ) విభాగంలో ట్రేడింగ్ చేసే వారిలో 91 శాతం (73 లక్షల) మంది చిన్న మదుపర్లు నష్టాలను చవిచూసినట్లు సెబీ తాజా అధ్యయనంలో వెల్లడైంది. సగటున ఒక్కొక్కరు నికరంగా రూ.1.2 లక్షలు నష్టపోయినట్లు తెలిపింది. 2021-22 నుంచి 2023-24 వరకు చూస్తే 93 శాతం (కోటి) మందికి పైగా చిన్న మదుపర్లు ఎఫ్‌అండ్‌ఓ ట్రేడింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్నారు. సగటున ఒక్కొక్కరు రూ.2 లక్షలు నష్టపోయినట్లు (లావాదేవీ రుసుములతో కలిపి) సెబీ గుర్తించింది.

2021-22 నుంచి 2023-24 వరకు ఎఫ్‌అండ్‌ఓలో మొత్తంగా చిన్న మదుపర్లు నికరంగా రూ.1.8 లక్షల కోట్లు నష్టపోయారు. 2023-24లో ఈ విలువ రూ.75,000 కోట్లుగా ఉంది.

గత ఆర్థిక సంవత్సరం భారీ మొత్తం నష్టపోయిన వారిలో 3.5 శాతం (4 లక్షల) మంది ట్రేడర్లు సగటున ఒక్కొక్కరు రూ.28 లక్షలు పోగొట్టుకున్నారు.


2021-22 నుంచి 2023-24 వరకు కేవలం 7.2% మందే లాభాలు ఆర్జించారు. వీళ్లలోనూ రూ.1 లక్షకు (లావాదేవీ రుసుముల సర్దుబాటు అనంతరం) మించి లాభాలు వచ్చిన వారి సంఖ్య 1 శాతమే.

2021-22లో చిన్న మదుపర్ల సంఖ్య 51 లక్షలు కాగా.. 2023-24లో ఇది దాదాపుగా రెట్టింపై 96 లక్షలకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం మొత్తం టర్నోవరులో చిన్న మదుపర్ల వాటా 30 శాతంగా ఉంది.

సంవత్సరాల పాటు నష్టాలను చవిచూసినప్పటికీ.. 75% మందికి పైగా ఎఫ్‌అండ్‌ఓ ట్రేడింగ్‌లో ఇంకా కొనసాగుతూనే ఉండటం గమనార్హం.

విదేశీ మదుపర్లకు లాభాలొస్తున్నాయ్

ఎఫ్‌అండ్‌ఓ విభాగంలో దేశీయ చిన్న మదుపర్లు నష్టాల్ని చవిచూస్తుండగా.. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు (ఎఫ్‌పీఐలు),



సంస్థాగత మదుపర్లకు మాత్రం లాభాలు వస్తున్నాయి. 2023-24లో సంస్థాగత మదుపర్లు స్థూలంగా రూ.33,000 కోట్లు, ఎఫ్‌పీఐలు రూ.28,000 కోట్ల మేర లాభాలను ఆర్జించారు. ఇదే సమయంలో చిన్న మదుపర్లు, ఇతరులకు రూ.61,000 కోట్ల (లావాదేవీ రుసుముల మినహాయించాక) నష్టం వచ్చింది. 2021-22 నుంచి 2023-24 వరకు లాభాలు ఆర్జించిన వాళ్లలో ఒక్కొక్కరికి సగటు లాభం రూ.3 లక్షలుగా ఉంది.

30 ఏళ్లలోపు వారే అధికులు

ఎఫ్‌అండ్‌ఓ విభాగంపై 30 ఏళ్ల లోపు యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నట్లు కనిపిస్తోంది. 2022-23లో 30 ఏళ్ల లోపు ఉన్న ట్రేడర్ల సంఖ్య 31% కాగా.. 2023-24లో 43 శాతానికి పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో వీళ్లలో 93% మందికి నష్టాలు వచ్చాయి.

2023-24లో ఎఫ్‌అండ్‌ఓ విభాగ చిన్న ట్రేడర్లలో 75% మంది రూ.5 లక్షల లోపు వార్షిక ఆదాయాన్ని ప్రకటించిన వాళ్లే. తక్కువ ఆదాయం (వార్షికంగా రూ.5 లక్షల్లోపు) కలిగిన ట్రేడర్ల సంఖ్య 2021-22లో 71% కాగా.. 2023-24లో 76 శాతానికి పెరిగింది.

గత 3 ఆర్థిక సంవత్సరాల్లో మహిళా ట్రేడర్ల ప్రాతినిధ్యం తగ్గింది. 2021-22లో వీరి సంఖ్య 14.9% కాగా.. 2023-24లో 13.7 శాతానికి పరిమితమైంది.

# అలాంటి యూజర్ల ఫోన్ నంబర్, ఐపీ అడ్రస్‌లు

## ప్రభుత్వానికి అందజేస్తాం: టెలిగ్రాం సీఈఓ

ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ లో నిబంధనల్ని మరింత కఠినంగా మార్చేందుకు కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ పావెల్ దురోవ్ సిద్ధమయ్యారు. టెలిగ్రామ్‌లో సమస్యాత్మక కంటెంట్‌ను తొలగించేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకాలపాలకు పాల్పడే యూజర్ల వివరాలు ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు. 'సమస్యాత్మక కంటెంట్'ను తొలగిస్తామని తెలిపిన ఆయన కృత్రిమ మేధస్సును వినియోగించి తమ సిబ్బంది అలాంటి సమాచారాన్ని జల్లెడ పడుతున్నారని వెల్లడించారు.

స్నేహితులకు సందేశం పంపడం, వార్తా ఛానెల్‌లను అనుసరించడం వంటి ప్రయోజనాల కోసం టెలిగ్రామ్‌ను తీసుకొచ్చినట్లు దురోవ్ పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు కాదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా సమస్యాత్మక కంటెంట్ యాక్సెస్ చేయడం లేదా షేర్ చేయడం లాంటివి చేస్తే అటువంటి వ్యక్తుల ఫోన్ నంబర్లు, ఐపీ అడ్రస్‌లను సంబంధిత అధికారులకు అందజేయనున్నట్లు దురోవ్ వెల్లడించారు. ఇకపై యాప్‌లో డ్రగ్స్, స్కామ్‌లు, పిల్లల దుర్వినియోగ చిత్రాలు.. వంటి సమస్యాత్మక కంటెంట్‌ను కనుగొనడం కోసం కృత్రిమ మేధస్సు ని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు.

యాప్ దుర్వినియగాన్ని అడ్డుకోవడంలో విఫలమయ్యారనే ఆరోపణలపై ఇటీవల ఈ ఏడాది ఆగస్టులో దురోవ్‌ను పారిస్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు. టెలిగ్రామ్ ద్వారా హవాలా మోసం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక



దోపిడీకి సంబంధించిన సమాచారం షేర్ చేయడం వంటి ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. రష్యాలో జన్మించిన దురోవ్ ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటున్నారు. 2021 ఆగస్టులో ఈయన ఫ్రెంచ్ పౌరసత్వం తీసుకున్నారు. టెలిగ్రామ్ యాప్‌ను ప్రపంచవ్యాప్తంగా సుమారు 90 కోట్లమంది వినియోగిస్తున్నారు.

# రోజుల్లో రూ.8.30 లక్షల కోట్ల లాభం

మార్కెట్లు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. టెలికాం, బ్యాంకింగ్, స్థిరాస్తి, చమురు-గ్యాస్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో, సూచీలు జీవనకాల తాజా గరిష్ఠాలను చేరాయి. ఫలితంగా మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ గత 3 ట్రేడింగ్ రోజుల్లో రూ.8.30 లక్షల కోట్లు పెరిగి రూ.476.03 లక్షల కోట్ల (5.70 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. ఆసియా మార్కెట్లలో సియోల్, షాంఘై లాభపడగా, హాంగ్‌కాంగ్ సూచీ నష్టపోయింది. ఐరోపా సూచీలు మిశ్రమంగా కదలాడాయి. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు 74.55 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 2 పైసలు తగ్గి 83.54 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 84,651.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,544.31) సానుకూలంగా ప్రారంభమైంది. ఒక దశలో 84,607.38 పాయింట్ల కనిష్ఠాన్ని నమోదు చేసినా, ఇంట్రాడేలో జీవనకాల కొత్త గరిష్ఠమైన 84,980.53 పాయింట్లను తాకింది. చివరకు 384.30 పాయింట్ల లాభంతో 84,928.61 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సైతం 148.10 పాయింట్లు పెరిగి 25,939.05 పాయింట్ల వద్ద స్థిరపడింది.

# యాపిల్ యూజర్లకు కేంద్రం 'హై-రిస్క్' అలర్ట్..



యాపిల్ యూజర్లు తమ ఫోన్లను అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ సెర్ట్-ఇన్ హెచ్చరించింది. ఈ కంపెనీకి చెందిన ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు తెలిపింది. యాపిల్ ఉత్పత్తులను వినియోగించే యూజర్లకు కేంద్రం భద్రతాపరమైన హెచ్చరికలు చేసింది. ఐఫోన్ మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్స్, విజన్ ప్రో హెడ్ సెట్లకు 'హై-రిస్క్' అలర్ట్ ఇచ్చింది. ఈ ఉత్పత్తుల్లో 'రిమోట్ కోడ్ ఎగ్జిక్యూషన్'కు సంబంధించి క్లిష్టమైన సెక్యూరిటీ లోపం ఉన్నట్లు తాము గుర్తించామని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ.. కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా (%జజు=ు-×అ%) వెల్లడించింది. ఈ లోపం వల్ల హ్యాకర్లు ఏకపక్షంగా కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసి మన డివైజ్‌లను రిమోట్‌గా ఆపరేట్ చేసే ముప్పు ఉందని హెచ్చరించింది. అందువల్ల యూజర్లు వెంటనే తమ ఉత్పత్తులను లేటెస్ట్ సెక్యూరిటీ వెర్షన్‌తో అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఐఓఎస్, ఐప్యాడ్ ఓఎస్ 17.4.1, 16.7.7 కంటే ముందు వెర్షన్ల, సఫారీ 17.4.1, మ్యాక్‌ఓఎస్ వెంట్యురా 13.6.6, మ్యాక్‌ఓఎస్ సొనోమా 14.4.1, యాపిల్ విజన్ ఓఎస్ 1.1.1 కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాలను గుర్తించినట్లు సెర్ట్-ఇన్ వెల్లడించింది.కేరళ ప్రకృతి అందాలు చూస్తారా?

17.4.1 కంటే ముందు ఓఎస్‌ను వినియోగించే ఐఫోన్ ఎక్స్‌ఎస్, ఐప్యాడ్ ప్రో 12.9, 10.5, 11 ఇంచ్, ఐప్యాడ్ ఎయిర్, ఐప్యాడ్ మినీ యూజర్లకు ఈ ముప్పు ఉంటుందని సెర్ట్-ఇన్ తమ అడ్వైజరీలో పేర్కొంది. ఇక 16.7.7 వెర్షన్ కంటే ముందు ఓఎస్‌లను వినియోగించే ఐఫోన్ 8, ఐఫోన్ 8 ప్లస్, ఐఫోన్ ఎక్స్, ఐప్యాడ్ ఫిఫ్త్ జెనరేషన్, ఐప్యాడ్ ప్రో 9.7 యూజర్లు కూడా హ్యాకింగ్ బారిన పడే ప్రమాదముందని హెచ్చరించింది. ఈ యూజర్లు వెంటనే తమ డివైజ్‌లను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. గతంలోనూ యాపిల్ ఉత్పత్తులపై కేంద్రం ఇలాంటి సెక్యూరిటీ అలర్ట్‌లు జారీ చేసింది.

# కేరళ ప్రకృతి అందాలు చూస్తారా 14 వేల నుంచే

వేసవి సెలవులు వచ్చాయంటే వెంటనే గుర్తుకొచ్చేది విహారం. చాలామంది తమ కుటుంబసభ్యులు, స్నేహితులతో కలసి ట్రిప్‌కు వెళ్లాలని ప్లాన్ చేస్తుంటారు. ఒకవేళ మండు వేసవిలో ప్రకృతి ఒడిలో సేద తీరాలనుకుంటూ ఉంటే.. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (%×=జుజ%) అందిస్తున్న కేరళ టూరిజం ప్యాకేజీని పరిశీలించండి. అందమైన ప్రకృతి సోయగాలకు నెలవైన కేరళలోని ప్రదేశాలను తక్కువ ఖర్చులోనే వీక్షించే సదుపాయాన్ని అందిస్తోంది. కేరళ హిల్స్ అండ్ వాటర్ పేరిట ఐఆర్‌సీటీసీ ఈ ప్యాకేజీని అందిస్తోంది. గుంటూరు, నల్గొండ, సికింద్రాబాద్, తెనాలి రైల్వేస్టేషన్లలో టూరిస్టులు రైలు ఎక్కొచ్చు. కేరళ ప్రయాణం ముగించుకున్నాక మళ్లీ ఆయా రైల్వే స్టేషన్లలో దిగే వెసులుబాటు ఉంది. ఈ టూర్ మొత్తం ఐదు రాత్రులు, ఆరు పగళ్లు కొనసాగుతుంది. ప్రస్తుతం ఏప్రిల్ 9, 16, 23, 30.. మే 14, 21, 28 తేదీల్లో (ప్రతి మంగళవారం) టూర్ వెళ్లాలనుకొనే వారికి టికెట్లు అందుబాటులో ఉన్నాయి.రైలు ప్రయాణం ఇలా..మొదటి రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మధ్యాహ్నం 12:20 గంటలకు శబరి ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నం. 17230) బయల్దేరుతుంది.రెండో రోజు మధ్యాహ్నం 12:55 గంటలకు ఎర్నాకుళం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఐఆర్‌సీటీసీ సిబ్బంది మున్నార్‌కు తీసుకెళ్తారు. ముందుగానే బుక్ చేసిన హోటల్‌లో అ రోజు రాత్రి బస ఉంటుంది.మూడో రోజు ఎరవికులం నేషనల్ పార్క్, టీ మ్యూజియం, మెట్టుపెట్టి డ్యామ్ వీక్షించడంతో ఆ రోజు పర్యటన పూర్తవుతుంది. రాత్రి మళ్లీ మున్నార్‌లోనే సేద తీరాలి.నాలుగో రోజు ఉదయం అలెప్పీ చేరుకుంటారు. ఆ రోజంతా అలెప్పీ చుట్టుపక్కనున్న అందాలను వీక్షించటానికి వెళ్తారు. రాత్రి అక్కడే హోటల్‌లో బస ఉంటుంది.ఐదో రోజు అలెప్పీ నుంచి ఎర్నాకుళం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడ మధ్యాహ్నం 11:20 గంటలకు శబరి ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నం.17229) బయల్దేరుతుంది.ఆరో రోజు మధ్యాహ్నం 12:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకోవడంతో యాత్ర పూర్తవుతుంది.ఛార్జీలు ఇలా.. కంఫర్ట్‌లో (థర్డ్ ఏసీ బెర్త్) ఒక్కో ప్రయాణికుడికి రూమ్ సింగిల్ షేరింగ్‌లో అయితే రూ.35,570, ట్విన్ షేరింగ్‌కు రూ.20,430, ట్రిపుల్ షేరింగ్‌కు రూ.16,570 చెల్లించాలి. 5 - 11 ఏళ్ల మధ్య చిన్నారులకు విత్ బెడ్‌కు రూ.8,840, విత్ అవుట్ బెడ్ అయితే రూ.6,580



చెల్లించాలి.స్టాండర్డ్‌లో (స్లీపర్ బెర్త్), రూమ్ సింగిల్ షేరింగ్ అయితే రూ.32,860, ట్విన్ షేరింగ్‌కు రూ.17,720, ట్రిపుల్ షేరింగ్‌కు రూ.13,860. ఇక 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు విత్ బెడ్‌తో రూ.6,130, అదే విత్ అవుట్ బెడ్ అయితే రూ.3,870 చెల్లించాలి. ఒకవేళ నలుగురు నుంచి ఆరుగురు కలిసి బుక్ చేసుకుంటే ప్యాకేజీ ఛార్జీలు కొంత మేర తగ్గుతాయి.ఇవి ప్యాకేజీలో భాగమే..ఎంచుకున్న ప్యాకేజీని బట్టి రైల్లో 3 ఏసీ, స్లీపర్ క్లాస్ ప్రయాణం ఉంటుంది.ప్యాకేజీని బట్టి ప్రయాణానికి ఏసీ వాహనం సమకూరుస్తారు.కరళలో మూడు రాత్రులు ఉండడానికి గదులు, ఉదయం అల్పాహారం ఉచితంగా లభిస్తుంది.టోల్, పార్కింగ్ ఛార్జీలు వంటివి ప్యాకేజీలో అంతర్భాగంగా ఉంటాయి. ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉంటుంది.వీటి బాధ్యత యాత్రికులదేమధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం వంటివన్నీ యాత్రికులే చూసుకోవాలి.

పర్యటక ప్రదేశంలో ఎక్కడైనా ప్రవేశ రుసుములు ఉంటే వ్యక్తులే చెల్లించాలి.బోటింగ్, హార్స్ రైడింగ్ వంటివి ప్యాకేజీలో ఉండవు.గైడ్‌ను యాత్రికులే ఏర్పాటు చేసుకోవాలి.క్యాన్సిలేషన్ పాలసీఏదైనా కారణం చేత 15 రోజుల ముందు ప్రయాణం రద్దు చేసుకుంటే ఒక్కో టికెట్‌కు క్యాన్సిలేషన్ కింద రూ.250 మినహాయించి మిగతా మొత్తాన్ని రీఫండ్ చేస్తారు. అదే 8 - 14 రోజుల ముందు రద్దు చేసుకుంటే 25 శాతం, 4 - 7 రోజుల ముందు రద్దు చేసుకుంటే 50 శాతం టికెట్ ధర నుంచి మినహాయిస్తారు. ప్రయాణానికి నాలుగు రోజుల కంటే తక్కువ సమయంలో రద్దు చేసుకొంటే ఎలాంటి తిరిగి చెల్లింపులూ ఉండవుఈ టూర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు, బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌ను సందర్శించండి..

# పన్ను ఆదా ఇలా చేద్దాం

ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గరకు వచ్చేసింది. పాత పన్ను విధానాన్ని ఎంచుకున్న వారు తమ పొదుపు,పెట్టుబడులను వెంటనే పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. చివరి నిమిషంలో ఆందోళన లేకుండా, సరైన ప్రణాళికతో పెట్టుబడులు పెట్టడం ఎంతో అవసరం. మరి, దీనికోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.పన్ను ప్రణాళిక పేరుతో చాలామంది ఏదో ఒక పథకంలో మదుపు చేసేస్తుంటారు. ఇవి వారి ఆర్థిక లక్ష్యాలకు ఏ మేరకు సాయం చేస్తాయనే విషయాన్ని పట్టించుకోరు. దీంతో భవిష్యత్తులో వీటి నుంచి పెద్దగా రాబడులు అందకపోవచ్చు. ఫలితంగా ఆర్థిక లక్ష్యాల సాధన భారం అయ్యే ఆస్కారం ఉంది. ఇలాంటి సందర్భాలు ఎదురవ్వకుండా ముందునుంచే అప్రమత్తంగా ఉండాలి.ఎంత మదుపు చేయాలి?

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ కింద రూ.1,50,000 వరకూ వివిధ పథకాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనుమతి ఉంది. ఇందులో భాగంగా మీరు ఇప్పటికే కొన్ని పెట్టుబడులు పెట్టి ఉంటారు. ఉద్యోగ భవిష్య నిధి, పిల్లల ట్యూషన్ ఫీజులు, గృహరుణం అసలు, జీవిత బీమా పాలసీల్లాంటి వాటిని ఇందులో చూపించుకోవచ్చు. ఇవన్నీ పోను ఇంకా పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉందా చూసుకోండి. ఆ తర్వాతే పెట్టుబడి పథకాల గురించి ఆలోచించాలి. అవసరం లేకుండా పన్ను ఆదా పథకాల్లో మదుపు చేయడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదు. కాబట్టి, ఇప్పటికే ఉన్న పెట్టుబడులను ఒకసారి సమీక్షించుకోండి. అప్పుడు మీకు పూర్తి స్పష్టత వస్తుంది.భవిష్యత్‌లోనూ ఇబ్బంది లేకుండా..పన్ను ఆదా పథకాలను ఎంచుకునేటప్పుడు తొందర పనికిరాదు. దీనివల్ల భవిష్యత్‌లో ఆర్థికంగా ఇబ్బందులు రావొచ్చు. సమయం లేకపోవడంతో చాలామంది తక్షణమే పెట్టుబడులకు అవకాశం కల్పించే పథకాలను ఎంచుకుంటారు. ఇవి కొన్నిసార్లు దీర్ఘకాలిక పథకాలు కావొచ్చు. వీటివల్ల ఇప్పటికిప్పుడు పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ, రానున్న ఏళ్లలో ఆదాయం ఎలా ఉంటుంది? కొత్త పన్ను విధానంలోకి మారే అవకాశాలున్నాయా?లాంటి ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలి. ఆ తర్వాతే ఈ తరహా పథకాలను ఎంచుకోవాలి.నష్టభయం పరిమితంగా..పన్ను చెల్లింపుదారులు తమ పన్ను ఆదా కోసం పెట్టుబడులను ఎంచుకునేటప్పుడు నష్టభయాన్నీ పరిగణనలోకి తీసుకోవాలి. ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాలు (ఈఎల్ఎస్ఎస్) మూడేళ్ల లాకిన్ వ్యవధితో వస్తాయి. వీటిలో కొంత నష్టభయం ఉంటుంది. ఈ తరహా ఫండ్లలో ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచీ క్రమానుగత పెట్టుబడి విధానం(సిప్)లో మదుపు చేయడం మంచిది. ఒకేసారి మొత్తం పెట్టుబడి పెట్టడం అంత ఆచరణీయం కాదు. సెక్షన్ 80సీలో మదుపు చేయాల్సిన మొత్తంలో సగం ఈ ఫండ్లకు కేటాయించడం ఉత్తమం. దీనివల్ల నష్టభయాన్ని తగ్గించుకోవచ్చు.సురక్షిత పథకాల్లో..సెక్షన్ 80సీ పరిమితిని పూర్తి చేసుకునేందుకు సురక్షితంగా ఉంటూ, రాబడికి హామీ ఉన్న పథకాలనూ పరిశీలించవచ్చు. ఇందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన, పన్ను ఆదా ఫిక్స్‌డ్ డిపాజిట్లలాంటివి ఉంటాయి. వీటిద్వారా పన్ను ఆదా చేసుకోవడంతోపాటు, కచ్చితమైన రాబడినీ పొందవచ్చు. ఆయా పథకాల వ్యవధులు మీకు అనుకూలమేనా అనేది ఒకసారి చూసుకున్నాకే వీటిలో పొదుపు చేయడం మంచిది.80సీకి అదనంగా..జాతీయ పింఛను పథకం(ఎన్‌పీఎస్)ను ఎంచుకోవడం ద్వారా అదనంగా పన్ను మినహాయింపు పొందేందుకు వీలుంది. సెక్షన్ 80సీలో రూ.1,50,000 పరిమితి మించిన తర్వాత.. రూ.50వేలను ఇందులో మదుపు చేయొచ్చు. టైర్-1 ఖాతాలో ఎన్‌పీఎస్ తీసుకున్నప్పుడే పన్ను మినహాయింపు లభిస్తుంది. వ్యక్తికి 60 ఏళు పూర్తయ్యాక పథకంలో ఖాతాలోని మొత్తం నుంచి 60 శాతం డబ్బును వెనక్కి తీసుకునే వీలుంటుంది. 40 శాతాన్ని తప్పనిసరిగా పింఛను పథకాల కొనుగోలుకు వినియోగించాలి.

# కొత్త ఆర్థిక సంవత్సరం ఇలా ప్రారంభిద్దాం...



ఆర్థిక సంవత్సరం ప్రారంభం కాగానే చాలా విషయాల్లో మార్పులు వస్తుంటాయి. ఆదాయపు పన్ను విషయం కావొచ్చు.. బ్యాంకింగ్ సంబంధిత లావాదేవీలు.. ఇలా ఎన్నో ఏప్రిల్ 1 నుంచి మనకు కొత్తగా కనిపిస్తుంటాయి. ఇదే సమయంలో మన ఆర్థిక ప్రణాళికలకూ ఒక నూతన రూపు ఇవ్వాల్సిన అవసరం ఉంది. మరి దీనికోసం ఏం చేయాలో తెలుసుకుందామా...

పిల్లల ఫీజులు చెల్లించాలి.. బీమా పాలసీలకు ప్రీమియం కట్టాలి.. గతంలో పెట్టుబడులను కొనసాగించేందుకూ డబ్బు కావాలి.. ఇలా ఆర్థిక సంవత్సరం ప్రారంభం కాగానే చాలామందికి ఆర్థిక అవసరాలు ఒక్కొక్కటిగా గుర్తుకొస్తాయి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యం. ఇదే విధంగా ఆర్థికారోగ్యాన్నీ రక్షించుకోవాలి. జీవితంలోని వివిధ దశల్లో ఆర్థిక లక్ష్యాలను సాధించడం, బాధ్యతలను నెరవేర్చేందుకు పొదుపు, పెట్టుబడులు పెట్టడం తప్పనిసరి. వెంటనే ప్రారంభించండి..: పొదుపు, పెట్టుబడులు ఏదో ఒక రోజు ప్రారంభించాల్సిందే. మీకు ఆదాయం తక్కువగా ఉందని, ఖర్చులు ఆగవు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. వచ్చిన సంపాదనలో నుంచి కనీసం 10-15 శాతం పెట్టుబడులకు ప్రత్యేకించాలి. ఏప్రిల్ 1 నుంచి పెట్టుబడులు ప్రారంభించండి.ఆర్థిక స్థితిని అంచనా వేయండి: మీ నికర విలువ ఎంత అనేది ఎప్పుడైనా లెక్కించుకున్నారా? మీకున్న ఆస్తులు, బాధ్యతల మధ్య వ్యత్యాసమే ఈ నికర విలువ. ఆదాయంలో నుంచి ఎంత ఖర్చు చేస్తున్నారు, మీ స్థాయిలోనే జీవిస్తున్నారా అనే అంశాలనూ ఇది తెలియజేస్తుంది. మీ పొదుపు, పెట్టుబడుల సామర్థ్యాన్ని తెలుసుకునేందుకూ ఇది ఉపయోగపడుతుంది. నికర విలువ అధికంగా ఉన్నప్పుడు మాత్రమే ఆర్థికారోగ్యంగా ఉన్నట్లు లెక్క.లక్ష్యాలను తెలుసుకోండి: ఆర్థిక లక్ష్యాలు అనేక అవసరాలు, కోరికల రూపంలో ఉంటాయి. ఇవి వాస్తవ రూపంలోకి మారేందుకు డబ్బు అవసరం. సొంతిల్లు, కారు కొనడం, పిల్లల ఉన్నత చదువులు, వారి వివాహం, విహార యాత్రలు, పదవీ విరమణ ప్రణాళికలు ఇవన్నీ సాధారణ ఆర్థిక లక్ష్యాలే. స్వల్పకాలిక (మూడేళ్ల కంటే తక్కువ), మధ్య-కాలిక (4-10 ఏళ్ల వ్యవధి), దీర్ఘకాలిక (10 ఏళ్లకు మించి వ్యవధి) లక్ష్యాలను వేరు చేసుకోవాలి. వీటిని సాధించేందుకు అనువైన పెట్టుబడులు ఏమిటన్నది గుర్తించి, వాటిలో మదుపు చేయాలి.

ఆలస్యం చేయకుండా: పెట్టుబడుల విషయంలో ఎప్పుడూ ఆలస్యం పనికిరాదు. ఎంత తొందరగా పెట్టుబడులు ప్రారంభిస్తే అంత వేగంగా చక్రవడ్డీ ప్రభావంతో ఆ మొత్తం వృద్ధి చెందుతుంది. ప్రజా భవిష్య నిధి (పీపీఎఫ్)లాంటి వాటిలో ఏప్రిల్ 5లోపు పెట్టుబడి పెట్టడం మంచిది. దీనివల్ల ఆర్థిక సంవత్సరం మొత్తం వడ్డీ అందుకునేందుకు వీలవుతుంది. కనీసం రూ.1,000తోనైనా పెట్టుబడిని ప్రారంభించడం మేలు. వచ్చే పదేళ్లపాటు భారత ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉంటుందనే అంచనాలున్నాయి. కాబట్టి, ఈ అవకాశాన్ని వదులుకోవద్దు.ఒకే చోట కాకుండా..: డబ్బును పెట్టుబడి పెట్టేటప్పుడు ఒకే చోట మొత్తం పెట్టడం ఎప్పుడూ సరికాదు. ఇలాంటి పథకాలు ఏమైనా ఉన్నాయా అన్నది ఒకసారి చూసుకోండి. నష్టభయం భరించే సామర్థ్యం, మీ ఆర్థిక లక్ష్యాల ఆధారంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవాలి. మదుపు మొత్తాన్ని సురక్షితంగా ఉంచుకునేందుకు, రాబడి అధికంగా ఆర్జించేందుకు వీలైనంత వరకూ పెట్టుబడులు వైవిధ్యంగా ఉండేలా చూసుకోండి. ఈక్విటీలు, డెట్ పథకాలు, బంగారం, స్థిరాస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఇలా మీ లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఇచ్చే పథకాలను ఎంచుకునే ప్రయత్నం చేయండి.ఆర్థిక భరోసా: మీ సంపాదనపై ఆధారపడిన కుటుంబానికి తగిన ఆర్థిక భరోసా కల్పించాలి. జీవితంలో ఊహించని లేదా దురదృష్టకర సమయాల్లో వారికి తోడుండేలా జీవిత బీమా పాలసీలు తీసుకోవాలి. ఏ సందర్భం ఎదురైనా ప్రస్తుతం కొనసాగుతున్న జీవన శైలికి ఎలాంటి ఇబ్బందీ రాకుండా చూడాలి. పిల్లల చదువుల ప్రణాళిక దెబ్బతినకూడదు. మీ పేరుతో సరైన బీమా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. పిల్లల పాలసీలనూ ఎంచుకునేందుకు ప్రయత్నించాలి. ఇందులో ప్రీమియం వేవర్‌ను జోడించుకోవడం మర్చిపోవద్దు. ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. వైద్య చికిత్స ఖర్చులూ అధికంగా ఉంటున్నాయి. కాబట్టి, ఆరోగ్య బీమా తప్పనిసరిగా తీసుకోండి.పన్ను ప్రణాళికలు: ఆర్థిక సంవత్సరం ప్రారంభంకాగానే కొత్తగా పన్నుల ప్రణాళికలు వేసుకోవాల్సిందే. ఎన్నికల తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ వస్తుంది. అప్పుడు ఎలాంటి మార్పులు వస్తాయన్నది తెలియదు. ఇప్పుడున్న పన్ను నిబంధనల మేరకు కొత్త పన్ను విధానం ఎంచుకోవాలా? పాత పన్ను విధానంలోనే ఉండాలా అన్నది నిర్ణయించుకోవాలి. పాత పన్ను విధానం ఎంచుకుంటే.. ఏప్రిల్ నుంచే తగిన పెట్టుబడులు ప్రారంభించండి. కొత్త పన్ను విధానం ఎంచుకున్న వారికి పన్ను ఆదా పెట్టుబడులతో పనిలేదు. మరో సంగతి... రాబోయే ఆర్థిక సంవత్సరం నుంచీ అందరికీ కొత్త పన్ను విధానమే 'డిఫాల్ట్'గా ఉంటుంది. పాత పన్ను విధానంలో కొనసాగే ఆలోచన ఉంటే.. ప్రత్యేకంగా చెప్పాల్సిందే.సమీక్షించుకోండి: ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే.. ఇప్పటికే ఉన్న మీ ఆర్థిక విషయాలన్నింటినీ ఒకసారి సమీక్షించుకోండి. పెరిగిన మీ ఆదాయానికి తగ్గట్లుగా పెట్టుబడులు ఉన్నాయా?ఏమైనా సర్దుబాట్లు అవసరమా? చూసుకోండి. అప్పుడే కొత్త ఆర్థిక సంవత్సరం (2024-25)లో అనుకున్నవన్నీ నెరవేరేందుకుఅవకాశం ఉంటుంది.

# చిన్న, మధ్యస్త ద్వారా స్థిరాస్తిలో పెట్టుబడులు.. సురక్షితమేనా?

ఏదైనా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో మౌలిక సదుపాయాలు, స్థిరాస్తి రెండూ అత్యంత కీలకం. స్థిరాస్తి వృద్ధికి కార్పొరేట్ రంగంలో ఆఫీస్ స్పేస్‌తో పాటు పట్టణ ప్రాంతాల్లో వసతి డిమాండ్ బాగా కలిసి వచ్చింది. దేశంలో ఈ రెండు రంగాల ప్రాముఖ్యత, వృద్ధిని ప్రోత్సహించడానికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిధుల కొరత కారణంగా, అదనపు ఫైనాన్సింగ్ మార్గాలను ఏర్పాటు చేయడం అత్యవసరమైంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెరగడానికి భారత్‌లో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (%=జు×ూ%)ను 'సెబీ' 2007లో ప్రవేశపెట్టినా.. కొన్ని నిబంధనలు సవరించి 2014లో ఆమోదించింది.

రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్

కాస్త డిమాండ్ ఉన్న ఏరియాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలంటే పెట్టుబడి లక్షలు/కోట్లలో ఉండాలి. దీనికి అందరు సిద్ధంగా ఉండరు. అదే లో పెట్టుబడి అయితే వేలు/లక్షల్లో సరిపోతుంది. ఎలాగైతే మదుపుదార్లు స్టాక్స్ మార్కెట్‌లో షేర్లు కొనుగోలు చేస్తారో ఈ %=జు×ూ%లో యూనిట్లు కొనుగోలు చేయొచ్చు. రూ.10 వేల పెట్టుబడితో లాట్‌లో ఒక యూనిట్‌ను కొనుగోలు చేయొచ్చు. మనం యూనిట్లు కొనడం ద్వారా సమకూరిన నిధులతో ట్రస్టీలు వివిధ రకాలైన ఆస్తుల కొనుగోలు, నిర్వహణ, లీజు వంటి కార్యకలాపాలపై పెట్టుబడులు పెడతారు. తద్వారా ఆ ఆస్తుల నుంచి లభించే లాభాలను వాటాదారులకు చెల్లిస్తారు. అంతేకాకుండా ప్రతి ఏడాది సంబంధిత ఆస్తి విలువ పెరుగుతుంది కాబట్టి, కొనుగోలు చేసిన యూనిట్ల విలువ కూడా అదే విధంగా పెరుగుతుంది.

చిన్న, మధ్యస్త రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఈ నెల ప్రారంభంలో నిబంధనలను సవరించి.. చిన్న, మధ్యస్త రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ల(%ూవీ =జు×ూ%) ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. %ూవీ =జు×ూ%కు సంబంధించిన అన్ని పథకాలు తప్పనిసరిగా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయి ఉండాలి. ఐపీఓలో పెట్టుబడిదారుడి కనీస సబ్‌స్క్రిప్షన్ రూ.10 లక్షలు. కొత్త సెబీ నిబంధనల ప్రకారం %ూవీ =జు×ూ% కనీస కార్పస్ రూ.50 కోట్లు. ఇవి కనిష్ఠంగా 200 మంది పెట్టుబడిదారులకు యూనిట్లను జారీ చేయడం ద్వారా రూ.50 కోట్ల నుంచి రూ.500 కోట్ల కంటే తక్కువ మొత్తం వరకు నిధిని సేకరించవచ్చు. ఈ ఫండ్‌ను నిర్వహించే ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్ కనీస నికర విలువ రూ.20 కోట్లకు తగ్గకుండా ఉండాలి. అందులో రూ.10 కోట్లు లిక్విడ్ మనీ అయి ఉండాలి.

పెట్టుబడులకు రక్షణ



పర్యవేక్షించడానికి ప్రత్యేక ట్రస్టీ కూడా ఉంటారు. పథకాల యూనిట్లు దేశవ్యాప్త ట్రేడింగ్ టెర్మినల్స్‌ను కలిగి ఉన్న గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజీలలో తప్పనిసరిగా లిస్ట్ అవ్వాలని సెబీ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ స్కీముల్లో కనీసం 95% పెట్టుబడులు పూర్తిగా డెవలప్ చేసి, రాబడిని అందిస్తున్న ఆస్తుల్లో ఉండాలి. ఇందులో వాణిజ్య ఆస్తులు, అద్దె గృహాలు, గిడ్డంగులు, హోటళ్లు వంటివి ఉంటాయి. ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్ కనీసం 5% యూనిట్లను, లిస్టింగ్ తర్వాత రెండేళ్లపాటు ఉంచుకోవాలి. పెట్టుబడిదారులు ఇప్పుడు కనీసం రూ.10 లక్షలు పెట్టుబడి పెట్టడం ద్వారా అద్దెకు ఇచ్చే స్థిరాస్తి పాక్షిక యాజమాన్యాన్ని కలిగి ఉంటారు. ఈ సంస్థ రియల్ ఎస్టేట్ ఆస్తుల సమాచారంతో సహా దాని అన్ని పథకాలను వివరించే వెబ్‌సైట్‌ను కూడా నిర్వహించాలి.రిటైల్ పెట్టుబడిరిటైల్ ఇన్వెస్టర్.. ఐపీఓలో లేదా లిస్టింగ్ తర్వాత యూనిట్లను కొనుగోలు చేయెుచ్చు. వాటిని బహిరంగ మార్కెట్‌లో విక్రయించొచ్చు. %ూవీ =జు×ు% పథకాలు, యూనిట్ల జారీ ద్వారా భారతీయ, విదేశీ పెట్టుబడిదారుల నుంచి నిధులను సేకరించవచ్చు. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ పథకంలో పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులు 8-10% వార్షిక రాబడిని ఆశించొచ్చు. %ూవీ =జు×ూ%లో పెట్టుబడిదారులకు పన్ను నిబంధనలు %=జు×ూ% మాదిరిగానే ఉంటాయి. డివిడెండ్ పై పన్ను వర్తించదు.

పెట్టుబడి సురక్షితమేనా?

చిన్న, మధ్య తరహా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో పాక్షిక యాజమాన్యాన్ని ప్రోత్సహించడంతో పాటు పెట్టుబడిదారుల ప్రయోజనాలకు మెరుగైన రక్షణ అందించడానికి సెబీ పర్యవేక్షణ ఉంటుంది. పెద్ద రీట్‌లు ఇప్పటికీ కేంద్రీకృతమై ఉన్నప్పటికీ, అవి రిస్క్‌లను కలిగి ఉంటాయి. పథకాలకు సంబంధించిన 95% ఆస్తులు పూర్తిగా అభివృద్ధి చెంది, అద్దె, లీజ్ వంటి ఆదాయలను కలిగి ఉంటాయి. కాబట్టి, ఇందులో రాబడిపై రిస్క్ గణనీయంగా తగ్గుతుంది. స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయినందున %ూవీ =జు×ూ% ఎక్కువ పారదర్శకతను కలిగి ఉంటాయి.

## శానిటైజర్లు ఎక్కువగా వాడుతున్నారా?

# రోగాలను కొనితెచ్చుకున్నట్లేనట!.. బీ అలర్ట్ !!

శానిటైజర్లను అధికంగా వాడుతున్నారా? అయితే అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నట్టే. రసాయనాల అధిక వాడకం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువని శాస్త్రవేత్తలు గుర్తించారు. వాటికి బదులు నీరు, సబ్బును వాడుకోవాలని సూచిస్తున్నారు. కొవిడ్ తర్వాత శానిటైజర్ల వినియోగం ఎక్కువైన విషయం తెలిసిందే. వీటిపై అమెరికా శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి, అతి వాడకం వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని గుర్తించారు.



అనవసరంగా వాడొద్దు

క్వాటర్నరీ అమ్మోనియం కాంపౌండ్స్‌గా పిలుచుకునే యాంటి మైక్రోబయాల్ రసాయనాలను అధికంగా వాడితే రోగాల బారిన పడతారని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రోగ నిరోధకత పెరగదు సరికదా అనారోగ్యానికి గురవుతారని వెల్లడించారు. పర్యావరణానికి కూడా హాని కలుగుతుందని తెలిపారు. శానిటైజర్లకు బదులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉబ్బసం, చర్మ వ్యాధులకు వీటి వాడకానికి మధ్య సంబంధం ఉన్నట్టు గుర్తించామని వివరించారు.

యాంటిబయాటిక్‌లు పని చేయవు

శాస్త్రవేత్తలు ముందుగా జంతువులపై ప్రయోగాలు చేశారు. ఈ పరిశోధనల్లో పిల్లలు పుట్టకపోవడం, పుట్టిన పిల్లల్లో అవయవ లోపాలు తదితర సమస్యలకు శానిటైజర్లకు సంబంధం ఉన్నట్టు గుర్తించారు. క్వాటర్నరీ అమ్మోనియం కాంపౌండ్స్ యాంటి మైక్రోబయాల్ రోగ నిరోధకతను అడ్డుకుంటాయని 1950ల్లోనే గుర్తించారు. దీని కారణంగా వివిధ వ్యాధులకు విరుగుడుగా వాడే యాంటిబయాటిక్‌లు పని చేయవు. వీటి వల్ల భవిష్యత్తులో మరణాల సంఖ్య పెరిగే ఆస్కారం ఉన్నదని పరిశోధకులు తేల్చారు.

అమ్మోనియం పేరిట విక్రయాలు

బెంజల్‌కోనియమ్ క్లోరైడ్ ఈ కోవకి చెందిన రసాయన పదార్థమే. కాని దీన్ని అమ్మోనియం క్లోరైడ్ పేరిట మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. పంట ఉత్పత్తులకు వాడే రసాయనాల లేబుళ్లపై వీటి గురించి ఉంటుంది. రంగుల్లోనూ వీటిని వాడుతున్నప్పటికి డబ్బాలపై వీటి గురించి రాయడం లేదు. సరైన పద్ధతిలో పరీక్షించకుండానే మార్కెట్లోకి వదులుతున్నారు. ఈ రసాయనాలకు ఎంత దూరంగా ఉంటే అంతమంచిదని శాస్త్రవేత్తలు సూచించారు.

# స్కిన్ ట్యాగ్స్ ఎందుకొస్తాయి?




స్కిన్ ట్యాగ్స్ ఎందుకొస్తాయి? మేడమ్! మా పిన్నికి ఒంటిమీద అక్కడక్కడా చిన్నచిన్న బొడిపెల్లాంటివి వస్తున్నాయి. దీంతో తను ఆత్మన్యూనతకు గురవుతున్నది. ఏవో చిట్కాలు ప్రయోగించింది కానీ, ఫలితం ఉండటం లేదు. ఈ సమస్యకు కాస్మటాలజీలో పరిష్కారం ఉందా?

మేడమ్! మా పిన్నికి ఒంటిమీద అక్కడక్కడా చిన్నచిన్న బొడిపెల్లాంటివి వస్తున్నాయి. దీంతో తను ఆత్మన్యూనతకు గురవుతున్నది. ఏవో చిట్కాలు ప్రయోగించింది కానీ, ఫలితం ఉండటం లేదు. ఈ సమస్యకు కాస్మటాలజీలో పరిష్కారం ఉందా?

వీటిని ఇంగ్లిష్‌లో 'స్కిన్ ట్యాగ్స్' అంటాం. ఒంటి మీద అదనపు చర్మం పెరుగుదల ఫలితమే ఈ వికృత ఆకృతులు. చంకలు, మెడ, ఛాతీ తదితర చోట్ల ఎక్కువగా వస్తుంటాయి. ఊబకాయం, మధుమేహం కూడా ఓ కారణమే. తొంభైశాతం సందర్భాల్లో వీటివల్ల ఎలాంటి హానీ జరుగదు. నొప్పి కూడా ఉండదు. అరుదుగా మాత్రం క్యాన్సర్ కణుతులుగా మారే ప్రమాదం ఉంది. సౌందర్య స్పృహ ఉన్నవారు చిన్నపాటి లోపాన్ని కూడా తట్టుకోలేరు.

దీంతో రకరకాల చిట్కాలు ప్రయత్నిస్తుంటారు. ఇవి పనిచేయవచ్చు, చేయకపోనూవచ్చు. చాలా సందర్భాల్లో స్కిన్ ట్యాగ్స్ మాయమైనా ఆ మచ్చలు మాత్రం మిగిలిపోతాయి. రకరకాల అలర్జీలకూ కారణం అవుతాయి. కాబట్టి, సాధ్యమైనంత వరకూ శాస్త్రీయమైన పద్ధతులనే ఎంచుకోవాలి. చిన్నపాటి శస్త్ర చికిత్స ద్వారా వీటిని సులభంగా తొలగించవచ్చు. కాబట్టి, భయపడాల్సిన పన్లేదు. ఆత్మన్యూనతకు గురికావాల్సిన అవసరమూ లేదు.

# తండ్రి కాలేక పోతున్నారా..?



సంతానలేమికి ఆడవాళ్లలోనే కాదు.. మగవాళ్లలోని సమస్యలు కూడా అంతే ప్రధాన కారణం. సంతానలేమికి 30 శాతం పురుషులే కారణం. వారిలో ఇన్‌ఫర్టిలిటీకి ప్రధానంగా రెండు కారణాలు. ఒకటి శుక్రకణాల సంఖ్య తక్కువగా లేదా వాటి నాణ్యత, చలనంలో సమస్యలు ఉండటం. రెండు లైంగిక కలయికలోనే ఇబ్బంది ఉండటం. స్తంభన సమస్యలు ఉండటం. అందుకే సంతానలేమి సమస్య ఉన్న జంట వచ్చినప్పుడు ఆడవాళ్లతోపాటు మగవాళ్ల ఆరోగ్యాన్నీ పరిగణనలోకి తీసుకోవాలి. ముందు సాధారణ ఆరోగ్య పరిస్థితిని చూడాలి. స్థూలకాయం, మధుమేహం లాంటి సమస్యలున్న వాళ్లలో లైంగిక సమస్యలకు ఆస్కారం ఉంటుంది. ఏ సమస్యలూ లేవని తేలినప్పుడు వీర్య పరీక్షలు చేస్తారు. వీర్యంలో శుక్రకణాలు ఎలా ఉన్నాయో తెలుసుకుంటారు. వీర్యకణాల సంఖ్య ఒక మిల్లీలీటర్ వీర్యానికి 16 మిలియన్లు ఉండాలి. అంతకన్నా తక్కువగా ఉంటే ఆలిగోజూ స్పెర్మియా అంటారు. అసలు వీర్యకణాలే లేకపోతే అజూస్పెర్మియా అంటారు. కొన్నిసార్లు వీర్యకణాల సంఖ్య సరైన మోతాదులో ఉన్నప్పటికీ ఫర్టిలిటీలో సమస్య ఉంటుంది. ఇందుకు కారణం వీర్యకణాల్లో నాణ్యత లోపించడం. సంఖ్య ఉంటే సరిపోదు.. వాటి నిర్మాణం, చురుకుదనం, మొబిలిటీ సరిగ్గా ఉండాలి.

వీర్యకణాల సమస్య ఎందుకు?

వీర్యకణాల ఉత్పత్తి లేకపోవడానికి 'నాన్ అబ్‌స్ట్రక్షన్ అజూస్పెర్మియా' లేక 'అబ్‌స్ట్రక్టివ్ అజూస్పెర్మియా' గానీ కారణం అవుతాయి.

వృషణాల్లో ఉత్పత్తయిన వీర్యకణాలు శుక్ర వాహిక ద్వారా వీర్యంలోకి చేరుతాయి. ఈ నాళంలో అడ్డంకులు ఉన్నప్పుడు వీర్యకణాలు వీర్యంలోకి చేరలేవు. దీన్ని 'అబ్‌స్ట్రక్టివ్ అజూస్పెర్మియా' అంటారు. ఈ సమస్యను అల్ట్రాసౌండ్ స్కాన్ ద్వారా గుర్తించవచ్చు.

కొందరిలో జన్యుపరమైన సమస్యల వల్ల కూడా వీర్యకణాల ఉత్పత్తి ఉండదు.

లైంగిక హార్మోన్ల ఉత్పత్తి యాక్టివేట్ కావాలంటే పిట్యుటరీ గ్రంథి నుంచి ఫోలికిల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, ల్యూటినైజింగ్ హార్మోన్ సరిగ్గా ఉండాలి. వీటి ఉత్పత్తిలో తేడా ఉంటే లైంగిక హార్మోన్లలో సమస్య వస్తుంది. పురుషుల్లో టెస్టోస్టిరాన్ ఉత్పత్తి కుంటుపడుతుంది. అందువల్ల సంతానలేమి సమస్యకు దారితీస్తుంది. ఈ సమస్యను 'హైపోగొనాడోట్రోపిక్ హైపోగొనాడిజమ్' అంటారు.

కీమోథెరపీ తీసుకున్నవాళ్లలో, వైరికోసిల్ సమస్య ఉన్నవాళ్లలో, గవదబిళ్లలు వ్యాధి వచ్చినవాళ్లలో వృషణాలు కూడా ఇన్‌ఫెక్ట్ కావడం వల్ల శుక్రకణాల సంఖ్య దెబ్బతింటుంది.

20 నుంచి 30 శాతం మందిలో కారణం తెలియకుండానే ఇన్‌ఫర్టిలిటీ ఉంటుంది.

పరిష్కారం?

అబ్‌స్ట్రక్టివ్ అజూస్పెర్మియా ఉన్నవాళ్లకు టీసా (టీఈఎస్ఏ) లేదా పీసా (పీఈఎస్ఏ) ద్వారా నీడిల్‌ను డైరెక్ట్‌గా లోపలికి పంపించి వృషణాల నుంచి వీర్యకణాలను సేకరిస్తారు. తర్వాత అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నిక్స్ ద్వారా అండంతో ఫలదీకరణం చెందిస్తారు.


పిట్యుటరీలో సమస్య వల్ల వీర్యకణాల లోపం ఉన్న వాళ్లకు మూడు నెలల పాటు హార్మోన్ ఇంజెక్షన్లు ఇస్తే వీర్యకణాల ఉత్పత్తి సాధారణ స్థితికి వస్తుంది.

స్థూలకాయం ఉన్నవాళ్లలో కొవ్వులోని టెస్టోస్టిరాన్ ఈస్ట్రోజెన్‌గా మారుతుంది. ఈ రెండు హార్మోన్ల మధ్య నిష్పత్తి 1:50కి చేరితే.. దీన్ని ఆపడానికి మందులు ఇస్తారు. వీర్యకణాలు ఉత్పత్తి కావడానికి 72 రోజులు పడుతుంది. అందువల్ల ఈ మందులు తీసుకున్న 3 నుంచి 5 రోజుల వరకు లైంగిక కలయికలో పాల్గొనవద్దని చెబుతారు. ఆ తర్వాత వీర్యాన్ని సేకరించి పరీక్షిస్తారు. వీర్యకణాలను తీసుకుని ఐవీఎఫ్ ద్వారా సంతాన సాఫల్యం పొందవచ్చు.

నివారణ :

ఇన్‌ఫర్టిలిటీ సమస్యకు మారిన జీవనశైలే ప్రధాన కారణం. అందుకే జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ, మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలి. సిగరెట్లు, ఆల్కహాల్ ముట్టుకోవద్దు. కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి.

# రుచిమొగ్గల రహస్యం!



మీ నాలుక మీద చిన్నచిన్న బొడిపెల్లాంటి వాటిని ఎప్పుడైనా గమనించారా? వీటిని చాలామంది రుచిమొగ్గలు అనుకుంటారు. కానేకాదు. రుచిమొగ్గలను సూక్ష్మదర్శినితో మాత్రమే చూడగలం. చర్మం బయటిపొర నుంచి పొడుచుకువచ్చినట్టుండే ఈ నిర్మాణాన్ని వైద్య పరిభాషలో 'పాపిలే' అంటారు. రుచిమొగ్గలు వీటిలోపల ఉంటాయి. ఒక్క నాలుకమీదే కాదు.. నోరు, అన్నవాహిక తదితర భాగాల్లోనూ ఉంటాయి. రుచిమొగ్గల్లో వేరు వేరు అంటూ ఉండవు. వివిధ రుచులకు స్పందించే విభిన్న కణాలు సమాహారం ఇది.

వీటి సాయంతో తీపి, పులుపు, ఉప్పు, వగరు రుచులను గుర్తిస్తాం. కారం రుచి కానేకాదు. మిరపకాయ ఘాటుకు మన ప్రతిస్పందన మాత్రమే. నాలుక మీదుండే ప్రతీ రుచిమొగ్గ ఈ కణాల మిశ్రమంగా ఉంటుంది. మనం ఏదైనా తిన్నప్పుడు రుచిమొగ్గల్లోని రుచి గ్రాహకాలు

మెదడుకు సంకేతాలను పంపిస్తాయి. అలా మనం రుచిని గుర్తిస్తాం. ఎక్కువ వేడి, మసాలాలు, ఆమ్లత్వం, చక్కెరలు ఎక్కువగా ఉన్న ఆహారం తినడం, పొగతాగడం, కొన్ని రకాలైన వ్యాధులు, కొన్ని ఔషధాలు, కీమోథెరపీ లాంటివి రుచిమొగ్గల్ని చంపేస్తాయి.

విటమిన్-బి12 లోపం, ఫంగల్ ఇన్ఫెక్షన్స్, ఇతర లోపాలు కూడా రుచిమొగ్గల మీద దుష్ప్రభావం చూపుతాయి. దీంతో రుచుల్ని తెలుసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. మంచి ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులతో కొన్ని రోజుల్లోనే రుచిమొగ్గలు మళ్లీ పుట్టుకొస్తాయి. వీటికి సమస్య వచ్చినప్పుడు.. ఓ మోస్తరు వేడిగా ఉన్న ఆహారమే తీసుకోవాలి. మరీ చల్లగానూ ఉండకూడదు. ఘాటైన మసాలాలూ వద్దు. అయినా, రుచి తెలియకపోతే డాక్టర్లను సంప్రదిస్తే మంచిది.

# డైలీ కర్బూజా జ్యూస్ తాగుతున్నారా.?



వేసవిలో అత్యధికంగా దొరికే పండ్లలో కర్బూజా ఒకటి. వేసవి తాపాన్ని తగ్గించుకోవడానికి, శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించడంలో కర్బూజా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా డైలీ కర్బూజా జూస్ తాగడం వల్ల అనేక ప్రయోజనాలతో పాటు అనేక పోషకాలు మన శరీరానికి అందుతాయి.

కర్బూజాలో అధిక మోతాదులో పొటాషియం ఉండటం వల్ల గుండెకు న్యూట్రియంట్స్‌ను అందజేస్తుంది. అంతేకాకుండా ఫోలెట్ ఉండటం వల్ల హార్ట్ ఎటాక్ నుంచి, గుండె జబ్బుల నుంచి కాపాడుతుంది.

కర్బూజా జూస్ రెగ్యులర్‌గా తాగడం వల్ల రక్తంలోని చక్కర శాతాన్ని తగ్గించుకోవచ్చు. అంతేకాకుండా కిడ్నీలో రాళ్లను కరిగించే శక్తి ఈ పండుకు ఉంది.

కర్బూజా పండులో విటమిన్ కె, విటమిన్ ఈ ఎక్కువగా ఉంటుంది. దీనివలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. అంతేకాకుండా రక్త ప్రసరణ సరిగా జరిగేలా ఉపయోగపడుతుంది.

కర్బూజాలో ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీలకు మేలు చేస్తుంది. బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుంది.

కర్బూజాలో ఉండే బీటా కెరోటిన్, విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. అంతేకాకుండా తెల్ల రక్తకణాలు వృద్ధి చెందేలా చేయడంతోపాటు రక్తంలో ఇన్ఫెక్షన్ రాకుండా కాపాడుతుంది.

విటిమిన్ ఎ ఎక్కువగా ఉండటం వల్ల కంటి సంబంధిత జబ్బులను తగ్గించడంలో కర్బూజా ముఖ్య పాత్ర పోషిస్తుంది.


# చల్లటి నీరుతో హృద్రోగులకు ముప్పు

: ప్రాణాంతక గుండె పోటుతో నిత్యం ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. గుండె కండరానికి రక్త సరఫరా తగ్గుముఖం పడితే గుండె పోటు ముప్పు పెరుగుతుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో బ్లాక్స్ ఏర్పడితే గుండె దెబ్బతినడంతో పాటు మరణం సంభవిస్తుంది. గుండె పోటుకు ముఖ్యమైన కారణాల్లో ధమనుల్లో వ్యర్థాలు పేరుకుపోవడమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ఫ్యాట్, కొవ్వుల వంటి అనారోగ్య కారక వ్యర్థాలు శరీరంలో పేరుకుపోవడంతో రక్త సరఫరాకు అడ్డంకులు ఏర్పడతాయి. ఇక చల్లటి నీరు, రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసిన నీరు తాగితే ముఖ్యంగా హృద్రోగుల్లో గుండె కొట్టుకునే వేగంలో మార్పులు చోటుచేసుకుని తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జ్వరంతో బాధపడేవారు, ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే వారిలో చల్లటి నీరు శరీరంలో ఉష్ణోగ్రతను తగ్గించినా ఇప్పటికే గుండె జబ్బులతో బాధపడేవారిలో మాత్రం హృదయ స్పందనల్లో హెచ్చుతగ్గులు ఏర్పడే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చల్లటి నీరును సేవించగానే ముఖ్యంగా హృద్రోగుల్లో కొద్ది క్షణాల్లోనే గుండె పోటు వంటి సీరియస్ సమస్యలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. రూమ్ టెంపరేచర్‌కు సరిపోయే రీతిలోనే హైడ్రేట్ కావాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. భోజనానంతరం గోరువెచ్చటి నీరు తీసుకుంటే మేలని, అది జీర్ణక్రియకు దోహదపడుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. రూం టెంపరేచర్‌తో కూడిన నీటిని తీసుకుంటే శరీరంలో కీలక అవయవాలు సజావుగా పనిచేయడంతో పాటు శరీరం అంతటికీ పోషకాలు, ఆక్సిజన్ సమకూరుతుంది. శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించడంతో పాటు గుండె కొట్టుకునే వేగం నిలకడగా ఉంటుందని వైద్య నిపుణులు సూచిస్తుందని అన్నారు.



# మలక్‌పేటలో కాల్పుల కలకలం.. ఒకరి మృతి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మలక్‌పేటలో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. శాలివాహన నగర్ పార్క్‌లో ఉదయపు నడకకు వెళ్లిన సీపీఐ రాష్ట్ర నాయకుడు చందు నాయక్(43)పై గుర్తు తెలియని దండుగులు కాల్పులు జరిపారు. కారులో వచ్చిన దుండగులు ఆరు రౌండ్లు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో చందునాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. చందు నాయక్.. తన భర్య, కుమార్తెతో కలిసి ఉదయపు నడకకు వచ్చిన సమయంలో అందరూ చూస్తుండగానే కాల్పుల ఘటన చోటు చేసుకుంది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మృతుడి స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం నర్సాయిపల్లి. భూ తగాదాల కారణంగానే హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకొని ఆధారాలు సేకరించింది. కొన్నేళ్ల క్రితం చందు నాయక్ సీపీఐ ఎంఎల్ నుంచి సీపీఐలో చేరారు. 2022లో ఎల్బీనగర్ పరిధిలో జరిగిన హత్య కేసులో



నిందితుడిగా ఉన్నారు. మరో వైపు కాల్పులు జరిపిన రాజేశ్, సుధాకర్ మరో ఇద్దరు నిందితులు ఎస్‌వోటీ పోలీసుల ఎదుట లొంగిపోయినట్టు సమాచారం.

10 ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు: సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యకుమార్

"ఉదయం 7.30 గంటలకు ఓ వ్యక్తిపై కాల్పులు జరిగాయని సమాచారం వచ్చింది. చందునాయక్ మార్నింగ్ వాక్ చేస్తుండగా స్విఫ్ట్ కారులో వచ్చిన నలుగురు దుండగులు అతనిపై కాల్పులు జరిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నాం. నిందితుల కోసం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నాం. స్పాట్‌లో 5 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నాం. క్లూస్ టీమ్ ద్వారా అన్ని ఆధారాలు సేకరించాం. ఘటనా స్థలిలో దొరికిన బుల్లెట్లను పరిశీలిస్తే.. వెపన్‌తో ఫైరింగ్ చేసినట్టుగా ఉంది. స్పాట్‌లో ఉన్న సీసీ కెమెరాతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న అని కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నాం. పాతకక్షలు ఏవైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం. నిందితులు ఉపయోగించిన కారును గుర్తించాం. త్వరలోనే వారిని అరెస్టు చేస్తాం" అని డీసీపీ చైతన్య కుమార్ తెలిపారు.

# సీఎంల భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదు: కేంద్రానికి తెలంగాణ లేఖ

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది.

ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి–బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది.

వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.



# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ భాజపా చీఫ్ లీగల్ నోటీసులు

హైదరాబాద్: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు లీగల్ నోటీసులు పంపారు. రోహిత్ వేముల ఆత్మహత్య అంశంపై భట్టి చేసిన వ్యాఖ్యల విషయంలో తన న్యాయవాది విజయకాంత్‌తో నోటీసులు పంపించారు. మూడు రోజుల్లో భట్టి బేషరతుగా క్షమాపణ చెప్పాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. లేదంటే రూ.25 కోట్ల పరువునష్టం దావా వేస్తామని.. క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని నోటీసుల్లో పేర్కొన్నారు.






# జీనోమ్ వ్యాలీ తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చింది: సీఎం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

"జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగాం" అని సీఎం అన్నారు.

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు.



# సమోసా..జిలేబీలపై బోర్డులు.. కేంద్రం క్లారిటీ

దిల్లీ: పాఠశాలలు, కార్యాలయాలు, సమావేశ మందిరాలు తదితర ప్రదేశాల్లో విక్రయించే సమోసా, జిలేబీ లాంటి ఆహార పదార్థాల్లోని చక్కెర, నూనె శాతాలను తెలిపే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలంటూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆదేశాలు జారీ చేసినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని తేలింది. ఈ మేరకు మంగళవారం కేంద్రం వివరణ ఇచ్చింది. సిగరెట్ పెట్టెలపై ఉన్నట్లుగా హెచ్చరికలు ఉంచాలని కేంద్రం నిర్ణయించిందనడంలో వాస్తవం లేదని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సాధారణ ఆరోగ్య సలహా మాత్రమే ఇచ్చినట్లు కేంద్రం వివరణ ఇచ్చింది. భారతీయ ప్రసిద్ధ వంటకాలైన సమోసా, జిలేబీ, వడాపావ్ తదితర వంటకాల్లో చక్కెర, నూనె శాతాలను డిస్‌ప్లే చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు సోమవారం వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

"వీధి ఆహార సంస్కృతిని కేంద్రం లక్ష్యంగా చేసుకోలేదు. బహిరంగంగా విక్రయించే ఆహార ఉత్పత్తుల్లోని చక్కెర, నూనె శాతాలను పేర్కొంటూ హెచ్చరిక బోర్డులు పెట్టాలని నిర్దేశించలేదు. అంతేకాకుండా ప్రత్యేకంగా ఆ వంటకాల పేర్లను ప్రస్తావించలేదు." అని కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు మెరుగైన ఆహారాన్ని జీవనశైలిని ప్రోత్సహించేందుకు కేంద్రం సాధారణ ఆరోగ్య సలహా ఇచ్చింది తప్ప.. ఏ ఆహార పదార్థాలను లక్ష్యంగా చేసుకోలేదని పేర్కొంది. ఆహారానికి సంబంధించిన సమాచారంతోపాటు, మెట్లు ఎక్కడం, వాకింగ్, పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న ఆరోగ్యకరమైన భోజన ఎంపికలను కూడా సలహా జాబితాలో చేర్చినట్లు పేర్కొంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

## విచారణకు హజరయిన కాంగ్రెస్ నేత జెలా నర్సింహారెడ్డి

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు మరింత మంది బాధితులు బయట పడుతున్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలతో పాటు వారికి సన్నిహితంగా ఉన్న నేతల ఫోన్లు టాప్ చేసినట్లు సిట్ అధికారుల విచారణలో తేలింది. మాజీ మంత్రి కే. జానారెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు అత్యంత కీలకమైన వ్యక్తులుగా పేరు పొందిన నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి, పీ సీ సీ కార్యవర్గ సభ్యుడు జేలా నర్సింహా రెడ్డి ఫోన్ ట్యాప్ చేసినట్లు గుర్తించిన సిట్ అధికారులు ఆయనను మంగళవారం జూబ్లిహిల్స్ లోని సిట్ కార్యాలయానికి పిలిపించారు. ఎప్పుడెప్పుడు ఆయన ఫోన్లు టాప్ అయ్యాయి, దానివల్ల ఆయన ఎదుర్కొన్న ఇబ్బందుల్ని గురించి వాంగ్మూలం సేకరించారు. ఈ సందర్భంగా జేలా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓడించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం అనేక తప్పుడు పనులు చేసిందని.. ఫోన్ ట్యాపింగ్ ద్వారా తమలాంటి వారిని వెంటాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని




కుట్రలు పన్నినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని పేర్కొన్నారు.

# నాణ్యతతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

సిద్దిపేట జులై 15,

ఇందిరమ్మ ఇళ్లు నాణ్యత పాటిస్తూ ఇంటి నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పేర్కొన్నారు.

సిద్దిపేట ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జనగాం నియోజక వర్గం పరిధిలోని జిల్లాలోని 4 మండలాల్లో దాదాపు 415 మంది లబ్ధి దారులకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మండలాల వారీగా చేర్యాల 160, కొమురవెల్లి 84, దూల్ మిట్ట 76, మద్దూర్ 95 మొత్తం 415 మంది లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణి చేశారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ. అందరికీ సొంత ఇల్లు అనేది గౌరవ సూచికమని, ఈ సువర్ణ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోని, వచ్చే ముహూర్తం లోగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలి అన్నారు. నిర్మాణం కొరకు 60 గజాలు లోపు స్థలం ఉండాలని, ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలి తెలిపారు. ఇల్లు మంజూరు అయిన ఆర్థిక స్తోమత లేని నిరూపేద లబ్ధిదారులకు ఎస్.హెచ్.జి ల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఇసుక సమస్యలు తలెత్తకుండా స్థానిక మండలంలోని తహసీల్దార్, యంపిడిఓ ల ద్వారా 8 ట్రిప్పుల ఇసుక అనుమతులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, నిర్మాణ స్థాయిని బట్టి లబ్ధిదారులకు స్లిప్ ఇచ్చిన రోజే ఇసుకను లబ్ధిదారులు కచ్చితంగా తెచ్చుకోవాల్సిందిగా సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హౌసింగ్ పిడి దామోదర్ రావు, ఆయా మండలాల సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని యువకుడు దుర్మరణం

మదనపల్లె

మదనపల్లెలో ఆర్టిసి బస్సు ఢీకొని గుర్తుతెలియని యువకుడు ఇవ్వకూడదు దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. సుమారు 25 సంవత్సరాల వయసున్న యువకుడ్ని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy